Vol. I

No. 4

13th February, 1979.
(Tuesday)
24 Magh, 1900 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions | .. 255 |
| Short Notice Questions and Answers | .. 276 |
| Matters under Rule 329 : | |
| re : 1 Raid on the House of Sri Rama Sarma Ex-MLA, by the Tahsildar, Devar Konda Taluq | .. 289 |
| re : 2. Provision by the Government of support price of Rupess 125/- per tonne of Sugar Cane to Sugar cane growers | .. 301 |
| Announcement : | |
| re : 1. Joining of Sri P. Ammi Raju MLA, in the Congres (I) Party | .. 303 |
| re : 2. Seeking Leave of the House to give evidence before the House Committee Council | .. 304 |
| re : 3. Time Fixed for the receipt of Amendments to the bills | .. 30[illegible] |
| Business of the House | 30[illegible] |
| Papers Laid on the Table : | 30[illegible] |
| Discussion on the motion on Address by the Governor | 30[illegible] |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1979

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Fourth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 13th February, 1979

The House met at half-past Eight of the Clock

(Mr Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Continuance of Preventive Detention Law in the State

37—

*428 Q Sarvasri S Jaipal Reddy (Kalwakurthi), Bhattam Sreerama Murthy, (Paravada) Poola Subbiah, (Markapur) and D China Mallaiah (Indurthi):—Will the Chief Minister be pleased to state.

(a) whether there is any proposal to repeal the Preventive Detention Law in the State and

(b) if not, the circumstances that warrant the continuance of Preventive Detention?

ముఖ్యమంత్రి (డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి):-(ఎ) లేదండీ.

(బి) ప్రస్తుత శాంతి భద్రతల పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యంగా తీవ్రవాదులు సృష్టించిన పరిస్థితుల కారణంగా ఆ చట్టాన్ని రద్దు చేయడం వాంఛనీయం కాదు.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ఈ పి డి ఏక్టుతో పాటు డిస్టర్బ్‌డ్ ఏరియాస్ ఏక్టు కూడా అమలుపరుస్తున్నారు. న్యాయంగా పి. డి. యాక్టు క్రింద కార్యకలాపాలు ఏమీ సాగుతున్నట్లు కనిపించడం లేదు. ఈ పి.డి. ఏక్టు చాలా రాష్ట్రాలలో తొలగించారు. వెనకటి పద్ధతులలో ప్రజల పౌర హక్కు-

---

As asterisk before the name indicates confirmation by the Member

లను హరించే పి.డి. చట్టాన్ని మన రాష్ట్రంలో మనం శాంతి భద్రతలను నడిపించే పద్ధతులకు ఉపయోగం కాబట్టి ఆ చట్టాన్ని ఉపసంహరించుకుంటారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—చాలా రాష్ట్రాలలో చేయలేదు. కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ ఉంది. ఏ రాష్ట్రాలలో అయితే 1971 లో మీసా రాగానే ఈ చట్టం ఉండెనో పునరాలోచించాలని అప్పటి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చింది. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించి చేశాయి. ఈ రాష్ట్రప్రభుత్వం కూడా ఆలోచించి ఉంచాలని అనుకున్నది. మొన్న పార్లమెంటులో కూడా జనతాపార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారు మీసా విత్‌డ్రా చేస్తూ ఏ బిల్లు అయితే పెట్టారో అప్పుడు ఇందులో కొద్దిగా పి.డి బిల్లు పెట్టాలని ప్రయత్నం చేశారు. తర్వాత అంతా కూడా విత్‌డ్రా చేశారు. అయితే మేము ఇది విత్‌డ్రా చేస్తున్నాం కానీ కేంద్రంలో మేము ఇది చేస్తున్నాము కానీ రాష్ట్రాలలో చేయాలని చెప్పి మేము సలహా ఇవ్వలేదు అన్నారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—గత సంవత్సరంలో ఈ పి. డి. ఏక్టు క్రింద మన ప్రభుత్వం ఎంతమందిని అరెస్టు చేసింది ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ముగ్గుర్ని మాత్రం అరెస్టు చేసింది. కానీ రెండు రోజులలో వారిని విడుదల చేసింది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నేలటూరు రేప్ కేస్‌లో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేసినట్లు కనిపించడం లేదు. ఒక ప్రక్క పి.డి. ఏక్టు ఉంచుకుంటున్నాము. రెండో ప్రక్క క్రయిమ్ కమిట్ చేసే మనిషి ఎబ్‌స్కాండ్ అవుతున్నాడు. అందుచేత ఈ రెంటిని సమన్వయ పరుస్తూ కట్టుదిట్టంగా అమలుజరిగే పరిస్థితి ఏమన్నా, శాంతిభద్రతలు నెలకొల్పే పరిస్థితి ఏమన్నా చేస్తారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి.—సామాన్యంగా రోటీన్ కేసులలో ఇది వాడము. ఏ క్రయిమ్ అయితే మొత్తం లా అండ్ ఆర్డర్‌ను థ్రెటన్ చేస్తుందని అట్లాంటి చర్యలకు వారు పూనుకుంటున్నారని ప్రభుత్వానికి సమాచారం ఉంటుందో అటువంటి కేసులలోనే ప్రత్యేకంగా చేస్తున్నాము.

శ్రీ పూల సుబ్బయ్య :—మినీ మీసాను రద్దు చేస్తూ పి. డి. ని దానికి ఎలైడ్ సబ్జక్టుగా పెట్టి పి.డి. ఏక్టును తీసివేశాము అని చెప్పి జనతా ప్రభుత్వం కేంద్రంలో ప్రకటించింది. మన ప్రభుత్వం కూడా డెమోక్రాటిక్ రైట్సును పునరుద్ధరణ చేసే కార్యక్రమంలో ప్రధానంగా ఈ పి. డి ఏక్టు తీసివేస్తే చాలా బాగుంటుంది. ఆ విధంగా మొదట నిర్ధారణ చేసుకొని కేంద్రానికి తెలుపుతారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—మేము చేసుకొన్న నిర్ధారణ గురించి ఇదివరకే నేను మనవిచేశాను.

శ్రీ పూల సుబ్బయ్య :—మీసా రద్దు చేసే టైములో దీనిని కూడా రిపీల్ చేస్తామని చెప్పారు. రెస్టొరేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రైట్సులో భాగంగా. అందువల్ల దీనిని మీరు తీర్మానం చేసి కేంద్రానికి పంపించడంలో తప్పు ఏమిటి ?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి.—1971లో అప్పటి మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంపై ఆలోచించి ఉంచాలని అనుకొంది ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా ఆలోచన చేసి ఉంచాలని అనుకుంటున్నదని నేను ముందే మనవిచేశాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట్):—ఈ పి. డి. చట్టం ఎలాంటి విచారణ లేకుండా ప్రధానంగా రాజకీయ ప్రతిపక్షులను మాత్రమే నిర్బంధింపి కక్ష సాధించడానికి ఉపయోగించబడుతున్నది అనేది వాస్తవమైన విషయం కాబట్టే ఇది రద్దు కావాలనేది ఒక నిరంతర ఆందోళనగా జరుగుతున్నది. మామూలు నేరాలను అరికట్టడానికి సి.పి. కోడ్ ద్వారా శిక్షించడానికి అవకాశం ఉన్న పరిస్థితులలో పైగా గత సంవత్సరంలో మీరు చెప్పినదాని ప్రకారం ముగ్గుర్నే అరెస్టు చేశారు. తెల్లారి వదిలిపెట్టారు కనుక అది ఇన్‌ఎఫెక్టివ్‌గా ఉంది కనుక ఇప్పటికైనా అప్రతిష్టకరమైన ఈ చట్టం రద్దు చేసి పౌర హక్కుల పునరుద్ధరణకు తోడ్పడుతారా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి.—ఇది ఎవరినంటే వారిని రాజకీయ కక్షలకు పెట్టేది కాదు. దానికి కావలసినంత నిబంధనలు ఉన్నాయి. చాలా కట్టుదిట్టాలు ఉన్నాయి 15 రోజులలో ముగ్గురు హైకోర్టు జడ్జిలుగా పనిచేస్తున్నవారు గానీ రిటైర్ అయినవారు గానీ వాళ్ళతో ఎడ్వయిజరీ బోర్డు ఉంటుంది అది వప్పుకునే వరకు ప్రభుత్వానికి ఈ చట్టం క్రింద అధికారాలు లేవు.

శ్రీ ఎమ్. ఓంకార్.—ఈ పి. డి. యాక్టు క్రింద 18 నెలలు నేను జైలులో ఉన్నాను 1965–66లో, 15 రోజులలో రెవ్యూ చేస్తారు అనేది ఏమిటి? నేను దానికి గురైనవాణ్ణి. కమిటీలు, ఎడ్వయిజరీ బోర్డులు వట్టి నామ్‌కేవాస్తే మాత్రమే అప్రతిష్టకరమైన ఈ చట్టాన్ని మీరు ఇప్పటికైనా తొలగించడానికి ఇది రద్దు చేయడానికి పూనుకుంటారా?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి.—ప్రభుత్వం నామ్‌కేవాస్తే కావచ్చు అనండి కానీ ముగ్గురు హైకోర్టు జడ్జీలను పెట్టి వేసిన కమిటీ కామ్‌కేవాస్తే కాదు బహుశా వారికి సంబంధించి సమాచారం అటువంటిది ఉండవచ్చు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు.—గత ప్రభుత్వం కూడా ఉంచాలి అనుకొన్నది, ఈ ప్రభుత్వం కూడా ఉంచాలి అనుకుంటే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేదు అని మేము అంటున్నాము అని వారు అంగీకరిస్తున్నారు పి. డి. అనేది సూత్రప్రాయంగా ఇలాంటి ప్రజాస్వామ్యంలో నిజంగా ప్రజాస్వామ్యం అమలుపరచదలచుకుంటే ఏమాత్రం అవసరంలేదు, అక్కరలేదు. నేరస్తులు ఉంటే, నేరాలు చేయబోతున్నట్లయితే శిక్షించడానికి అవసరమైన కోడ్‌లు ఉన్నాయి. వాటిని కట్టుదిట్టంగా సమర్థవంతంగా పోలీసుశాఖ. ప్రభుత్వ యంత్రాంగం అమలుపరచినట్లయితే ఇలాంటి ప్రివెంటివ్ మెడిసన్ అవసరంలేదు. ప్రివెంటివ్ మెడిసన్ జబ్బులకు ఉపయోగిస్తే మానవులు బాగుపడతారుగానీ ప్రజాస్వామ్య హక్కులను కూడా ప్రివెంట్ చేయడానికి పూనుకునే ఏ ప్రభుత్వమైనా నాగరికత ప్రభుత్వం అనిపించుకోజాలదు. కాబట్టి మారిన పరిస్థితులలో

తమ ప్రభుత్వం యొక్క స్థాయిని, సామర్థ్యాన్ని పెంచుకునే ఉద్దేశ్యంతో చెన్నారెడ్డిగారు పి.డి. యాక్టును ఉపసంహరించుకుంటారా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—నా స్థాయి గురించి గౌరవసభ్యులు చెప్పిన సదభిప్రాయానికి కృతజ్ఞత. ఇప్పటి పరిస్థితిని బట్టి ఇది అవసరమని భావిస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—పి.డి. యాక్టు క్రింద ఓంకార్ గారినే కాదు ముఖ్యమంత్రిగారు కూడా ఒకప్పుడు అరెస్టు కాబడ్డారు. కాబట్టి అడ్వయిజరీ బోర్డు ఎంత నామినల్‌గా ఉంటుందో వారికి వ్యక్తిగతంగా అనుభవం ఉంది. కాబట్టి ఇటువంటి అన్‌సివిలైజ్డ్ యాక్టును అబాలిష్ చేయడానికి ఆయన చేస్తారా? ఇది పొలిటికల్ అఫెండర్స్‌కే కాకుండా ఎకనమిక్ అఫెండర్స్‌కు కూడా అప్లయిచేస్తే బాగుంటుంది. అలా చేయడానికి పూనుకుంటారా?

8-40 a m డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—గౌరవసభ్యులు జైపాల్ రెడ్డిగారు దానితో రక్షింపబడినందుకు అభినందనలు. నేను అరెస్టు అయినది భారతప్రభుత్వ పి.డి. యాక్టు క్రింద. ఇది 1970 తర్వాత వచ్చింది. ఎక్కడైనా ప్రమాదం వచ్చి లా అండ్ ఆర్డరు చెడిపోతుంది అనే పరిస్థితిలో దీనిని ఉపయోగిస్తారు. అన్‌సోషల్ ఎలిమెంట్స్‌కు వ్యతిరేకంగా ఉపయోగించడం కూడా చాలా అవసరం.

శ్రీ పూల సుబ్బయ్య :—మనకు తెలియంది కాదు. ఐ.పి.సి. 151 క్రింద పోలీసుకు చాలా అధికారాలు ఉన్నాయి. ఈ అధికారాలను సక్రమంగా వినియోగించుకుంటేచాలు, మరల ఈ ప్రివెన్‌టివ్ డిటెన్‌షన్‌తో ఎందుకు బాధిస్తారు. వాస్తవంగా మన పోలీసులకు ఉన్న అధికారాలు ఏ దేశంలోనూ లేవని చెప్పవచ్చు. మరి ప్రివెన్‌టివ్ డిటెన్‌షన్ అవసరం ఏమి వచ్చిందని నేను అడుగుతున్నాను?

Mr. Speaker ;—Provention is better than cure

శ్రీ పూల సుబ్బయ్య :—ఆరోగ్యానికి చేస్తే సంతోషిస్తాము. ఇది రాజకీయ కక్షతో బాధించడానికే తప్ప వేరేగా ఉపయోగపడదు. దీనిని తప్పనిసరిగా విత్‌డ్రా చేసుకొని ప్రభుత్వం తమ నిజాయితీ ఋజువు చేసుకోవాలి.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ఏమి చేసినా, మా నిజాయితీ ఎట్లా ఋజువు అవుతుందో మాకు అర్థం కావడంలేదు.

### Producing the Accused in Nellatur Rape Case before the Magistrate

38—

*2291—P. Q-Sarvasri M. Venkaiah Naidu (Udayagiri) and A. Vasudeva Rao (Kodad).-Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Sri Prasanth, accused in the Nellatur, Gudur Taluka rape case was apprehended by the Gundur Police in a hotel of Madras City; and

(b) if so, whether the accused has been produced before the Magistrate?

డాక్టరు యం. చెన్నారెడ్డి — (ప్ర) లేదండీ.

(శ్రీ ... ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—రాష్ట్రం మొత్తం మీద ఈ కేసు చాలా సంచలనం కలిగించింది అది మీ దృష్టికి కూడా వచ్చింది. ఈ కేసులో నిందితుడైన ప్రశాంత్ గురించి ఆగస్టు 4, 1978న అసెంబ్లీలో వచ్చింది ఆగస్టు 9, 1978న అతనిని మద్రాసులో నవయుగ లాడ్జిలో పట్టుకొని గూడూరు పోలీసు స్టేషనుకు తీసుకువచ్చిన తరువాత రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల అతనిని విడుదల చేశారని పత్రికలలో వార్త వచ్చింది. అధికార కాంగ్రెసు పార్టీ నడిపే పేపర్ 'జమీన్ రైతు' పత్రికలో వచ్చింది. ఆ హోటల్ ప్రొప్రయిటరు వెంకురెడ్డిగారు నా హోటలుకు వచ్చి ఫలానా నెంబరు గల కానిస్టేబుల్స్ అతనిని తీసుకువెళ్ళారని ఆయన ప్రకటన చేయడం జరిగింది. ఇదీ ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

* డాక్టరు యం. చెన్నారెడ్డి —ఆ హోటల్ నుండి ఇద్దరు పోలీసు కానిస్టేబిల్స్ తీసుకుపోయారని-నవయుగ లాడ్జి నుంచి మఫ్టీలో వచ్చిన పోలీసులు తీసుకుపోయారని ఆగస్టు 11 న మద్రాసు లో స్టేటుమెంటు ఇచ్చారు. నిజంగా ఇది మనకు బాధ కలిగించిన కేసు మద్రాసుకు అతని గురించి సెర్చి చేయడానికి అ హోటలుకు (నవయుగ లాడ్జుకు) ప్రొద్దున పోతే అతను రు. 80 బాకీ ఉన్నాడు అతను వెళ్ళిపోయాడనే సమాధానము వచ్చింది అక్కడ ఉండే కేషియర్ సత్యం నిన్న కొందరు వచ్చి తీసుకు వెళ్ళారని చెప్పారు. తరువాత పోలీసు ఇన్‌స్పెక్టరు విచారణ చేస్తే అది పొరపాటని వచ్చిన వారు మఫ్టీలో ఉన్నారని, వారు పోలీసులు అవునో కాదో అన్నాడు. అతను దొరకలేదు అతను దొరక్కుండానే పారిపోయాడు. రెండు పర్యాయాలు విచారణ చేసి ఇప్పుడు గెజిట్ లో ప్రకటించడం అతని ఫొటోలు వివరాలు మిగతా రాష్ట్రాలకు అతనిని పట్టుకునేందుకు పంపించడం జరుగుతుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ముఖ్యమంత్రిగారు చదివిన సమాధానము పంపించిన వారు ఈ ప్రశాంత్‌ని పట్టుకోడానికి విఫలులయిన పోలీసులే. నెల్లూరు జిల్లాలో ఏ ఒక్కరిని అడిగినా ఆఖరుకు రెవెన్యూ మంత్రిగారిని అడిగినా అతనిని అరెస్టు చేశారని, అరెస్టు చేశారనే వార్త ప్రజలకు తెలిపిన నగ్న సత్యం. ఇంత సంచలనం కలిగించిన వ్యక్తిని, ప్రివెన్‌టివ్ డిటెన్‌షన్ అవకాశాలు ఉన్నప్పటికి విఫలులయ్యారు. ప్రశాంత్ తన భార్య అయిన పుష్పలీలకు వ్రాసిన ఉత్తరాలు, పుష్పలీల ప్రశాంత్‌కు వ్రాసిన ఉత్తరాలు యస్. వి. గారు చూపించారు. ఉత్తరాలు వ్రాసుకొంటూ ఉంటే వాటిని చూడగలిగిన ప్రభుత్వం అతనిని పట్టుకోవడంలో విఫలులైన వారి పైన చర్య తీసుకుంటుందా ? ఇలాంటి విపరీతమైన సంచలనాన్ని కలిగించిన ఇతనిని పట్టుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రయత్నములు చేస్తున్నదా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి :—గౌరవసభ్యులు చెప్పినట్లుగా రెవెన్యూ మంత్రిగారిని కాని, నెల్లూరులో ఎవరినైనా అడగడం కాదు. నెల్లూరు యస్. పి. ఉమెన్స్ వెల్ ఫేర్ మంత్రిగారికి టెలిఫోన్‌లో అరెస్టు చేశారని చెప్పడం జరిగింది ఆ విషయం హౌసులో కూడా ఆమె చెప్పారు. అయితే తరువాత అయిన అతను అరెస్టు కాలేదని చెప్పి కాంటాక్టు చేసుకోవడం జరిగింది. ఒకవేళ వెంకయ్య నాయుడు గారికి ఉత్తరాలు చూపించిన ఆయన పట్టుకోడా? అప్పుడు ఉన్న యస్. పి గారి మీద విచారణ పెట్టిస్తాను. He is the man who is the authority concerned to do the arrest. what is the point of saying that the letters If that is so I will certainly get it enquired.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—నేను అడిగిన ప్రశ్నకు సమాధానము రాలేదు. I did not accuse the S P I said the S P. has shown the letters అక్కడ ఆయన పట్టుకోడానికి వినియోగించబడ్డ వారు పట్టుకున్న వారు లాలూచి అయి వారు బయటకు వస్తే ఏమయినా అవుతుందని వాయిదా వేస్తున్నారు. యస్.పి గారు పక్షపాతము చేస్తున్నారు. నేను ఆయనను ఎక్యూజ్ చేయడం లేదు. ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం ఏ చర్య తీసుకుంటుందని నేను అడుగుతున్నాను.

*డాక్టరు యం చెన్నారెడ్డి :—నేను మనవి చేశాను. నవయుగ లాడ్జి మద్రాసు సమాచారం గురించి ఆ అపోహ కలిగింది. ఇప్పుడు ఆ యస్.పి అక్కడ లేరు. ఆ యస్ పి గారు ఉమెన్స్ వెల్ ఫేర్ మంత్రి గారికి ఫోన్ చేసి "Yes Medam, I got him arrested" అన్నారు. ఆయనకు అరెస్టు గురించి తెలియదు. పొరపాటున చెప్పారు. ఆయనే కాలేదని కంటక్టు చేసుకున్నారు. హోమ్ సెక్రటరీగారుకూడా అడిగారు మేము తీసుకొనేచర్యగురించి మనవిచేశాను. He is abscoding, Special parties have been sent to Hyderabad, Madras, Guntur etc., to apprehend him, The residence of Pushpaleela have been raided twice and a watch is kept on her residence Proceedings under sections 82, are also being taken up photo and bio data of the accused have been circulated to all districts and Particulars are being published in the criminal information gazette to enable other States also to know about the involvement in the cases and to locate him.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—వారు మద్రాసులో సినిమాలలో ఎక్స్‌ట్రా వేషాలు వేస్తున్నారు. Now he is moving around in the Cinema field in Madras. He is there at the moment, Can you take this information and take action, ఈ సమాచారం తీసుకొని ముఖ్యమంత్రిగారు మద్రాసులో వెతికిస్తారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—స్పెసిఫిక్‌గా గౌరవ సభ్యులు ఇన్ఫర్మేషన్ యిస్తే తప్పకుండా ఆ ఇన్ఫర్మేషన్‌పైన పోలీసులను పంపిస్తాము. వారు కోపరేట్ చేయడానికి తయారుగా ఉండి, వారే స్వయంగా వెడతాము అంటే పోలీసు ఆఫీసరును వారివెంట పంపిస్తాము.

శ్రీ యం ఓంకార్ :—ఇది చాలా విపరీతమైన విషయం. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి ప్రకటనలు పరస్పర విరుద్ధమైన విషయాలుగా బయటకు వచ్చాయి. ఒకవైపున యస్.పి గారు చేశారని తరువాత చేయలేదని వారు కరక్టు చేసుకున్నారని అంటున్నారు ఈ రెండు ప్రకటనలుకూడా వారి ద్వారానే వింటున్నాము మద్రాసులో పీరిని అరెస్టు చేసినది పోలీసులా కాదా అన్నది ఒక పెద్ద సందేహము. ఈయన వెనుక పొలిటికల్ మద్దతు లేకుండా—ఏదో ఒక మద్దతు లేకుండా ఈ పని చేయడం సాధ్యం కాదు ఒకరకంగా చెప్పాలంటే పోలీసులను ఇటువంటి వారు అక్రమమైన పనులు చేయడానికి చేయించడానికి ఉత్సాహము ప్రోత్సాహము ఉంటుంది. ఇటువంటి ముఖ్యమైన పనులు చేయడానికి ప్రయత్నించడం లేదు దీనిమీద ఇప్పటి కైనా కఠినముగా వ్యవహరిస్తారా ? యస్.పి గారి మీద చర్య తీసుకుంటే మరి న్యాయమవుతుంది.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఇప్పుడే కాదు, ఇదివరకు కూడా కఠినముగా వ్యవహరించాము. ఇందులో ఏమీ సీక్రెట్ లేదు unsocial behaviour and molestation of girls అటువంటి దానిగురించి విచారణ జరిపారు. ఆయన అక్కడ ఉండకూడదు, ఉన్నాడు ఆమెను ట్రాన్స్‌ఫరు చేశారు. అక్కడ ఉండి ఆయన పారిపోయాడు

శ్రీ యం. ఓంకార్ :—ట్రాన్స్‌ఫర్ చేశారేకాని శిక్షించారా ?

డాక్టరు యం చెన్నారెడ్డి —ఆమెను శిక్షించడానికి డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేశారు. ఆమెపైన ఎంక్వయిరీ జరుగుతోంది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (వెంకటగిరి) :—అక్కడున్నటువంటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రభుత్వానికి సత్యదూరమైన విషయాన్ని అందజేరారు ఒకసారి ఈ శాసనసభలోకూడ చర్చించినట్లు జ్ఞాపకం, హౌస్‌ను, ప్రభుత్వాన్నికూడ ఆ ఎస్ పి. మిస్‌లీడ్ చేసి వాస్తవమైన విషయాలను సప్రెస్ చేసి సత్యదూరమైన విషయాలను అందజేశారు. ఇది చాల తీవ్రమైన విషయం. ఆయనపైన ఏమి చర్య తీసుకొన్నారు ? ఇతర రాష్ట్రాలలో ఉన్నానరే వారికి కేంద్ర ప్రభుత్వానికి చర్య తీసుకోమని వ్రాస్తారా ? 8-50 a.m.

డా. యం. చెన్నారెడ్డి :—తొందరలో చెప్పినాడు, వెంటనే కరెక్టు చేసుకొన్నాడు, అది ఉద్దేశపూర్వకంగా చెప్పినట్లు కనబడలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు దానిపైన వివరంగా పరిశీలన చేయడానికి అవకాశాలు ఉన్నాయేమో పరిశీలన చేయిస్తాను. I have to give further information. The present position is that she is under suspension.

Appointment of Additional Judges For High Court of A.P.

39—

*370-Q Sri A Easwara Reddy (Tirupathi):—Will the Chief Minister be pleased to state.

(a) whether any proposals to appoint Additional Judges for the High Court of Andhra Pradesh have been sent to Central Government, and

(b) if so, the number of vacancies to be filled up?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి —

ఎ బి. అఫ్జల్ డి శ్రీ పి. రామచంద్రరాజు, శ్రీ జి రామానుజులు నాయుడు, శ్రీ ఎ. సీతారామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా 8-11-1978న నియమితులైనారు. వారు 10-11-78న పదవీ బాధ్యతలను స్వీకరించారు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి — ఈ ప్రశ్న వేసి దాదాపు ఆరు నెలలు అయింది. అదనపు న్యాయమూర్తులను నియమించారు, కాని లైఫ్ యింప్రిజన్‌మెంటు మీద చాల కేసులు పెండింగులో ఉన్నాయి కాన్స్టు క్రైము కనుక్కుంటే 202 కేసులు యింకా విచారణకు రావలసిన కార్యక్రమం వున్నది. అందుకని ఇంకా కొద్దిమందిని అదనపు న్యాయమూర్తులను నియమించే దానికి ప్రతిపాదనలు ఉన్నాయా? Justice delayed is justice denied సత్వరమే యింకా కొద్ది మందిని నియమించి పకడ్‌బందీగా విచారణ జరిపిస్తారా?

డా. ఎమ్. చెన్నారెడ్డి — ఎరియర్స్ క్లియరెన్స్ మొత్తం భారత దేశంలో చాల బాగా చేస్తున్నదనే ప్రతిష్ఠ మన రాష్ట్ర హైకోర్టుకు వున్నది చీఫ్ జస్టిస్‌గారు లాండ్ సీలింగ్ కేసులు తొందరలో తేల్చడానికి కావాలంటే యిచ్చాము ఎన్ని జరిగినా గౌరవనీయ చీఫ్ జస్టిస్‌గారు యినిషియేట్ తీసుకోవాలి. అప్పుడు మేము ఆలోచన చేయడానికి అవకాశం ఉంటుంది గాని మేమై మేము ఈ యినిషియేటివ్ తీసుకోవడం సబబుగా ఉండదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు — జడ్జీలను నియామకం చేసినంతమాత్రాన కేసుల యొక్క పరిష్కారం త్వరితంగా జరుగుతుందనే నమ్మకంలేదు, చీఫ్ జస్టిస్ గారు తెలవిచ్చినట్లు ప్రభుత్వం యొక్క అడ్వకేట్స్ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించడం లేదని, డాక్యుమెంట్సు సమయానికి యివ్వడంలేదు అని, అనేక విధాలుగా డిలే చేస్తున్నారని వున్నది. అటువంటి పరిస్థితిలో త్వరితంగా చేయడానికి ప్రభుత్వం తమ గవర్నమెంట్ ప్లీడర్స్‌ద్వారా తొందరగా కార్యక్రమాలు నిర్వహించేటందుకు నిర్ణయం తీసుకుంటుందా?

డా. ఎమ్. చెన్నారెడ్డి — ఇందులో చాలవరకు ప్రాక్టికల్ రియాలిటీస్ వున్నాయి గవర్నమెంట్ ప్లీడర్స్‌ది మొదలు వున్నది. వారు బాధ్యతలు త్వరితంగా నిర్వహించడంలేదని చీఫ్ జస్టిస్ గారు తెలవిచ్చినట్లు, దానిని దృష్టిలో పెట్టుకొని యింతకు పూర్వమే గవర్నమెంటు ప్లీడర్స్ యొక్క వ్యవహారం పరిశీలన చేయాలని చీఫ్ సెక్రటరీ గారికి ఆదేశాలు యివ్వడం జరిగింది. ఈ విషయంలో త్వరితంగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది.

Sri S Jaipal Reddy —The Chief Minister has mentioned the names of the 3 Judges who have been recently appointed Is it not a fact that Sri Ramachandra Raju was appointed after his retirement as Sessions Judge ?

Dr M Chenna Reddy.—It is a fact. That was done according to the procedure He was appointed by the Hon'ble Chief Justice, Supreme Court

Sri S Jaipal Reddy —The State Government has made recommendation

Dr. M Channa Reddy —If you permit me Sir, I would like to clear the anxiety of the Hon ble Member The recommendation was made by the Hon'ble Chief Justice, High Court of Andhra Pradesh We said that if the Chief Justice of Supreme Court accept it, we have no objection.

Providing of ocational and Employment Facilities to Criminals in Prisons.

40—

*2565 Q—Sri N. Raghava Reddy (Nakrekal) and Smt. Mallu Swarajyam (Thungathurthi) :—Will the Minister for Home be pleased to state.

(a) whether the Government will take steps to cut down the number of crimes by keeping the habitual criminal in prisons by providing them with vocational and employment facility and also opportunity to live with their families: and

(b) the steps taken so far by the Government to revise the prison manual?

The Minister for Home (Sri M. M. Hashim):—

(a) The habitual criminals in Prisons are being imparted vocational training in various trades to enable them to lead a normal life after their release, with their families. They cannot however live with their families during the period of imprisonment except for short periods when they are released on parole or furlough according to rules.

(b) Integrated Andhra Pradesh Prisons Rules have been framed based on the guidelines provided in the Model Prison Manual and also on the recommendations of the Director, National Institute of Social Defence, New Delhi.

Sri M. Omkar :—During their jail period, they are attending to some vocational work. but they are not being paid any amount. We have been requesting the Government to provide some salaries for the work they are doing so that after their release, they can go to their homes with this little amount.

Jail Manuals are not available even in jails also I have been to Jails several times and whenever I asked them for these Manuals, they said that they do not have manuals Whether the Government is prepared to place them on the Table atleast now?

Sri M. M. Hashim.—It has been implemented in the Hyderabad Prison This scheme is taken up on experimental basis After seeing its results, we are going to introduce in other jails too,

As far as the Jail Manuals is concerned, the Department has prepared the Integrated Prison Rules by compiling with the Andhra Pradesh Prison and eformatory Manual It is in printing stage and it will be placed on the Table of the House shortly

శ్రీమతి మల్లు స్వరాజ్యం — దేశంలో దురదృష్టకరం. దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నది, ఏదో సంపాదన చేసి తిండి పెట్టేవాడు. వానిని జైలులో వేస్తారు వాడి చిన్న చిన్న బిడ్డలు, పెళ్లాం బ్రతికేది ఎట్లా అనేది సమస్య. వాళ్లు యిదే దారిలో వెళ్ళాల్సి వస్తున్నది. అందుచేత వారికి వృత్తి కల్పించి నీతిగా బ్రతకడం కోసం అడగడం జరుగుతున్నది, ఈ ఏర్పాటు సుదూర భవిష్యత్తులోనో చేయడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి :— గౌరవనీయ సభ్యురాలు చెప్పిన సూచన చాల మంచిది. అంత్యాంతంఉన్నతమైన అభ్యంతాలతో కూడినది. ఇప్పుడు చేయడం లేదు. లిక్విడేట్ చేసే పద్ధతి కన్న జైలులో పెట్టడం జరుగుతోంది. అంతకు మించి ముందుకు పోవడానికి ఆలోచన చేస్తున్నాము.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) — నేరాలు చేసిన వారిని జైలులో పెడుతున్నాము. నేరాల మీద ఆధారపడి వారి కుటుంబం బ్రతుకుతున్నది నేరాలు చేసిన వారినే జైలులో పెట్టినప్పుడు వారి కుటుంబ సభ్యులకైనా వృత్తి ఉపాధి కల్పించేటందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొనేటందుకు పూనుకుంటున్నారా ?

Sri M M. Hashim:—This suggestion is so wonderful that I cannot say in words As it is, they are getting some help, Suppose if we start to help as suggested, you know, Sir, what will happen?

Sri Poola Subbaiah·—Sir, poverty is the root-cause for several offences The Manual as it stands to-day is not helpful. It should be enlarged to see that the convicts are reformed As soon as the convicts are released from the jail, they must be able to live on their own legs Should the Minister bring out such reforms in the Manual?

Sri M.M Hashim -It is being considered In Moula Ali, we have an open jail where we are giving training to them They can live happily with this training outside.

Sri Ch. Rajeswara Rao.-It is a large and basic question of reforming the offenders Instead of reforming by keeping them in

jails and without paying anything for the work they are doing, let us consider the overall question of providing some other opportunities of mending themselves and become true citizens of India. What is the Government's approach towards this basic question?

Sri M.M Hashim -There are various fields of training intended for the habitual offenders They are being trained there

Mr Deputy Speaker:-If you have got any suggestion, you may give it to the Government

Sri Ch Rajeswara Rao -Suggestions are there with the Government, did the Government apply its mind to these suggestions?

Sri M M Hashim -There is a Central Prison at Warangal where these offenders are getting training in carpentary, tailoring, bleaching, weaving, jute mat making, book binding etc

Sri Ch Rajeswara Rao -What is the social and psychological training that Government is giving to them?

Sri M M Hashim -There are Social Workers who visit these jails weekly on certain days and they give training to these offenders.

మిస్టర్ స్పీకర్ :—తరువాత ప్రశ్న తీసుకుందాం

9-00 a. m.

శ్రీ ఎం. ఓంకార్.—అధ్యక్షా, మేము తరుచు జైలుకువెళ్లే వాళ్ళం, మాకుప్రశ్న వేయడానికి అవకాశం ఇవ్వాలి. Previously he has promised in the House that some works will be provided to the convicts so as to engage them in the trades. In how many jails, this scheme is implemented and what are the rates given to them? There is a Social Welfare Officer in the jail, but he is unable to do anything because he is also a prisoner in the hands of the jail authorities So long as the Jail Department is de linked with the Police Drpartment and connect it with the Social Welfare Department, nothing can be achieved by the Government. Are you prepared to accept this in principle.

Sri M. M. Hashim :—We are paying Rs. 1 for the skilled labourer and Rs, 0.50 for others Social Welfare Department is attached to every jail

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, ఓంకార్ గారు తామెప్పుడూ జైల్లోనే వుండేవాళ్లు అంటున్నారు: వారు హాబిచ్యువల్ అఫెండర్స్ క్రిందకి వస్తారా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—హాబిచ్యువల్ ఓఫెండర్స్ అవసరం కూడా వున్నట్లుంది, అదీ కూడా ఆలోచిస్తారా ?

(నవ్వులు)

Pensions to the Participants In Separte Telangana And Andhra Movements

41-

* 2293 Q—Sarvasri Poola Subbaiah, Ch Vittal Reddy, Ch. Syamala Rao (Cheepurupally) and P Venkatarao (Nuzvid) —Will the Minister for Revenue be pleased to state

(a) whether the State Government have proposed to grant pensions to the partcipants in the separate Telangana and separate Andhra movements in the State and in the Jayaprakash movement, and

(b) if so, from when it will come into effect ?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎన్ జనార్ధన రెడ్డి) —(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) —ఒకసారి ముఖ్యమంత్రిగారు ఏదో ఒక సభలో స్టేట్ మెంట్ చేయడం జరిగింది, మేము చదవడం జరిగింది. ఈ తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నవారికి ఏదయినా చెయ్యడానికి ఆలోచిస్తామని, అది ఇప్పుడు రెవిన్యూ మంత్రిగారు లేదు అంటున్నారు. వారు చెప్పింది, ప్రెస్ లో వచ్చిన కటింగ్స్ చూపించమంటే మీకు చూపిస్తాను, బహిరంగ సభల్లో చెప్పేదొకటి అయితే ఎట్లా,

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—అసలు, యీ సభలోనే, ఆ ప్రక్కనుంచే గౌరవనీయ సభ్యురాలు లక్ష్మీకాంతమ్మగారు. అడిగినప్పుడు అది కూడా ఆలోచించమంటే ఆలోచిస్తాం అన్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి —వారు 'లేదు' అంటున్నారు, ఆలోచిస్తున్నాం అనవచ్చుగదా ? నెగెటివ్ ఆన్సర్ ఎందుకు యిస్తున్నారు ?

(జవాబు లేదు)

PAYMENT OF ADDTIONAL REMUNERATION TO VILLAGE OFFICERS FOR COLLECTION DRAINAGE CESS

42—

*2282—X Q—Sri S Alwardas (Visakhapatnam).—Will the Minister for Revenue be pleased to state:

(a) Whether the Government have paid to the village offcers, 1% (One Per cent) of the drainage cess and betterment contribution collected as additional remuneration as promised by the Government on the floor of the House and confirmed by letter No 4810/HL/74-9, Dt 31-1-1975 from the Secretary of the Government of Andhra Pradesh to the Secretary, Provincial Village Officers Association and

(b) if not the reasons therefor?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి — (... వి మురుగుపారుదల సుంకం వసూలు చేయడానికి గ్రామ సిబ్బందికి ప్రతిఫలం ఇటీవలే 9-2-1979 తేదీగల ఎం. ఎస్. నెం. 280 జి. ఓ. లో మంజూరు చేయబడింది. ఆంధ్రప్రదేశ నీటిపారుదల (అభివృద్ధి విరాళం, అడ్వాన్సు అభివృద్ధి విరాళం విధింపు) చట్టం ఇప్పుడు అమలులో లేనందున, అభివృద్ధి విరాళం చట్టం క్రింద ప్రతిఫలం చెల్లించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. అళ్వార్ దాస్ — గ్రామాధికారులు అదనంగా చేసిన పని కొరకని వార్ రేజ్ సెస్సు, నీటి సెస్సు పేటి క్రింద నూటికి ఒక రూపాయి చొప్పున యిస్తామని అప్పటి రెవెన్యూ మంత్రి నరసారెడ్డిగారు చెప్పడం, గ్రామాధికార్ల సంఘ ప్రెసిడెంటు ఒక ఎగ్రిమెంటులో ఎంటర్ అయి 28-1-75న సంతకం పెట్టడం జరిగింది. ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది, ఆ డబ్బును యిప్పుడు యిస్తున్నారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి — జి.ఒ యిష్యూ చేశాము.

శ్రీ ఎన్. అళ్వార్ దాస్ :— ఎగ్రిమెంటులో ఇంటిరిమ్ పేమెంట్ వన్ రుపీ అని వుంది. అంటే, అంతకంటే ఎక్కువ ఆ తరువాత, రెమ్యూనరేషన్ వారికి యిస్తామని అర్థం. ఆ విధంగా, ఎడిషనల్ గా ఏ చేసేదేమైనా వుందా ? ఫలానా డేట్ కు మీరు గ్రాంట్ చేసింది వారికి అందుతుందని ఖచ్చితంగా డేట్ చెప్పగలరా ? నాలుగు సంవత్సరాల తరువాత తమరిప్పుడు జి.ఒ ఇస్యూ చేశారు. అందువలన, యాక్చువల్ గా, ఫలానా డేట్ లోపల వారికి యిస్తున్నామని చెప్పగలరా ? అలాగే, యిది ఇంటిరిమ్; ఎడిషనల్ గా యింకా ఎక్కువ ఏమైనా యిచ్చే ఆలోచన వుందా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— గ్రామాధికారులు అడిగింది వన్ పర్సెంట్, ఇంతకుముందు ఎట్లా వుండేదంటే—కరణాలు మునసబులు కలిసి నూరు నోటీసులు తయారుచేస్తే పూర్వం ఒక రూపాయి యిచ్చేవారు, అలాగాకుండా, నూరు రూపాయలకు ఒక రూపాయి ఇవ్వమన్నారు. వారు చెప్పినట్లుగా ఎగ్రిమెంటు అయిన తరువాత, నాలుగు సంవత్సరాలు, డ్రెయినేజ్ బోర్డు వారు ఒప్పుకున్న తరువాత పెండింగుగా వుండిపోయింది, ఇటీవల యీ ప్రభుత్వం వచ్చిన తరువాత, దానిని కన్సిడర్ చేస్తే, గ్రామాధికారుల ఎసోసియేషన్ వారితో పద్యులతో మాట్లాడి, నేను ఇంతకుముందు చెప్పినట్లుగా 9వ తేదీన ఆర్డర్సు జారీ చేయడం జరిగింది, అది వెంటనే అమలు జరుపబడుతుందని మనవి చేస్తున్నాను.

## DECLARATION OF THE BELT AREA IN ADILABAD DISTRICT

43—

*2293-I..Q-Sri D. Narasaiah (Asifabad):—Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the Government have declared as belt area within the radius of 5 miles from the coalfields area in Adilabad District ;

(b) if so, the number of villages and the extent of land in belt area affected by tee Government order, not to assign any land to any body;

(c) the norms and purpose laid down for declaring an area as belt area.

(d) the total area under cultivation and possession by ryots and how long they are in possession and enjoyment of whom pattas were not given on account of belt area, and

(e) the steps taken by the Government to confer the owner ship over the said land in the ryots cultivating the land ?

శ్రీ ఎస్ జనార్ధనరెడ్డి .—(ఎ) కాదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(డి) సుమారు 6,118 ఎకరాలు సాగుక్రింద ఉన్నట్లు తెలుస్తున్నది. ఆక్రమణ క్రింద ఎంతకాలంగా ఉన్నదనే వివరాలు సిద్ధంగా లేవు.

(ఇ) ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ డి. నరసయ్య — మా తాలూకాలో సింగరేణి కాలరీస్ వారి లీజ్ ప్రాంతానికి ఐదు కి మీ లోపల ఉన్న భూమినిఎసైన్ చేయకూడదని ప్రభుత్వం జివో ఇచ్చిందని అక్కడ తాలూకా అధికారులు. అడివో చెబుతున్నారు కలెక్టరేటు నుంచి కూడా మాకు అదే సమాధానంవచ్చింది అటువంటి జివో ఉందా ? ఉంటే దానిని విత్‌డ్రా చేస్తారా ?

9-10 a.m. శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి :—అటువం టి జివో ఏమి లేదు కాని స్టాండింగ్ అర్డర్లు ఉన్నాయి The land contained minerals and querries and prohibited from assignment. మినరల్ ఎంతవరకు ఉన్నాయో తెలియక పోవడం వల్ల ఎసైన్ చేయకుండా ఉన్న చోట్లు ఉన్నాయి. కొన్ని ఎకరాలు సాగుచేసుకునే వారూ ఉన్నారు. మినరల్స్ ఉన్నా ఏరియాను ఐడెంటిఫై చేయ వలసిందని ప్రభుత్వం సింగరేణి కాలరీస్ వారిని అడగడం జరిగింది. వారు అట్లా చేయడం ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. జివో అంటూ లేదు.

శ్రీ ఎస్. వెంకటరత్నంనాయుడు(రాపూరు) -ఇదే సమస్య మైకా మైనింగ్ ఏరియాలలో కూడా వస్తున్నది. మైనింగ్ లీజ్ ఉండడం వల్ల ఎసైన్ చేయడానికి అభ్యంతరం పెడుతున్నారు. మైనింగ్ లీజ్ తీసుకుని ఎన్ని సంవత్సరాలైనా అపరేషన్సు మొదలు పెట్టకుండా ఉంటున్నారు. అటువంటి చోట్ల ఎసైన్‌మెంటు సమస్య వస్తున్నది. భూమి ఎసైన్ చేసిన తరువాత రెండు సంవత్సరాలలోపల వ్యవసాయం చేయకపోతే ఎసైన్‌మెంటు ఏ విధంగా కాన్సిల్ అవుతుందో అదే విధంగా మైనింగ్ లీజ్ తీసుకున్న రెండు సంవత్సరాల లోపల అపరేషన్సు ప్రారంభించకపోతే లీజ్ కాన్సిల్ అవుతుందని పెడితే బాగుంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి .—వారు చెప్పింది మైనింగ్ శాఖకు సంబంధించినది మైనింగ్ రూల్సు నాకు తెలియవు. ఆ శాఖ దృష్టికి తెస్తాను.

శ్రీ సి.హెచ్. కాశయ్య (కొత్తగూడెం).—సింగరేణి కాలరీస్ క్రింద కొన్ని వేల ఎకరాలు లీజ్‌కు తీసుకోవడం జరిగింది. మైనింగ్‌కు అవసరమైన చోట్ల ఉపయోగించుకున్నారు అవసరం లేనివి కూడా కొన్ని వేల ఎకరాలు వారి కంట్రోలులో ఉంది. అక్కడ ఉన్న పంచాయతీ కమిటీలు కాని మునిసిపాలిటీలు కాని ఇండ్ల స్థలాలకు కూడా పర్మిషను ఇచ్చే పరిస్థితి లేదు. అక్కడ లోకల్ బాడీస్‌కు ఏ అధికారం లేకుండా ఉంది. అక్కడ ఒకరకమైన ప్లాన్ ఉంది ఎప్పుడో వంద సంవత్సరాల పూర్వం జరిగింది. రివెన్యూ మంత్రిగారు పరిశీలన చేసి సింగరేణి మేనిజిమెంటుతో మాట్లాడి ఉపయోగించుకోకుండా ఉన్న అవసరం లేని వేలాది ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలకు కాని వ్యవసాయానికి కాని దయచేసి రిలీజ్ చేస్తారా ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి.—ఈ విషయం చాలా కాలంగా ప్రభుత్వ యోచనలో ఉంది ఒక సారి రిలీజ్ చేస్తే తరువాత మైనింగ్‌కు అవసరమైతే ఏమి చేయాలి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం.

శ్రీ పి. జనార్థనరెడ్డి —ఈ విధమైన ప్రొహిబిషనుకు కల టెక్నికల్ కారణాలు ఏమిటో చెప్పగలరా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి —టెక్నికల్ కారణాలు ఏమి ఉంటాయి? మినరల్స్ భూమిలో ఉన్నప్పుడు తిరిగి తీసుకుంటే నివశించే వారికి ఇబ్బంది అవుతుందని ఇవ్వడం లేదు. సాగు చేసుకునే వారి నుంచి తిరిగి స్వాధీన పరచుకుంటే, డెవలప్ చేసి ఉంటారు కనుక ఇబ్బందులు వస్తాయని ఇవ్వడం లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మైనింగు రూల్సు ప్రకారం భూమిలోపల మైనింగుకు ఉపయోగించుకున్నప్పటికి పారిశ్రామిక అవసరాలకు తీసుకున్నప్పటికి మిగతా భూమిని వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి ప్రభుత్వం ఎసైన్‌మెంటు రూల్సు ప్రకారం పట్టాలు ఇవ్వడానికి అభ్యంతరం లేదు. ఇండ్ల స్థలాలకు ఇవ్వడానికి కూడా అభ్యంతరం ఉండదు. లీజ్‌కు తీసుకున్నామనే పేరుతో ఐదు కి మీ బెల్ట్ ఏరియాను నిషేధం చేసున్నారు. ఇందుకు కలెకర్లు సహాయ పడుతున్నారు. లీజ్ తీసుకున్న వారికి పరిమితమైన హక్కులున్నాయని సర్ఫేస్ భూమిని ఇండ్ల స్థలాలకు ఇచ్చే అధికారం కలెక్టర్లకు ఉందనే విషయం పరిశీలన చేయించి సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇప్పిస్తారా ?

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి :—ప్రభుత్వం యోచన చేస్తుంది.

## Payment of Transport Charges To Sugarcane Growers By Nizam Sugar Factory

44—

*2291-U Q -Sarvasri Gulam Samdani (Bhodhan) and M. Srinivasa Rao (Banswada):—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state :

(a) whether the Nizam Sugar Factory has paid the Transport charges to the Sugar Cane growers who have supplied the Sugarcane of their contracted area, for the season of 1977-78:

(b) if so, the total amount paid

(c) if not, the reasons therefor and

(d) the time by which the said amount will be paid?

The Minister for Commerce (Sri K B. Narsappa):—(a) Yes Sir

(b) Rs. 35,02,341-19,

(c) and (d) Do not arise.

శ్రీ పి సుబ్బయ్య — ఎగ్రిమెంటు ప్రకారం పర్చేజ్ టాక్సు చెల్లించడం లేదని రైతుల నుంచి కంప్లయింట్సు వచ్చాయి. మంత్రిగారికి అటువంటి కంప్లయింట్సు రాలేదా ?

శ్రీ కె. బి. నరసప్ప :—ఇది పర్చేజ్ టాక్సుకు సంబంధించి కాదు. ట్రాన్సుపోర్టు ఛార్జిలకు సంబంధించినది.

శ్రీ వి శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) —1978-79 సీజనుకు కో ఆపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీలు చెరుకు సప్లయి చేయడానికి ట్రాన్సుపోర్టు ఛార్జిలు ఇస్తున్నారా, లేదా ?

శ్రీ కె. బి. నరసప్ప —ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు

## Taking over of Sick-Units in A.P S I.D C

45—

*2615 Q -Sri Kasu Venkata Krishna Reddy (Narsaraopet).—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state.

(a) whether there is any special scheme to take over the sick units in the A P S I.D.C.,

(b) if so, the details of the scheme and

(c) the number of industries that were benefited?

Sri K.B. Narsappa,— [a] No, Sir.

[b] & [c] Do not arise.

శ్రీ కె. వి. కృష్ణారెడ్డి — గుంటూరు జిల్లాలో పేరేచర్ల రోడ్డున వెడుతూ అనేకసార్లు చూసి ఉంటారు. అక్కడ ప్రత్తి జిన్నింగ్ మిల్లు అనేకం ప్రారంభించడం జరిగింది పెట్టిన రెండు సంవత్సరాలకే మూత పడుతున్నాయి. అక్కడ పని చేసే కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాటిని ఎపి.ఎస్, ఐ.డి,సి. ద్వారా తీసుకుని తిరిగి రన్ చేయడానికి అస్కారం ఉంది. ఆ ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె బి. నరసప్ప:—స్మాల్ స్కేల్ పరిశ్రమల క్రింద ఉన్న సిక్ యూనిట్లను తీసుకోడానికి ఆలోచనలో ఉంది సంవత్సరం క్రితమే మానిటరింగ్ వింగ్ ఒకటి ఏర్పాటు చేసాము. వాటి పరిస్థితి, పైనాన్షియల్ పొజిషన్ అన్నీ ఆలోచనలో ఉన్నాయి త్వరలోనే ఒక నిర్ధారణకు వస్తామని చెబుతున్నాను.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి — [illegible] ఆటువంటి [illegible] ఉన్నాయి [illegible] వల్ల ఎపి.ఎస్.డి.సి. కి వచ్చే నష్టం [illegible] మీ [illegible] [illegible]మా? ఇస్తారు?

శ్రీ కె. వి. నరసప్ప — [illegible] వేస్తే [illegible] చేస్తాము. [illegible] ఏర్పాటు చేశాం. [illegible] చేస్తున్నారు [illegible] లేదు. [illegible] నది

శ్రీ పి. సుబ్బయ్య — [illegible] మేనేజిమెంటు లోపమా [illegible] రా మెటీరియల్ లేకపోవడమా? [illegible] వరకు రా మెటీరియల్స్ ప్రభుత్వం నుంచి ఇవ్వని [illegible] ఈ సమస్యను ఏ విధంగా పరిష్కారం చేస్తారు?

శ్రీ కె. వి. నరసప్ప ముఖ్యమైన కారణం మిస్ మేనేజిమెంటు [illegible] రా మెటీరియల్స్ అనే కారణం ఒకటి [illegible] శాతం ఉండవచ్చును [illegible] కాదు ప్రయత్నాలు చేస్తున్నాం. త్వరలో ప్రాజెక్టు రిపోర్టు తయారవుతుంది

## Minimum Wages to the Toddy Shop Employees

46—

*2287-H Q -Sri Ch. Rajeshwara Rao — Will the Minister for Labour and Employment be pleased to state

(a) Whether it is a fact that the toddy shop employees of Hyderabad and Secunderabad started agitation in the month of October 1977, demanding the implementation of minimum wages,

(b) whether it is a fact, that the Labour Department intervened and promised reasonable settlement,

(c) whether it is also a fact, that the employers are resorting to large scale retrenchment of the Employees; and

(d) if so, the action taken by the Government in this regard?

కార్మిక, ఉపాధిశాఖ మంత్రి (శ్రీ జి వెంకటస్వామి) —(ఎ) అవునండి.

(బి) అవునండి

(సి) లేదండి వర్షాకాలంలో మొత్తం అందరు ఉద్యోగుల అవసరం ఉండదు. కాబట్టి వారిలో 15 శాతం మందిని తగ్గించుకోడానికి అనుమతించవలసిందని కల్లు దుకాణం యజమానులు కోరారు 23—[illegible]—1978 తేదీన నా ఛాంబరులో జరిగిన సమావేశంలో వారి అభ్యర్థనను అంగీకరించడం జరిగింది. యజమాన్యం, ఆ మేరకు సిబ్బందిని తగ్గించింది

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —వర్షాకాలములో [illegible]0 శాతం కార్మికులను తొలగించే కల్లు దుకాణదారుల అభ్యర్థనను మంత్రిగారు అంగీకరించారు. దాని

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— తీసుకోడం విషయం అటా ఉండగా, అటువంటి ఏ యూనిట్లు ఉన్నాయని గుర్తించారా? ఎన్ని ఉన్నాయి? వాటి వల్ల ఎ.పి.ఎస్.డి.సి. కి వచ్చే నష్టం ఎంత? మీ [illegible] ఎప్పటిలోగా తుది [illegible] ఇస్తారు?

శ్రీ కె. వి. నరసప్ప — వివరాలు నా వద్ద ఇప్పుడు లేవు. వేరే ప్రశ్న వేస్తే చెబుతాను. తీసుకోవాలనే నుంచి ఉద్దేశంతోనే మానిటరింగ్ విం ఏర్పాటు చేసాం. వారు సర్వే చేస్తున్నారు [illegible] లుకో [illegible] చేయడం లేదు. అది పెద్ద సమస్యగా తయారైనది

శ్రీ పి. సుబ్బయ్య — చిన్న పరిశ్రమ సిక్ కావడానికి కారణాలు ఏమిటి? మేనేజిమెంటు లోపమా? రా మెటీరియల్ లేకపోవడమా? మాకు తెలిసినంత వరకు రా మెటీరియల్స్ ప్రభుత్వం నుంచి ఇవ్వవలసినవి సరిగా రావడం లేదని. ఈ సమస్యను ఏ విధంగా పరిష్కారం చేస్తారు?

శ్రీ కె.వి నరసప్ప ముఖ్యమైన కారణంమిస్ మేనేజిమెంటు. రెండవది షెగాన్ను రా మెటీరియల్స్ అనే కారణం ఒకటి రెండు శాతం ఉండవచ్చును తప్ప అంతకంటె కాదు. ప్రయత్నాలు చేస్తున్నాం, త్వరలో ప్రాజెక్టు రిపోర్టు తయారవుతుంది

Minimum Wages to the Toddy Shop Employees

46—

*2287-H Q -Sri Ch. Rajeshwara Rao — Will the Minister for Labour and Employment be pleased to state.

(a) Whether it is a fact that the toddy shop employees of Hyderabad and Secunderabad started agitation in the month of October 1977, demanding the implementation of minimum wages;

(b) whether it is a fact, that the Labour Department intervened and promised reasonable settlement,

(c) whether it is also a fact, that the employers are resorting to large scale retrenchment of the Employees; and

(d) if so, the action taken by the Government in this regard?

కార్మిక, ఉపాధిశాఖ మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి) —(ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి) లేదండి. వర్షకాలంలో మొత్తం అందరు ఉద్యోగుల అవసరం ఉండదు. కాబట్టి వారిలో 15 శాతం మందిని తగ్గించుకోడానికి అనుమతించవలసిందని కల్లు దుకాణం యజమానులు కోరారు. 28—6—1978 తేదీన నా ఛాంబరులో జరిగిన సమావేశంలో వారి అభ్యర్థనను అంగీకరించడం జరిగింది. యజమాన్యం, ఆ మేరకు సిబ్బందిని తగ్గించింది.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —వర్షాకాలములో 10 శాతం కార్మికులను తొలగించే కల్లు దుకాణదారుల అభ్యర్థనను మంత్రిగారు అంగీకరించారు. దాని

కారణంగా కార్మికులను తొలగించారు. సంవత్సరం పొడవునా పని చేసే కార్మికులను వర్షాకాలములో రెండు నెలలు తొలగించే పద్ధతిని మంత్రిగారు అంగీకరి[illegible] కార్మికులు ఏమి కావాలి? అదే ప్రిన్సిపుల్ మీద వున్నారా? సంవత్సరము పొడవునా కార్మికులను కొనసాగించే ఏర్పాటు చేస్తారా?

జి. వెంకటస్వామి —ఈ ప్రశ్న వేసి చాల రోజులైనది తరువాత జరిగి[illegible] పరిస్థితి గౌరవ సభ్యులు మరచిపోయి వుండవచ్చు కల్లు [illegible] కాణాలలో పనిచేసే వారు సమ్మె చేశారు మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంటేషన్ కోసము వారిని లేబర కమీషనర్ గారు పిలిచి, కూర్చోబెట్టి మినిమమ్ వేజెస్ అమలుకు తీర్మానం చేశారు కొద్ది రోజుల తరువాత వర్షాకాలం ప్రారంభమైనది కొంత మంది కార్మికులన తీసివేయడం జరిగింది అప్పుడు వారిని నా దగ్గరకు పిలిచి ఇట్లా తీసివేయడము మంచిది కాదు అని చెప్పాను వారికొరకు ఏ చట్టమూ మన దగ్గర లేదు వార ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టు క్రింద కవర్ కారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ క్రింద వస్తారు వారిని కూర్చోబెట్టి సెటిల్ చేశాను. వారిని తీసుకొనడాని వీలు లేదంటే వారు సమ్మె చేశారు దానితో యజమానులు వేరే వర్కర్స్‌తో పని చేయించుకొంటున్నారు తరువాత యూనియన్ ఒప్పుకొన్నదాని ప్రకార[illegible] 15 శాతము రెట్రెంచ్ చేసి మిగతా వారిని పనిలోకి తీసుకొనడానికి ఒప్పించడము జరిగింది. గౌరవ సభ్యులకు వున్న ఫీలింగే నాకు వుంది. నేను మంత్రికాక ముందే ఈ యిస్యూమీద కొట్లాడాను చట్టమును కేంద్ర ప్రభుత్వం అమెండ్ చేయాలి అప్పుడు ఏదైనా మనము చేయడానికి వీలుంటుంది ముందుగు వేసే ప్రతిపాదనను గౌరవసభ్యులు చేస్తే నేను దానిని సపోర్ట్ చేస్తాను నేనుకూడ బాధపడుతున్నాను

శ్రీ యం. ఓంకార్ —సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాస్తున్నారా?

శ్రీ జి. వెంకటస్వామి —ఇంతకుముందు వ్రాశాము మరల వ్రాస్తున్నాము.

## Implementation of D P.A.P. Schemes for All Villages

47—

*2553 Q—Sri K Venkataramaiah (Gooty):—Will the Minister for Rural Development be pleased to state.

(a) whether the Government have taken steps to implement D.P.A.P schemes for all the villages and in Andhra Pradesh; and

(b) if not, the reasons therefor?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి శేషావతారం) —

(ఎ) లేదండి. అనావృష్టిపీడిత ప్రాంతాల కార్యక్రమాలు అనంతపురం చిత్తూరు, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లోను ప్రకాశం జిల్లాలోని కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు తాలూకాలలోను నల్గొండ జిల్లాలోని దేవరకొండ తాలూకాలోను అమలు జరుగుతున్నాయి.

(బి) రాష్ట్రంలో అనావృష్టిపీడిత ప్రాంతాలుగా గుర్తించిన ప్రాంతాలకు మాత్రమే ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. ఆ ప్రాంతాలను గుర్తించడానికి ఈ క్రింది ప్రమాణాలు నిర్ణయించబడినాయి —

(i) నీటి పారుదల జరిగే భూముల విస్తీర్ణం తక్కువగా ఉండడం,

(ii) వర్షపాతం తక్కువగాను మరియు లేదా అస్తవ్యస్తంగాను ఉండడం,

(iii) చాల దీర్ఘ కాలంపాటు అనావృష్టి పరిస్థితులు నెలకొని ఉండడం,

(సి) అనావృష్టి పీడిత ప్రాంతాలను ఎంపిక చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది ప్రమాణాలు నిర్ణయించింది —

(i) 1942 నుండి 1971 వరకుగల 30 ఏండ్ల కాలంలో 14 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలంపాటు వార్షిక సగటులోటు వర్షపాతం కనీస పరిమితి అయిన 30 అంగుళాలలో 3 అంగుళాలు అంతకు పైబడి, తక్కువగా ఉన్న అన్ని తాలూకాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగాను,

(ii) 1942 నుండి 1971 వరకుగల 30 ఏండ్ల కాలంలో 10 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువకాలం పాటు వార్షిక సగటులోటు వర్షపాతం, కనీస పరిమితి అయిన 30 అంగుళాలలో 7 అంగుళాలు తక్కువగా ఉన్న అన్ని తాలూకాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగాను;

(iii) 1942 నుండి 1971 వరకుగల 30 ఏండ్ల కాలంలో వార్షిక సగటులోటు వర్షపాతం, కనీస పరిమితి అయిన 30 అంగుళాలలో 7 5 అంగుళాలు అంతకు పైబడి తక్కువగా ఉన్న అన్ని తాలూకాలను అతి తీవ్రమయిన అనావృష్టి పీడిత ప్రాంతాలుగాను నిర్ణయించాలి.

శ్రీ కె. వెంకటరామయ్య :— ప్రతి సమితిలోను డి. పి. ఎ. పి. స్కీమును అమలు చేయడానికి మంత్రిగారు చర్య తీసుకొంటారా ?

శ్రీ పి. శేషావతారం :— అనంతపురం జిల్లాలో 11 తాలూకాలు క్షామ పీడిత ప్రాంతము క్రింద ప్రకటించబడింది. అందులో గుత్తి కూడ వుంది.

శ్రీ కె. వెంకటరామయ్య — పేరుకు మంది కాని ప్రొవిజన్ ఏమీ లేదు. ఏమీ అమలుజరపడం లేదు.

శ్రీ పి. శేషావతారం —కార్యక్రమాలు జరగకపోవడమంటూవుండదు. ఈ కార్యక్రమము గురించి కొత్తగా తెలిసివుండి వుండాలి. గౌరవసభ్యులు చెబుతున్నారు కనుక నేను అక్కడకు వెళ్లి ఎఫెక్టివ్‌గా జరిగేటట్లు చూస్తాను.

గౌరవసభ్యుడు : — ఈ స్కీము ఈ సంవత్సరం మార్చి నెలాఖరువరకు వుంటుందని తెలుస్తున్నది. భవిష్యత్తులో కూడ కొనసాగుతుందా ?

శ్రీ పి. శేషావతారం — ఆరవ ప్రణాళికా కాలములో కూడ కొనసాగుతుంది అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తెలియచేసింది

Welfare Fund for the Slate Quarry & Manufacturing Workers

48—

*7574 Q —Sri Pullakuri Ramachandra Reddy (Kovur) —Will the Minister for Mines be pleased to state

(a) whether there is any proposal with the Government to open a Welfare Fund for the Slate Quarry & Manufacturing Workers in our state, as in the case of Mica Labour

(b) whether there are any representations for this proposal, and

(c) if so, the action taken ?

శ్రీ జి. వెంకటస్వామి —లేదండి. పలకల గని వారి కొరకు సంక్షేమ నిధిని నెలకొల్పే విషయాన్ని పరిశీలించవలసింది కేంద్ర ప్రభుత్వమే

(బి) అవునండి.

(సి) కేంద్ర ప్రభుత్వానికి గూడా యివే మోస్తరు విజ్ఞప్తులు అందినందు వల్ల, కేంద్ర ప్రభుత్వామే అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆశించబడు తున్నది

శ్రీ పి రామచంద్రా రెడ్డి — మైకా గనులలో పనిచేసే కార్మికులు పేద వారే. అట్లాగే పలకల గనులలో పని చేసేవారు పేదవారే. వీరికొరకు ఒక న్యాయము, వారికొరకు ఒక న్యాయమని కాకుండా వీరికికూడా మైకా కార్మికు లకు యిచ్చే సదుపాయాలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రిక మెండ్ చేసే విషయాన్ని ఆలోచిస్తున్నారా?

శ్రీ జి. వెంకటస్వామి .— మైన్స్‌లో పనిచేసే మొత్తము కార్మికులు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వెల్ ఫేర్ ఫండ్ స్కీము క్రింద వస్తారు స్టేటు గవర్నమెంటుకు ఏమీ సంబంధంలేదు. వెల్ ఫేర్ ఫండ్ స్కీమును రాష్ట్ర ప్రభు త్వము తయారుచేసే విషయం ఆలోచిస్తున్నది. అందులో మైన్స్ వర్కర్స్ కవర్ కారు మైన్స్‌లో పనిచేసే వర్కర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీము క్రింద వస్తారు నేను అక్కడ డిప్యూటీ మినిస్టరుగా వున్నపుడు పలకల గనులలో పనిచేసే వారిని కూడ వెల్ ఫేర్ ఫండ్ స్కీములోకి తీసుకోవాలని రిక మెండ్ చేసి వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి మరల వ్రాస్తాను అని హామీ యిస్తున్నాను.

శ్రీ పి సుబ్బయ్య — రాయల్టీ వసూలు చేసే బాధ్యత వీరికి వుంది. లైసెన్స్ యిచ్చే బాధ్యత వుంది వారి వెల్ ఫేర్ చూసే అధికారం లేదని మంత్రిగారు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు వ్రాశారు? దానిని పర్స్యూ చేస్తూ యిప్పుడు ఏమిచర్యలు తీసుకొంటున్నారు ? వీటి దృష్ట్యా నెలలోపల ఏమి కార్యక్రమం జరుగుతున్నదీ తెలియచేస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి — నా ప్రశ్న ముందు కేంద్ర ప్రభుత్వమే వ్రాయ డం జరిగింది కేంద్ర ప్రభుత్వానికి వ్రాసినా [illegible] ఇవ్వాలి కదా వెల్ఫేర్ ఫండ్ స్కీము వీరికి కూడ అమలు చేయాలని కేంద్రానికి వ్రాస్తాను. మైకా గనులవల్ల స్టేటుకు ఇన్‌కమ్ వండో అవో [illegible] చెప్పడం కావాలి వెల్ఫేర్ ఫండ్ చట్టము ఇండియాలో వున్న [illegible] మైన్స్ కొరకు ఉంది దానికి ఒక ఇండిపెండెంట్ కమిటి వుంది అది నడిపిస్తుంది కేంద్ర ప్రభుత్వ మంత్రిగారు చైర్మన్‌గా వుంటారు ఆ చట్టాన్ని సమితి పికి కూడ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తాను

L A Q Postponed from 8-2-1979 to 13-2-1979
Sanction of Subsidy Funds to S F D C in Vizag

12—

*2290-0. Q·—Sri V Sanyasi Naidu (Elamanchili) —Will the Minister for Rural Development be pleased to state

(a) whether it is a fact that subsidy fund have not been sanctioned to Small Farmers Development Corporation in Visakhapatnam District after March, 78 to give to Small Farmers for purchasing milch cattle and sheep rearing ,

(b) if so, the reasons therefor ,

(c) the steps proposed to be taken by the Government at present , and

(d) the amount proposed to be allocated by the Government for the present ?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి శేషావతారం) :— ఎ) కాదండి. 9-30 a. m.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(సి) విశాఖపట్నంలోని సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 1978-79లో 3,879 పాడిపశువులు, 472 గొర్రెల యూనిట్లను సరఫరా చేయడానికి, ఒక కార్యక్రమం రూపొందించింది.

(డి) కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదిలో పశు సంవర్ధన కార్యక్రమాల క్రింద సబ్సిడి మంజూరు చేసే నిమిత్తం, రూ. 15,12 లక్షలు కేటాయించింది.

శ్రీ వి. సన్యాసినాయుడు :—మంత్రిగారు బి కి సమాధానం చెబుతూ ఉత్పన్నం కాదన్నారు సబ్సిడి వచ్చినప్పుడు అన్ని సమితులను 78 మార్చి వరకూ ట్రీట్ చేశారు కాని 78 మార్చి తరువాత అయిదు సమితులకు మాత్రమే ఇవ్వ బడుతుంది, మిగిలినవాటికి లేదని అన్నారు. మిగిలిన సన్నకారు రైతులు కూడా అంకాక్షిస్తున్నప్పుడు జిల్లాలోని అన్ని సమితులలో కూడా ఈ సహాయం అందేట్లు చేస్తారా?

శ్రీ పి శేషావతారం —సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ వున్న సమితులలో మాత్రమే ఈ కార్యక్రమం అమలు జరుపబడుతూ వుంటుంది. కాని

మైనర్ ఇరిగేషన్ కార్యక్రమం మాత్రం జిల్లాతో వున్నదా లేదా అని కాకుండా మొత్తం జిల్లా అంతా అమలు జరగడానికి అవకాశం వుంది ఆ ప్రకారం ఆ కార్యక్రమం జరుగుతూవున్నది.

శ్రీ వి సన్యాసినాయుడు .—మైనరు. ఇరిగేషన్ కార్యక్రమం జరుగుతున్నదని మాకూ తెలుసు, పాడి పశువుల గురించి నేను ప్రశ్న అడిగాను వాటికి సంబంధించి సమాధానం చెప్పండి

శ్రీ పి. శేషావతారం —సభ్యుల దృష్టిలో వున్న సమితి విశాఖపట్టణంలో వున్న సమితిలన్నిటిలో మంచి పేరున్న సమితి. వరుస క్రమంలో రావాలంటే ఆలస్యం అవుతుంది. ఇగ్నోర్ చేస్తామని కాదు. ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం తీసుకుంటారు కనుక అదుర్దా పడకండి.

శ్రీ వి సన్యాసినాయుడు: — అటు సమితికి ఇటు సమితికి ఇచ్చిన మధ్యలో వున్న ఎలమంచిలి సమితిలో లేదంటే అది అన్యాయం చేసినట్లు అవుతుంది, దానిని ఎందుకు వదిలిపెట్టారు ?

శ్రీ పి. శేషావతారం —విశాఖ జిల్లాలో ఎలమంచిలి సమితి విశిష్టమైన సమితి.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Case in Supreme Court on the Urban Land Ceiling Act

48–A.

SNQ. No 3930–R —Sri Chekuri Kasaiah —Will the Chief Minister be pleased to state .

(a) whether the Government have withdrawn its case in the Supreme Court on the Urban Land Ceiling Act ,

(b) if so, whether the urban vacant lands can be sold by their owners; and

(c) the steps taken by the Government to impose ceiling on urban land ?

ముఖ్యమంత్రి డా: ఎం. చెన్నారెడ్డి.—(ఎ) లేదండి.

సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ సి హెచ్. కాశయ్య —అర్బన్ లాండ్ సీలింగ్ యాక్టు తీసుకువచ్చిన తరువాత అనేక మందికి అనేక సందర్భాలలో ప్రభుత్వం ఎగ్జెంప్షన్ ఇచ్చిందా? సుప్రీం కోర్టులో అప్పీలుకు వెళ్ళినప్పుడు రాష్ట్ర ప్రభుతం ఎఫెక్టివ్‌గా రిప్రజెంట్ చేసినదా? ఎందుకు ఓడిపోవలసివచ్చింది?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—సుప్రీంకోర్టులో ఓడిపోవడం కాదు. సుప్రీం కోర్టులో కేంద్రప్రభుత్వం అప్పీలు చేసింది. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క సెంట్రల్ యాక్టు. హైకోర్టులో ఇది విరుధమని కొట్టేశారు. దానిపై

కేంద్రప్రభుత్వం వారు సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. కేంద్రప్రభుత్వం స్టే ఇచ్చింది. ఆ స్టే అర్డరును ఇప్పుడు అమలు చేయడం జరుగుతున్నది.

శ్రీ సి హెచ్. కాశయ్య :—ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వం యొక్క స్టాండ్ ఏమిటి? దానిని సమర్థించిందా? త్వరితంగా అమలు కావలని పట్టు పట్టిందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అసలు పెట్టేవిషయం కాదు. మేము వేరే యాక్టు చేసుకుంటాము. మీరు దానిని విత్ డ్రా చేసుకోండి అని. తమిళనాడు వారు వేరే చేసుకున్నారు. మేము కూడా వేరే యాక్టు చేసుకుంటాము. వారికి వ్రాస్తే అక్కరలేదు, సుప్రీంకోర్టు తొందరగానే నిర్ణయం చేస్తుంది అని చెప్పారు, హైకోర్టు కేవలం కొట్టివేయడమే కాకుండా కొన్ని ఆక్షేపణలు చేసింది. వాటిని తేల్చడానికి సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు నిర్ణయం వచ్చేవరకూ విత్ డ్రా చేయకూడదని చెప్పారు. అంతవరకూ సర్ ప్లస్ లాండ్ తీసుకొని నష్టపరిహారం ఇచ్చే పని చేయకూడదు అని వారు చెప్పారు.

శ్రీ వి శోభనాద్రీశ్వరరావు :—ఈ యాక్టు వల్ల మొదటనుండి కూడా పట్టణాలకు దగ్గరలో దశాబ్దాల శతాబ్దాల తరబడి వున్న చిన్న రైతులు, 50, 70 సెంట్లే, ఎకరం లోపుగా ఉన్నా చిన్న రైతులు అమ్ముకోటానికి వీలులేనందు వల్ల ఇబ్బంది పడుతున్నారు. పట్టణాలలో ఆస్థి పరిమితి చట్టం తెస్తామని ఖాళీ స్థలాలు వుంచారు, చిన్న రైతులకు ప్రత్యేకంగా రిలీఫ్ కలుగచేస్తారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—ఇప్పుడున్న యాక్టు ప్రకారం సీలింగులో వుంటే అమ్ముకోటానికి అనుమతి ఇవ్వడం జరుగుతున్నది. అవిధంగా అనుమతి ఇవ్వటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :— అర్బన్ సీలింగ్ అనేది స్టేటు సబ్జెక్టా లేక సెంట్రల్ సబ్జెక్టా? స్టేటు సబ్జెక్టు అయితే సుప్రీం కోర్టు అప్పీలుతో సంబంధం లేకుండా స్టేటు గవర్నమెంటే బిల్లు ప్రతిపాదించటానికి ఆలోచిస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.— వెనుక యాక్టు వచ్చినప్పుడు వారు రాష్ట్ర ప్రభుత్వాలను మీరే మీ యాక్టును చేసుకోండి అని కోరారు, దానికి మన ప్రభుత్వం యాక్టు చేయకుండా మీరే యాక్టు చేస్తే మేము దానిని అనుసరిస్తాము అని చెప్పడం జరిగింది. అందువల్ల కేంద్రప్రభుత్వ యాక్టుకు లోబడి వుండటం జరిగింది. అదిప్పుడు సుప్రింకోర్టులో అప్పీలులో వుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు.— సుప్రింకోర్టులో అప్పీలులో వున్నప్పటికి మన రాష్ట్రప్రభుత్వం వేరే చట్టం చేసి మన కార్యక్రమాన్ని నడిపించటానికి అభ్యంతరం లేదు, అవసరమైతే మన ప్రభుత్వమే ఆర్డినెన్స్ తెచ్చి ఈ కార్యక్రమం చేపట్టవచ్చు కదా.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— మేము ఇంకో అడుగు కూడా ముందుకు వెళ్లాము. మీరు కేసును విత్ డ్రా చేసుకోండి, మేము కొత్త యాక్టును రిప్లేస్

చేస్తుంటామని కూడా చెప్పాము. లిఖితపూర్వకంగా వ్రాశాము. తొందరగానే సుప్రీంకోర్టు పరిష్కారం చేస్తుంది. వుండండి అని వారు చెప్పారు.

గౌ. సభ్యుడు:— పది ఎకరాల లోపు వున్న రైతు భూమి అమ్ముకోవచ్చు. అంతకు పైన వుంటే అమ్ముకోకూడదని ఎట్లా అంటున్నదో అట్లాగే ఇన్ని చదరపు గజాలు దాటి వుంటే అమ్మకూడదని అంత పెట్టవచ్చుకదా. అలాంటి ఆంక్షప్రభుత్వం పెట్టిందా?

డాక్టరు యం. చెన్నారెడ్డి — ఔనండి యాక్టు ప్రకారము సీలింగులోపల వుండి అమ్ముకోవాలనుకున్నప్పుడు, ఒకటి అమ్ముకోడానికి పర్మిషను తీసుకోవాలి, రెండు, సీలింగ లోపల వున్నప్పుడు పర్మిషను దొరుకుతుంది, సీలింగుకంటే అధికంగా వుంటే పర్మిషను దొరకదు నార్మల్‌గా యథాతథంగా యాక్టు అమలులో వుంటే పర్మిషను తీసుకోకుంటే అదనంగా వుంటే ఆ ల్యాండును ప్రభుత్వమే స్వయంగా ఎక్వయిర్ చేసి సీలింగు రేటు ప్రకారము డబ్బు యివ్వవలసి వుండేది ఇప్పుడు అది కూడ గవర్నమెంటు ఆఫ్ యిండియా పంపించిన సలహా ప్రకారము ఆపబడింది

9-40 a m, శ్రీ వి శోభనాద్రీశ్వరరావు — త్రిశంఖు స్వర్గములాగా వుంది

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు — గవర్నమెంటు ఆఫ్ యిండియా వారిది సలహా మాత్రమే కనుక ఏ నిబంధన క్రింద మన రాష్ట్రానికి మనము చట్టము చేసుకోడానికి వారి సలహా ఆటంకం ఏర్పడుతుంది?

డాక్టరు యం చెన్నారెడ్డి — వారి ఆర్డరు అని సలహా అని గాని కాదు This is an Act which may be adopted A stay order has been given Either the Supreme Court has to cancel it or they should approve it రెండింటిలో ఏదైనా ఒకటి అయితే మన పొజిషను వచ్చు వుంటుంది.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి (విశాఖపట్టణం-2) — అర్బన్ సీలింగు యాక్టు పెట్టడం వల్ల నాలుగు సంవత్సరాలుగా చాలా మంది చాలా యిబ్బందులు పడుతున్నారు ప్రభుత్వమువారికి పోయిందేమి లేదు. ఒక గజం ప్రభుత్వం తీసుకొని పేదవారికి పంచి పెట్టలేదు. కోర్టు విషయం ప్రక్కకు పెట్టి ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడి రిలీఫ్ యివ్వడానికి ప్రయత్నము చేయాలి, రెండవది, మున్సిపల్ లిమిట్సు దాటినవాటికి ఎగ్జంప్షన్ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టరు యం చెన్నారెడ్డి - ఇదివరకు మనవి చేశాను, అధికారులు వెళ్ళి ఆఫీసర్లతో మాట్లాడినారు వ్రాతమూలకంగా పంపించడం జరిగింది. కేబినెటులో నిర్ణయం తీసుకొని ఆ విషయం వ్రాసి పంపించాము. మేము మూవ్ చేస్తే తొందరగా చేస్తామన్నారు.

Rape of Girijan Girl By S I of Police in Nellore

48-B—

S.N Q No 3931. R.—Sarvasri M. Venkaiah Naidu, K V. Subba Reddy (Nellore) Sri C.V Sesha Reddy (Sarvepalli) Nallapareddi Sreenivasul Reddy, G Latchanna and S Jaipal Reddy — Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that one Grandhi Laksmi, a girijan girl was raped in Nellore on 2—2—1979 by the Sub—Inspector of Police;

(b) if so, the action taken against the accused; and

(c) whether it is also a fact that the husband of the girijan girl was arrested and beaten in the Police Station ?

ముఖ్యమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి :- (ఎ) అవునండి.

(బి) నిందితుడు పరారీలో ఉన్నాడు. అతనను పట్టుకోవటానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

(సి) లేదండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- అధ్యక్షా, నా పేరు తీసివేశారా?

మిస్టరు స్పీకరు :- ఉంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- నా పేరు సెన్సారింగు జరుగుతోంది.

మిస్టరు స్పీకరు :- ఊరకనే మాట ఎందుకు జారుతారు? Why you unnecessarily create a situation. Your name is also here.

Sri M Venkaiah Naidu :—Though my name is here on the list, you have not called on me నా కళ్లే మందంగా వున్నవి.

మిస్టరు స్పీకరు :- మీ పేరు వుందని చెప్పానుగా. ఇక్కడ పది మంది పేర్లు వుంటే ఒకరి పేరు చెప్తే చాలదా?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- సరే అదే పద్ధతి అవలంబిస్తాము.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :- అధ్యక్షా, ఈ కేసు చాలా విచిత్రమైనది. ఈమె గ్రంధి లక్ష్మి అనే బలిజ కులానికి చెందిన యువతి. ఒక సూటు కేసు దొంగతనము జరిగిన కేసులో ఈమె భర్తకు సంబంధం వుందని నెల్లూరు టు పోలీసు స్టేషనులో కేసును నమోదు చేయడం జరిగింది. అతను పోలీసు ఇన్‌ఫార్మెంటు అనే ప్రసిద్ధి వుంది. ఆ సూటు కేసులో కొన్ని వస్తువులు, గుడ్డలు వున్నాయనే విషయం చేత టు టౌన్ పోలీసు స్టేషను ఎస్. ఐ. వెంకటస్వామి కానిస్టేబులును తీసుకొని వారి యింటికి పోయి పోలీసు స్టేషనుకు రప్పించారు. తదుపరి దురుద్దేశముతో పదకొండున్నర గంటలకు రెండవ తేదీనాడు రాత్రి ఆ యువతిని బలత్కారించి ఒక లాడ్జికి తీసుకుపోవడం జరిగింది. తెల్లవారు జామున విడిచిన తరువాత తన భర్త

యింకా పోలీసు స్టేషనులోనే వున్నాడేమోననే వుద్దేశముతో స్టేషనుకు వెడితే లేడు. తరువాత యింటికి పోయి డి ఎస్ పి. వద్దకు పోవడం జరిగింది. డి ఎస్ పి. సర్కిల్ యిన్‌స్పెక్టరుకు ఫోను చేసి దాదాపు ఆరు గంటల ప్రాంతములో, కేసు రిజిస్టరు చేసుకోవలసిందిగా చెప్పారు. వెనువెంటనే యిన్వెస్టిగేషను చేసి ఎస్.ఐ. వెంకటస్వామిపైన కేసు నమోదు చేసి సస్పెండు చేయడానికి డి ఐ జి. కి రికమండు చేయడం జరిగింది ప్రజాభిప్రాయాన్ని మన్నించి పోలీసు యాక్టివ్‌గా పని చేసింది, ప్రజాభిప్రాయానికనుగుణంగా పోలీసు చురుకుగా పనిచేసింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి —పాయింటు ఆఫ్ ఆర్డరు, పోలీసు చురుకుగా పని చేసిందని చెబుతున్నారు

శ్రీ కె వి సుబ్బారెడ్డి :—ఆ యువతిని రేప్ చేసిన మాట వాస్తవం. త్వరితగా పోలీసు వెంటనే యాక్షను తీసుకున్నది ఎస్ ఐ. ని వెంటనే ఎరెస్టు చేయడానికి ఏమైనా వుందా?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—వెంకయ్యనాయుడుగారు నా పేరు ఎందుకు లేదు అని అడిగిన దానికి యిప్పుడు అర్థము కనబడుతున్నది.

డాక్టరు యం. చెన్నారెడ్డి — మా వద్ద వున్న సమాచారం అంతా గౌరవ సభ్యులు చెప్పారు. చాలా తీవ్రమైనటువంటి చర్య తీసుకుంటున్నాం. అయితే ఎస్.ఐ యాంటిసిపేటరీ బేల్ కొరకు మూవ్ చేస్తే యీ రోజు హియరింగ్‌కు వస్తుందనే సమాచారము అందింది. దొరకకుండా వుంటే అరెస్టు చేయడానికి పోలీసు పార్టీని పంపించాము.

శ్రీ గౌతు లచ్చన్న - ముఖ్యమంత్రి గారు, నా వద్ద యిన్ఫర్మేషను చెప్తాంటే, ముఖ్యమంత్రి గారు వారికి ముందే చూపించారా?

డాక్టరు యం చెన్నారెడ్డి - అడిగితే చెప్పవలసిన మేటరు నాకు ఏదైతే పంపించారో వారు స్థానికంగా ఉన్నారు గాబట్టి చెప్పారు. న్యాయం న్యాయంగానే చెప్పారు. ఏమి వున్నప్పటికి విమర్శ చేయాలని చేయలేదుగదా.

శ్రీ గౌతు లచ్చన్న :- కూడబలుక్కొని వ్రాయించిన రిపోర్టు అనుకో దానికి వీలుంటుంది.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :-- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మొదట సమాధానం చదువుతూ దొరకలేదు అన్నారు. ఇప్పుడు యాంటిసిపేటరీ బేల్ తీసుకున్నారు అన్నారు.

మిస్టరు స్పీకరు.— ప్రయత్నం చేస్తున్నాడని చెప్పారు. ఇవాళ పోస్టింగ్ వుందన్నారు.

Dr. M. Chenna Reddy:— He has applied for an anticipatory Bail. I am told that the case is coming for hearing.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :— అధ్యక్షా, ఆ యిన్సిడెంటు జరిగిన తరువాత అమ్మాయి భర్త వెళ్ళి రిపోర్టు చేశాడు. ఎస్. ఐ. అక్కడే వున్నాడు,

ఆ నెక్స్ట్ డే వున్నాడు, మా అందరి వద్దకు వచ్చి ప్రతిమిలాడు. నేను యిన్నోసెంటును, డిపార్టుమెంటు వారు యింప్లికేట్ చేస్తున్నారు అని చెప్పుకున్నాడు మూడు రోజులు మా కండ్లకు కనబడిన ఎస్.ఐ పోలీసు వారికి కనబడలేదా? సస్పెండు చేశాము. వెదుకుతున్నామని చెప్పడం హాస్యాస్పదం. ఇప్పుడు యాంటిసిపేటరీ బెల్ అప్లై చేస్తున్నారా? తక్షణమే ఎరెస్టు చేయడానికి ఏమైనా చర్య తీసుకుంటున్నారా? ఎస్.ఐ. రేప్ చేస్తే సామాన్య జనానికి రక్షణ ఏమిటి? యాంటిసోషల్ ఎలిమెంట్సు వరిరెట్లు యిలా టివి ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తారు అతనిని పట్టుకోడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు?

డాక్టరు యం. చెన్నారెడ్డి :- ఎక్యూజ్డును డిఫెండు చేసే లేక ఎస్. ఐ. చేయలేదు అనే రికార్డువుంటే బాధ కలుగాలి. వెంటనే సస్పెండుచేయడం జరిగింది. The Circle Inspector was convinced and the senior officers were convinced. As far as the anticipatory bail is concerned, it will be opposed by our prosecution and today when it comes up for hearing, our prosecution will definitely oppose it. It goes on without saying అరెస్టు చేయడానికి చేసే ప్రయత్నాలు గురించి యిదివరకే మనవి చేశాను పోలీసు పార్టీని పంపించి ఆచూకి తెలుసుకోడానికి అరెస్టు చేయడానికి ప్రయత్నాలు చేయబడుతున్నాయి

శ్రీ గౌతు లచ్చన్న - గౌరవ సభ్యులు యిచ్చిన యిన్ఫర్మేషనులో మూడు రోజులు ఆ ఎస్. ఐ. వూరులోనే తిరిగి అందరిని బ్రతిమిలాడుకున్నాడని, నా మీద లేఖరా చేయుమని తిరిగిన సందర్భము వున్నప్పుడు, ముఖ్యమంత్రి గారి సమాధానములో దానికి రిప్లయి లేదు అందువల్ల గౌరవ సభ్యులు చెప్పిన దాని మీద స్పెషల్‌గా ఒక రిపోర్టు కాల్ ఫర్ చేసి మూడు రోజులలో లోకల్ పోలీసు యాక్షన్ తీసుకోకపోవడానికి కారణం ఏమిటి అనేది విచారించి చర్య తీసుకుంటారా?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :— ఆ విధంగా 3 రోజులు తిరిగినట్లు సమాచారం పోలీసుకు తెలియదు. ఇది అండర్ గ్రౌండులో జరిగేవని. ఏది ఎవరికల్ల గౌరవ సభ్యు కు తెలిసిందో తెలియదు దొరికితే పట్టుకుంటారు There are no two opinions about it and we are very clear about it. 9-50 a. m.

Sri M. Venkaiah Naidu :—Just now we have heard about Nellatur case. There are again rape cases, He was the second accused. He is at large. This is the third case. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో ఎస్. పి, జిల్లా కలెక్టరు ఉంటారు. అటువంటి హెడ్ క్వార్టర్సులో సబ్ ఇన్స్పెక్టరు భయంపదిలిపెట్టి ఆ అమ్మాయిని 100 మంది ఉన్నటువంటి లాడ్జికి తీసుకొని వెళ్ళి బలవంతగా రేప్ చేసాడంటే అసలు వీరిని చూసి ఎవరికి భయం కలుగుతుంది? ఎంత భయరహితంగా ఆ సబ్ ఇన్స్పెక్టరు ఉన్నాడో చూడండి, అటువంటప్పుడు మరల ఆ పోలీసులకే ఈ కేసును అప్పగిస్తే వారు పట్టుకుటారని మీరు ఊహిస్తున్నారా?

Dr M Chenna Reddy —He went there. He got his room No 9 between 3 30 to 9 A M 100 మంది ఉంటే భయపడే ప్రశ్న కాదు ఒక కస్టమర్‌గా రూముకు పోయాడు. పోయి రూములో ఉన్నాడు. మేము సర్కిల్ ఇన్‌స్పెక్టరు మిగిలిన స్టాఫ్‌కు పట్టుకొనడానికి ఆర్డర్సు ఇచ్చాము ఎస్. పి. ఆ సమీపములో అక్కడ ఉన్నాడని అ ఎస్. పి.కి మిగిలినవారికి తెలుస్తుంది అని నేను అనుకోను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —రేప్ జరిగినట్లుగా ఆమె పోయి డి ఎస్. పి.కి సర్కిల్ ఇన్స్పెక్టరుకు చెప్పింది వెంటనే ఆమెను మెడికల్ ఎగ్జామినేషనుకు పంపించారు. అందులో రుజువు అయింది ఆ ఎస్. ఐ ని సస్పెండు చేసారు. ఎస్ ఐ. సస్పెండు అయిన తరువాత ఛార్జి హ్యాండ్ ఓవర్ చేసాడు. అప్పుడు ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదు ? తరువాత యాంటిసిపేటరి బెయిల్ పెట్టడానికి వకీలు దగ్గరకుపోయి వకాలత్ ఇచ్చాడు కదా, ఆ వకీలును అడిగినా ఆయన ఆచూకి తెలుపాలి కదా, యాంటిసిపేటరీ బెయిల్ మూవ్ చేసినప్పుడు అపోజు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అంటున్నారు ఆ ఇన్‌స్ట్రక్షన్స్ వెళ్ళాయా ? ఆయన ఆచూకీ తెలియడం లేదని అంటున్నారు నెల్లూరులో ఏమి జరిగినా అమాకి తెలియడంలేదు మొన్నటి ప్రశాంతి ఆచూకి తెలియలేదు. సబ్ ఇనస్పెక్టరు అమాకి తెలియడం లేదు ప్రజలు భయభ్రాంతులు అయిపోతున్నారు. దీనిమీద ఏమి యాక్షను తీసుకొంటారు ?

డాక్టరు ఎమ్ చెన్నారెడ్డి :—ఇందులో సబ్ ఇనస్పెక్టరు చార్జి ఇచ్చినట్లు సమాచారం లేదు. అతను చార్జి ఇచ్చాడని గౌరవసభ్యులు అంటున్నారు ఒక వేళ సస్పెన్షను అయిన తరువాత చార్జి ఇచ్చివుంటె ఈ కేసులో అతనిని అరెస్టు చేయాలని అనప్పుడు చేయకపోవడం పొరపాటు చార్జీ ఇవ్వకుండా పారిపోయాడని నాకు సమాచారం ఉంది వారి సమాచారం వేరు ఉంది. అతనికి యాంటిసిపేటరి బెయిల్ గురించి అపోజు చేస్తున్నానని మనవిచేస్తున్నాను. అసలు ఇటువంటి సందర్భాలలో అపోజు చేస్తున్నాను. ఆ విధంగానే అతనిని అపోజు చేస్తున్నారు. అపోజు చేస్తున్నారని ఈ ఉదయం తెలిసింది.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— ఇటువంటి- రేప్ కేసులు చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఇప్పుడు వారిని సస్పెండు చేసామని అంటున్నారు. ప్రయిమాఫసీ కేసు అని అన్నారు కనుక సస్పెండు చేసారు. సస్పెండు చేసినప్పుడు వెంటనే కోర్టులో ఛార్జిషీటు ఎందుకు ఫైలు చేయలేదు ? ఛార్జిషీటు ఫైలు చేస్తే యాంటిసిపేటరీ బెయిలు ఎట్లాగ వస్తుంది. అందుచేత ఈ విషయంలో గవర్నమెంటు ఫెయిల్యూర్ అయింది. యాంటిసిపేటరీ బెయిలుకు అతను అప్లయి చేసాడని ఒక శాసన సభ్యుడు చెబుతున్నారు. అంటే పోలీసులు ఇష్టం వచ్చినట్లు రేప్ చేయవచ్చు, మర్డరు చేయవచ్చు అన్నమాట. అసలు మీరు ఛార్జిషీటు పెట్టారా, లేదా? పెట్టకపోతే దానికి కారణమేమిటి ? పెడితే యాంటిసిపేటరీ బెయిల్ సమస్య ఎందుకు వస్తుంది ?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—కేసులో రెండు స్టేజులు ఉంటాయి. That has been done పోలీసు స్టేషనులో కేసు నమోదు అయింది. by the Circle Inspector of Police and being investigated. ఎప్పుడైనా కోర్టులో చార్జిషీటు పెట్టాలి అంటే మెడికల్ సర్టిఫికేట్ రావాలి. అది పూర్తికాకుండా పెట్టరు. ఈ రెండింటి మధ్య కొంత గ్యాప్ ఉంటుంది. రిజిష్టరుకేసు ఇవన్నీ కలిసి యాంటిసిపేటరీ బెయిలుకు అడ్డంవస్తాయి.

శ్రీ పి. సుందరయ్య :—మీరు చెప్పిన దానిని బట్టి సస్పెండు చేసిన మాట వాస్తవం అనుకోవాలి. సస్పెండుచేసిన ఆఫీసరు మీకు దొరకకుండా పోయాడని అంటే ఎవరైనా నమ్మగలరా? పొలిటికల్ లీడర్సు అండర్ గ్రౌండుకు వెళ్ళినా పరిపరి పడుతున్నారు. కాని పోలీసు ఆఫీసరు రేప్ చేసిన తరువాత అతనిని సస్పెండు చేయగలిగిన గవర్నమెంటు కాగ్నిజబుల్ అఫెన్సు క్రింద ఎందుకు అరెస్టు చేయలేదు? ఇవన్నీ మీ పర్ వ్యూలో ఉన్నాయి. అది చేయకుండా ఎందుకున్నారు? నెల్లూరు జిల్లాలో ఒకసారి జెయిల్ సూపరింటెండెంటు ఒక అమ్మాయిని రేప్ చేస్తే 3 మాసాల నుంచి అబ్‌స్కాండ్ అవుతున్నాడు. ఈ వేళ ఒక పోలీసు ఆఫీసరు అబ్‌స్కాండు అయినాడు. అబ్‌స్కాండు అవడం ఒక ఎక్‌స్ట్రా క్రైమ్ క్రింద ఉంది. దానికి బాధ్యులైన ఎస్. పి., డి. ఎస్. పి లు ఏమి చర్య తీసుకున్నారు? అక్కడికి ఎఫిషియంట్ పోలీసును ఎందుకు పంపించడం లేదు. ఆ పోలీసు గురించి ఏమి చర్య తీసుకున్నారనే సమస్యలు వస్తున్నాయి.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—వెంటనే అస్తుల జోలికి పోవడం అనేది లీగల్‌గా సాధ్యం కాదు. సస్పెండు చేయగానే ఆ నిముషములో అరెస్టు చేయడం గురించి - ఆ సీక్వెన్సు ఆఫ్ ఈ వెంట్సు ఎట్లాగ జరిగిందో నేను చెప్పలేను. కాని ఇందులో లాగ్గిటి కాని దురుద్దేశం కాని ఎక్కడా కనిపించడంలేదు. ఇంకా కావాలి అంటే అదనంగా ఈ విధంగా సస్పెండు చేసిన తరువాత అరెస్టు చేసే అవకాశం ఉందా, లేదా, ఎందుకు చేయలేదు అని నేను మళ్లీ ఎస్.పి ని కనుక్కుంటాను. నాకు కనబడినంతవరకు అందులో ఏమి అవకాశం లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ సి. కి లేదండి అని చెప్పారు. Husband of this raped girijan girl was arrested by the Head Constable and taken to the police station. He was beaten both by the Head Constable and the S. I. Then only this girijan girl had to go to S I. Thereafter this rape took place. Therefore what is the action taken against those who illegally arrested the husband of this raped girijan girl and what is the action taken against the head constable who was initially responsible for the arrest of this man.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—ఆమె భర్త పేరు సుధాకర్. ఈమె హోటల్ నుంచి తప్పించుకొని పారిపోయినప్పుడు ముందు పోలీసు స్టేషన్‌కు వెళ్ళింది. భర్త దెబ్బలు తిని పోలీసు స్టేషనులో నిర్బంధంలో ఉన్నాడని అక్కడకు ఆమె వెళితే అక్కడ లేడు. ఈమెను మోసం చేయడానికి భర్తను తీసుకొనిపోయారు కాని అతని మీద కేసు పెట్టి అరెస్టు చేసి దెబ్బలు కొట్టడం ఏమి జరుగలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, మా తరపున చిన్న పొరపాటు జరిగింది. ఆ అమ్మాయి గిరిజన అమ్మాయి కాదు. రెండవ కులానికి చెందినామె. అప్పుడు అక్కడ ఎస్. పి. గారు లేరు, ఆయన శెలవులో ఉన్నారు. డి ఐ. జి. ఇన్‌చార్జి ఇది తమ ఇన్‌ఫర్మేషను నిమిత్తం చెబుతున్నాను.

శ్రీ ఎస్ జైపాల్ రెడ్డి :— ఆమె భర్తను అరెస్టు చేయలేదు, కొట్టలేదు. తీసుకొని వెళ్లారు అని ముఖ్యమంత్రిగారు అంటున్నారు చార్జి లేకుండా అతనిని తీసుకొని వెళ్ళడం కూడా It amounts to illegal confinement Offence being compounded It amounts to arrest and illegal confinement and this was done by Head constable What is the action you have taken against the Head constable ?

(interruptions)

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అక్కడ ఒక వేళ కంప్లయింటు ఉంటే ఎవరినైనా తీసుకుపోవచ్చు.

10-00 a.m శ్రీమతి ఎం. స్వరాజ్యం :—అధ్యక్షా, అసలు పోలీసులు ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు చెడగొడుతున్నారు అనేది వాస్తవమైన విషయం. ఇట్లా టివి చాల ఘోరమైనవి జరిగినప్పుడు కూడా పోలీసులు ప్రభుత్వము యొక్క బంటులు కనుక వారు ఎప్పుడు అనుమానంపడ్డా పట్టుకురావచ్చు, భర్తను పట్టుకురావచ్చు, జైలులో పెట్టవచ్చు భార్యను చెరచవచ్చు ఆ తరువాత మీరు ఎప్పుడో విచారణ ఇంకా ఎన్నాళ్ళకో విచారణ జరిపించవచ్చు. అనేక సమస్యలు ఇలాంటి ఈ హౌసులో వచ్చినాయి. అప్పుడుకూడా ఈ ముఖ్యమంత్రిగారిని ఒక విషయం కోరాము దీనిని చాల సీరియస్‌గా హత్యకన్నా పెద్ద నేరముగా తీసుకొని పోలీసులను-భూస్వాములు గాని, పోలీసులు గాని ఎవరు చేసినా శిక్షించకపోతే శిక్షించే వైఖరి మీరు అనుసరించకపోతే ఇది రోజు రోజుకి అధికం అయిపోతూఉంది అనేది. ఇది గమనించినట్లు ముఖ్యమంత్రిగారు ఈ రోజు చెప్పిన సమాధానములలో ఒక్కదాంట్లో కూడా అర్థము కాలేదు దీని సీరియస్‌నెస్‌ను మీరు గమనించక పోతే దానికి జవాబు ప్రజలే, స్త్రీలే చెప్పే పరిస్థితి ఒకటి వస్తుంది. శాంతిభద్రతలు చెడిపోతాయి, అటువంటి స్థితి రావద్దు కనుక ఇప్పటికైనా ఎస్ ఐ ని -అండర్ గ్రౌండ్ లేదు, వాడూ లేదు-మీ పోలీసువారి ఎదురుగా నే ఉన్నాడు-రాజమర్యాదలతోనే ఉన్నాడు-ఆ ఎస్.ఐ. అని నా నమ్మకం. మీరు అరెస్టు చేయదలచుకోలేదు. ఆ విషయం మీరు వెంటనే చర్య తీసుకోదలచుకో లేదా చెప్పండి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఏదో రాజకీయపార్టి గురించి లేక మరేదో లాలోచీ పడ్డాము అన్నా వినవచ్చును గాని ఒక ఎస్. ఐ. కొరకు అందులోనూ తప్పు చేసినాడు అని ఒప్పుకున్న తరువాత కూడా మేము ఏదో లాలూచి పడ్డాము అని చెప్పి ప్రతిపక్షాలు బాధపడడం చాల ఆశ్చర్యంగా ఉంది.

శ్రీ జి లచ్చన్న :—అధ్యక్షా, 4వ తేదీ ఆంధ్రప్రభలో చదివిన సమాచారానికి ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయానికి గౌరవ సభ్యులు స్వయంగా

తెలుసుకొని చెప్పిన సమాచారానికి పరస్పర వైరుధ్యాలు ఉన్నాయి అది ఎట్లా ఉంది అంటే—బలాత్కరించబడిన ఒక యువతి ఒక దొంగతనం కేసులో నిందితుని భార్య అపహరించబడిన వస్తువులుగల సూటుకేటు ఉన్నది అనే ఆరోపణపై వెంకటస్వామిగారు అంటే సబ్ ఇన్స్పెక్టరు ఆమెను, ఆమె భర్తను పోలీసు స్టేషనులో నిర్బంధించి, బలవంతంగా ఒక రిక్షాలో ఒక లాడ్జికి తీసుకొని వెళ్లి మానభంగము చేసినట్లు తెలియవచ్చింది. అనంతరము ఎస్. ఐ. నిద్రిస్తుండగా అదే లాడ్జినుంచి తప్పించుకొని రెండవ టౌను పోలీసు స్టేషనుకివెళ్లి ఫిర్యాదు చేసింది. ఇన్స్పెక్టరు శ్రీ పి వి.సుబ్బారావు ఆ ఫిర్యాదు రికార్డు చేసుకొని సబ్ఇన్స్పెక్టరుపై కేసు నమోదు చేశారు. ఆమెను వైద్యపరీక్షకు పంపడం జరిగింది నెల్లూరునుంచి సమాచారం అందినమీదట పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరల్ సస్పెన్షన్ ఉత్తరువు జారీ చేసినట్లు ఉన్నది ఇందులో విషయం నేను చదవడంయొక్క ఉద్దేశం ఏమిటంటే ఇప్పుడు గౌరవ సభానాయకుడు డిపార్టుమెంటునుంచి ఇచ్చిన స్టేటుమెంటు చదవక తప్పదు. ఎవరు ఆ స్థానంలో ఉన్నా చదువుతారు. ఇప్పుడు గౌరవ సభ్యులు సభకు చెబుతున్నారు. మీ రిపోర్టు సరిఅయినది కాదు అని, దాని మీద నిజంగా నిజాన్ని తెలుసుకోవాలి అనే అభిలాష ఉంటే ఒక ఇండిపెండెంటు సి ఐ డి కి ఇచ్చి ఇందులో నిజమేమిటి, ఇందులో ఏమి చేశారు అని మీరు ఏమి చేశారు. రికార్డు సరిఅయినదా లేదా అని తెలుసుకోవడమే కాకుండా—స్పష్టంగా వారేమో సస్పెన్షన్ చార్జి ఇచ్చినట్లుగా తెలిసింది అని గౌరవ సభ్యులు చెబుతున్నారు మీరు రిపోర్టు మాకు లేదు అంటున్నారు రెండవది ముఖ్య మంత్రిగారు శలవు యిచ్చినప్పుడే ఆయన రెగ్యులర్ కస్టమర్ ఆఫ్ ది లాడ్జి అంటున్నారు. అంటే అది ఒక రెగ్యులర్ ప్రొఫెషనుగా పెట్టుకొని ఒక లాడ్జి అక్కడ పెట్టుకొని ఉన్నాడు అనేది ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని బట్టి అర్థము అవుతుంది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—నేను రెగ్యులర్ కస్టమర్ అని చెప్పలేదు. అతడు అక్కడికి వెళ్లినపుడు ఒక రూము రిజర్వు చేసుకున్నాడు అన్నాను.

శ్రీ జి. లచ్చన్న :—కస్టమరుగా ఆయన ఒక రూము పెట్టుకొని ఉన్నాడు అని తమరు ఇందాక అన్నారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఒక కస్టమరువలె ఒక లాడ్జిలో ఒక రూము పెట్టుకొన్నాడు అన్నారుగాని....

శ్రీ జి లచ్చన్న :—కస్టమరు అనేవాడు రెగ్యులర్‌గా ఒక వ్యాపారములో గాని రెగ్యులర్‌గా ఒక దుకాణములో సరుకు కొంటున్నవాడు కస్టమరు అవుతాడు అప్పటికప్పుడు వచ్చినవాడు కస్టమరు కాడు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఒకనాడు పోయినా కస్టమరేనండి.

శ్రీ జి. లచ్చన్న:—ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాన్ని బట్టి ఒక హోటలులో రూము తీసుకొని ఈ గ్రంథము అంతా నడిచింది అనేది స్పష్టమవు తున్నది ఇప్పుడు సభముందు. ఒక హోటలులో రూము తీసుకున్న తరువాత

ఈ కార్యక్రమం అంతా జరిగినటుగా స్పష్టమవుతున్నది. దీనికి స్పీకరు గారికి గాని ఎవరికి గాని సందేహం ఉండదని నా నమ్మకం. ఆ సందర్భములో ఆయన ఒక రెగ్యులర్ ప్రొఫెషనలిస్టు ఇటువంటి అరాచకాలు చేయడానికి ఆయన ఒక ప్రొఫెషనలిస్టుగా ఆయన పని చేస్తున్నాడు అనేది దీనిని బట్టి రుజువు అవుతున్నది. అందువల్ల దీనిమీద ప్రభుత్వము ఇంకా అశ్రద్ధ చేయడం, జిల్లా అధికారులను మనం సమర్థించక పోతే జిల్లా అధికారులు బాధ పడతారేమో అని లోభ పడడం ముఖ్యమంత్రిగారికి న్యాయం కాదేమో అని నా వినయపూర్వకమైన మనవి ఇది సీరియస్ మేటర్ దయచేసి స్పెషల్ సి ఐ డి కి ఇచ్చి ఎంక్వయిరీ చేయించి ఇందులో ఎవరెవరు లాలూచీ పడిఉన్నా వారి అందరిమీద కఠిన చర్యలు తీసుకోగలరా?

డా. ఎమ్ చెన్నారెడ్డి:—గౌరవ నీయ ప్రతిపక్ష నాయకులు చెప్పిన చాలా సుదీర్ఘమైన విషయంలో ఎవరికో భేదాభిప్రాయం ఉందని చెబుతున్నారు ఇక్కడ మేము కె వి. సుబ్బారెడ్డిగారు చెప్పినదానిని గాని చివరికి వెంకయ్యనాయుడు గారు చెప్పిన సమాచారం కూడా నా రిపోర్టుతో వేరు కాలేదు. నేను వారు అందరూ కూడా ఒకటే రిపోర్టు ఇచ్చినాము అది నిజం దాంట్లో ఏమీ లేదు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఆయన సస్పెండు కాగానే అరెస్టు కాలేదు అనేది ఒకటి కనబడుతోంది. సస్పెండు చేయడం పేపరుమీద చేస్తారు మనిషి ఎదురుగా లేక పోయినా వారు ఎక్కడ ఉన్నా పేపరు మీద సస్పెండు చేస్తారు కాని ఎదురుగా ఉండే సస్పెండు చేసి అప్పుడే పట్టుకోలేదు అనే మాట ఉంటే నిజమే ఇప్పటికి కూడా నేను హౌసుముందు మనవి చేసేదిఏమిటంటే అతను హోటలులో దొరికినా కూడా సస్పెండుచేసి అతనిని అరెస్టుచేసుకునేఅవకాశం ఏమైనాఉండి అది ఉండగా కూడా పోనిచ్చినారా అనే మాట నేను విచారణ చేయిస్తాను అని చెప్పి ఇదివరకే మనవి చేశాను అంతే తప్ప ఇందులో ఏమీ లేదని కొంత దాచి పెట్టడం తక్కువ చెప్పడం ఏమీ లేదని మనవిచేస్తున్నాను మిగతా విషయం అంతా స్పష్టంగానే ఉంది.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు:—ఆ ఇన్సిడెంటు జరిగిన ప్రాంతానికి మా ఇల్లు చాల దగ్గర. అక్కడ రోజూ మూడు ముక్కల ఆట ఆడుతున్నారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దానిమీద నేను కంప్లయింటు చేస్తే డి.ఎస్.పి గారు ఏమి చెప్పారంటే మీరు నాకు తప్ప ఇంక ఎవరికీ కూడా ఈ విషయం చెప్పకండి. అట్లా చెప్పినట్లయితే, అక్కడకు మనం వెళ్ళేప్పటికి ఎవరూ ఉండరు. మీకు గాని ధైర్యము ఓపిక ఉంటే నాతోరండి మనం ఇద్దరము వెళ్ళి పట్టుకుందాము అని డి.ఎస్.పి.గారు నాతోచెప్పారు. నేను వెంటనే డి.ఎస్ పి.గారితో వెళ్ళి వాళ్ళను పట్టుకున్నాము అంటే క్రింద ఉండే అధికారులు బాగా వారితో లాలూచి పడు తున్నారనే విషయాన్ని డి. ఎస్.పి. గారే స్వయముగా వెలిబుచ్చారు. పైపెచ్చు ఆ రోజు రుజువు అయినది కూడా. చాలసేపు డిలే చేశారు క్రింద ఉన్న ఎస్ ఐ.లు వెహికల్స్ లేవని అదనిఇదని చేశారు పోతాటలంటే ఇందులోస్పష్టంగా ఎస్ ఐ.త్రాగి ఉన్నాడు. ఆమె ఇచ్చిన రిపోర్టులో కూడా ఉంది. ఆమెను తీసుక వెళ్ళింది 11 1/2 గంటలకు. 2 1/2 గంటల ప్రాంతంలో లాడ్జినుంచి బయటకు వచ్చింది. మూడు

గంటలకు లాడ్జిలో రూము తీసుకున్నారు అనేది పొరపాటు. ఆమె బయటికి వచ్చి పోలీసు స్టేషనుకి వెళ్ళింది. అక్కడ ఎవరూ లేరు, నా రిపోర్టు తీసుకోడానికి అని ఆమె చెప్పింది. తరువాత తిరిగి వెనక్కు వచ్చింది. భర్త అప్పటికి ఇంటికి చేర్చబడ్డాడు. ఉదయం భర్తనుతీసుకువెళ్ళి రిపోర్టుఇచ్చింది. 7 గంటలవరకు సబ్ఇన్స్పెక్టరు ప్రొహిబిషన్ మత్తులో ఉన్నాడు. ఇంకొక సంవత్సరంలో రిటైరు కాబోతున్నాడు. అందుకని అతను ఆ లాడ్జిలోనే పడి ఉన్నాడు. సరి ఆమె రిపోర్టు ఇచ్చి లాడ్జిలో ఉన్నాడు అని చెప్పినప్పుడు అక్కడ ఉన్న అధికారి తక్షణమే అతనిని అరెస్టు చేసేందుకు కోసం చర్యతీసుకోలేదు. ఇది జమీను రైతు పేపరులో ఇంకొక వెర్షన్ వ్రాశారు అంటు ఇది అంతా జరగలేదు అనే నమ్మకం కూడా కలుగుతుంది అనికూడా అన్నారు అందుకని నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే మొత్తం ఈ ఇష్యూని అంతా కూడా కూలంకషంగా విడదీయడానికి ఒక సి ఐ డి ఎంక్వయిరీని స్పెషల్ ఎంక్వయిరీని ముఖ్యమంత్రిగారు వేస్తారా? దీనికి బాధ్యులు అయిన వ్యక్తుల పైన చర్యలు తీసుకుంటారా ఆమెను బయటకు తీసుకవచ్చింది హెడ్ కానిస్టేబులు ఆ హెడ్ కానిస్టేబులుమీద ఇంతవరకుచర్యతీసుకోలేదు. హి ఈజ్ ఎ కో ఎక్యూస్డ్ ఇన్ ది కేస్. అదీగాక అతను ఎబటార్ క్రింద వస్తాడు అందుకని అతనిపైన కూడా ఏమైనా చర్య తీసుకుంటారా?

డా॥ ఎం. చెన్నారెడ్డి:–ఈ సంఘటన రాత్రి 2 1/2 గంటలకు వెంకటస్వామి సబ్ఇన్స్పెక్టరు ఆమె భర్తను తీసుకుపోవడం జరిగింది. అందుకని అది 3 1/2 కి ఉంది. తప్పు ఏమీ కాదేమో అనిపిస్తున్నది. మీరు 11 1/2 అంటున్నారు నాకు వచ్చిన సమాచారం అది. అయితే ఈ సమయంలో తేడా ఏదైనా ఉంటే అది మెటీరియల్ ఎఫెక్టుఅయ్యేదిమాత్రంకాదు కాని దీనిలో స్కోప్ ఆఫ్ అరెస్టు ఉండగా చేయలేదు అనే మాట మీద నేను ఎంక్వయిరీ చేయిస్తాను అని ఇదివరకే చెప్పాను. ఏ విధంగా ఎంక్వయిరీ చేయాలో దానికి మీరు ఇచ్చిన సలహాలను కూడా నేను దృష్టిలో పెట్టుకుంటాను. ఈ కానిస్టేబుల్ విషయములో కూడా వారు ఆర్డరు ఇస్తే పోయి పిలుచుకువచ్చాడు. అయినా if he is an abettor to that extent, that also will be looked into

పూల సుబ్బయ్య:—ఇక్కడ విషయం ఏమిటంటే ఒక విషయం వచ్చి ఇంకో విషయం ఎగ్రివేటు అయింది. ఎస్. ఐ.కి సంబంధించి మాట్లాడుతుంటే ఆ తరువాత హెడ్ కానిస్టేబుల్ ది వచ్చింది. మొత్తంగా ఈ హెడ్ కానిస్టేబులు ఎస్. ఐ. ఇంకా ఎవరైనా కానిస్టేబుల్స్ ఉన్నారేమో దీంట్లో. ఇట్లాంటివాటికి చర్య డిటరెంటుగా ఉండాలి. ఇట్లాంటిది ఇంక రికర్ కాకుండా ఉండాలి అంటే నేను కోరేది ఏమిటంటే వెంటనే డి.ఐ.జి. పోయి దీనికి సంబంధించిన విషయంలో చర్య తీసుకొని అతనిని లోపల వేయిస్తే తప్ప లేకుంటే శాంతి లేదు. అటువంటి కార్యక్రమం ఏమైనా ముఖ్యమంత్రిగారు తీసుకుంటారా? అది చాల డిటరెంటుగా ఉండేది అయి ఉండాలి. నేను చెబుతున్నది ఏమంటే ఒకటికి ఒకటి ఎగ్రివేట్ అవుతున్నది. అందువల్ల లోకల్ పోలీస్ ఇన్ఎఫెక్టివ్ అయింది. అరెస్టు చేయలేక పోయింది. అట్లాంటప్పుడు ప్రాంప్టు యాక్షన్ ఉండాలి. అది డిటరెంట్ గా కూడా ఉండాలి అన్నప్పుడు ఇక్కడ నుండి డి.ఐ.జి.ని పంపించి ఆ వ్యవహారం దర్యాప్తు చేయించి సరైన చర్య తీసుకోవడం దానికి సమాధానం గానీ మేము

ఏదో వాగ్దానము అంటే కాదు కదా? దానికి ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారు?

10-10 a.m. డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి : నేను ఇదివరకే అంతా చెప్పాను. ఇంకో ఎడిషనల్ ఇన్‌ఫర్మేషన్ ఏమంటే ఎస్. ఐ. వెంట ఒక కానిస్టేబుల్ కూడా ఉన్నాడు. He has also been placed under suspension. కాబట్టి ఇందులో ఎవరిని వదలిపెట్టడం అనేది లేదు దీంట్లో దాచిపెట్టేది లేదు. రహస్యం లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ముఖ్యమంత్రిగారికి వచ్చిన సమాచారంలో ఒక విషయం గురించి వారికి డిపార్టుమెంటు సమాచారం ఇవ్వలేదు. The neglected aspect of the entire episode is the background of the case. Our information is the Head Constable arrested the husband which eventually led to the rape of the woman Therefore, you must proceed against the Head-Constable also. Will the Government enquire it?

Dr. M. Chenna Reddy —When the Head Constable was also there, naturally he will also be arrested.

శ్రీమతి జి ధనసూర్యావతి (నిడుమోలు) .—ఆ ఎస్.ఐ.ని అరెస్టు చేయడానికి మీకు శక్తి లేదా? ఇది స్త్రీజాతికి చాలా అవమానకరమైన విషయం. దీని గురించి చర్య తీసుకోవాలి వారిని అరెస్టు చేయకపోతే మానవజాతికే అవమానం.

శ్రీ పి శోభనాద్రీశ్వరరావు — ఆ అమ్మాయి భర్తను కేవలం ఈ అమ్మాయిని రప్పించడానికే తీసుకువచ్చారు అని చెప్పారు. అంటే అంత తప్పు బాధ్యతా రహితంగా ఇంకో మోటివ్ పెట్టుకొని, ఆ అమ్మాయిని స్టేషన్‌కు తీసుకు వెళ్ళిన వారి మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు. రెండవది ఈ ఎస్. ఐ. ఫలానా లాడ్జిలో ఫలానా నెంబరు రూమ్‌లో వ్యవహారం చేశాడు అని చెప్పారు. లాడ్జివాళ్ళ మీద కూడా చర్య తీసుకోవాలి. మూడవది నెల్లూరు జిల్లాలో రికార్డు స్థాయిలో ఈ విధంగా రేప్స్ జరగడానికి అక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితులు, వాతావరణం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. చెప్పగలరా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :— రెండు విషయాలు ఇదివరకే చెప్పాను. మూడవ విషయం నెల్లూరులోనే ఎందుకు రేపులు జరుగుతున్నాయి అని నేను చెప్పడానికి ఐ మస్ట్ గెట్ ఇమ్ సైకాలజిస్ట్ టు ఎగ్జామిన్ ఇట్.

మిస్టర్ స్పీకర్ :— హోటల్‌లో జరిగింది కదా ఇది. ఆ హోటల్ యజమాని మీద చర్య తీసుకోవడం, హోటల్ లైసెన్సు కేన్సిల్ చేయడం అవసరం కదా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :— వాళ్ళు కూడా ఇందులో ఎకాంప్లిస్ అయినట్లు ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటారు.

శ్రీ పి సుందరయ్య :— ముఖ్యమంత్రిగారు హెడ్ కానిస్టేబిల్ ఆ వ్యవహారంలో ఉన్న వాళ్ళలో ఒకడు అన్నారు. అతను వెళ్ళి తీసుకువస్తే అతన్ని సస్పెండ్ చేశారా? లేక పరారీలో ఉన్నాడా? వీళ్ళు ఇద్దరూ కాకుండా

కానిస్టేబుల్ ఉన్నాడు వాడి సంగతి ఏమిటి? కానిస్టేబిల్, హెడ్ కానిస్టేబిల్, ఎస్. ఐ. చేశారు. ఎస్ ఐ. తప్పించుకు తిరుగుతున్నాడు మిగిలిన ఇద్దరి మీద ఏక్షన్ లేదు. ఈ రకంగా ప్రభుత్వం చేస్తే ప్రజలకు మేము చెప్పవచ్చా - మన సోదరిలను కాని తల్లులను గానీ ఘాతుకం చేస్తే చేతికి వచ్చిన దానికి తీసుకొని చితకకొట్టవచ్చునని, అది మా పోలీసు చేతకాదు, అందువల్ల ఇట్లా స్త్రీలను అవమానం చేసే వారిని ప్రజలు చావకొట్టినా తప్పులేదు, పోలీసులు జోక్యం చేసుకోరు అని చెప్పుతారా ?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి :— పోలీసు కఠినమైన చర్య తీసుకుంటుంది.

శ్రీ పూల సుబ్బయ్య :—హోటల్ యజమాని పైన కూడా ఎందుకు చర్య తీసుకోరు ? లోకల్ పోలీస్ ఇన్ ఎఫెక్టివ్‌గా ఉంది కాబట్టి ఇక్కడ నుండి ఒక డి ఐ. జి. ని పంపించి చర్య తీసుకోవడ లో తప్పు ఏమి ఉంది ?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి :— అతను ఎంతవరకు ఈ నేరంలో భాగస్థుడో చూసుకొని ఆయన పైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి :— స్థానిక పోలీసు ఆఫీసర్లు ఎస్. ఐ ని ఎకామిడేట్ చేస్తున్నారు. అలాంటి వారు అరెస్టు చేస్తారా అ శే న్యాయం ఎక్కడ జరుగుతుంది హైదరాబాదు నుంచి ఒక డి ఐ. జి ని పంపించి ఎస్.ఐ.ని అరెస్టు చేయిస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారు దానికి ఎందుకు వెనక్కు పోతున్నారు ?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమయత్ నగర్) — అపోజిషన్ నుంచి ఎంతో చెబుతున్నారు. కానీ చెవిటివారి ముందు శంఖు ఊదినట్లు వాళ్ళకు ఏమీ వినపడడం లేదు. ఆనాడు ద్రౌపదిని కీచకుడు వస్త్రాపహరణం చేస్తుంటే ఎవరూ మాట విననట్లు ఉంది. ఇక్కడ ఇ తమంది సభ్యులు ఉన్నారు. ఇది కేవలం అపోజిషన్‌కు సంబంధించింది కాదు అ దరికి సంబంధించింది. మాట్లాడడానికి కూడా నైతిక బలం లేని సభ్యులు స్త్రీలను ఎలా రక్షిస్తారు ? రోజూ ఎక్కడో ఒక చోట రేపులు జరుగుతున్నాయి. ఒక రోజు బస్సులో వెళుతుంటే అందరిని దింపేసి ఒక అమ్మాయిని రేప్ చేయడానికి ప్రయత్నం పట్టణంలోనే జరిగింది. స్త్రీలకు రక్షణ ఈ ప్రభుత్వం కల్పించలేదని చెప్పి స్పష్టంఅవుతున్నది. దీనికి మీరు హౌస్ కమిటీ వేసి ఈ ప్రభుత్వం చార్జి తీసుకున్న తరువాత ఎన్ని రేపులు అయ్యాయి ఎక్కడెక్కడ అయ్యాయి పరిశీలింపచేస్తే బాగుంటుంది. ఈ ప్రభుత్వం విఫలం అయింది ని చేప్పడానికి ఒక కమిటీ వేయాలని కోరుతున్నాను.

**Matters under Rule 329**

**re · (1) Raid on the house of Sri Rama Sarma Ex-M L A by the Tahsildar, Devarakonda Taluq**

శ్రీ పి.హెచ్. రామేశ్వరరావు :— అధ్యక్షా, ఈ పన్నులు, భూమిశిస్తు వసూలు విషయంలో ఈ నాడు ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ వసూలు

విధానంలో ఇది ఒక మచ్చుతునకగా మాత్రమే పనికి వస్తుంది. దేవరకొండ తాలూకాలో ఫిబ్రవరి 3న తేదీన మాజీ శాసనసభ్యుడు రామశర్మ ఇంటిలో పన్ను వసూలు చేయడానికి గాను తాసిల్దారు ఆర్. ఐ. ని వెంట దీసుకొని వ్యానులో పోలీసును తీసుకొని కందుకూరు గ్రామానికి వెళ్ళి రామశర్మ ఇంటికి వెళ్ళారు. పన్ను ఇచ్చినవారు ఎవరు ఇవ్వనివారు ఎవ్వరు అని మునసబు, కరణాలను తెలుసుకోవడం జరిగింది. గానీ ఏమీ పరిశీలించకుండానే మొదట్లోనే ఒక ప్లాను ప్రకారంగా రామశర్మ ఇంటిపైన దాడి చేశారు.

(Mr. Dy Speaker in the Chair)

10-20 a m దాడిచేస్తూ రాగానే చక్కగా పారలతో, గడ్డపారలతో ఆయన ఇంటి ద్వారాన్ని పీకి బయటపడవేసి లోపలికివెళ్ళి బస్తాలు కొన్ని బయటకులాగి వారి తల్లి ముసలమ్మ ఉంటే ఆమెను గందరగోళపరచి, ఆమెను ప్రక్కకు తోసేసి, లోపల స్నానము చేస్తున్న వారిని గందరగోళపరచి, హడావిడిచేసి లోపల ఉన్న వారంతా కేకలు వేసుకుంటూ బయటకు వచ్చేవరకు ఒక అరగంట సేపు రామశర్మగారి ఇంటిపైన దౌర్జన్యకాండ సాగించడానికి తహసిల్దారు పోలీసుల సహాయముతో వెళ్ళి చేసినారు. దీనిమీద ఈవేళ ప్రభుత్వము ఏమయినా రిప్లయి ఇవ్వవచ్చు. గ్రామములో ఉన్న రైతులు సాక్షాత్తూ ఈ విధ్వంసను చూసి సహించలేక వెంటనే వచ్చి పోలీసులను పట్టకొని, తహసిల్దారును పట్టుకొని, రెవెన్యూ ఇనస్పెక్టర్లను పట్టుకొని వారు చేసిన దౌర్జన్యాన్ని ఖండించి వారి వెంటబడి వారు గ్రామం విడిచి పారిపోయేవరకు వెళ్ళిన సంఘటన బహుశా ప్రభుత్వానికి తెలిసి ఉంటుంది. ఈ పద్ధతిలో భూమిశిస్తు వెనుకటి రోజులలో, రాజులకాలములో, సామ్రాజ్యవాదుల కాలములో ఏ నాయకులు, ముఖ్యులు, ప్రముఖులు ఉంటారో వారిని అవమానపరచి, హింసలు పెడితే తప్పకుండా మిగిలినవారందరు భూమిశిస్తు చెల్లిస్తారనే రకమైన పద్ధతిని ఈ ప్రజాస్వామ్య రోజులలో అనుసరించే పద్ధతికాదు. ఆ పద్ధతులు ఈనాడు కూడా తహసిల్దారు అనుసరించి రామశర్మగారు తాలూకా నాయకులు కాబట్టి, తాలూకా అఖిలపక్ష సదస్సు కన్‌వీనర్ కాబట్టి, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కాబట్టి సరాసరి ఆయన ఇంటికిపోయి ఆయనను అవమానపర్చారు. ఏదో శిస్తు రూ. 50 లేక రూ 100 అయితే ఇంత ఘోరమైన అఘాయిత్యానికి తలపడి, గ్రామాన్ని అంతా బెదిరించి, గ్రామస్తులను భయభ్రాంతులను చేసి భూమిశిస్తు వసూలు చేసుకోవచ్చునన్న పద్ధతి తహసిల్దారు వ్యవహరించడం చాలా అక్రమం, చాలా అన్యాయం, చాలా ఘోరం. ఈ పద్ధతి అక్కడ ఒక్కచోటే కాదు అనేక తాలూకాలలో. అనేక ప్రదేశాలలో భూమి శిస్తు వసూలు చేయడానికి ఇలాంటి నిర్బంధ విధానాన్ని ప్రభుత్వము అనుసరించి నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవైపున రైతులు ఆందోళన చేస్తున్నారు. భూమి శిస్తు చెల్లించమని రైతులు నినాదాలు చేయడంలేదు. భూమిస్తు పూర్తిగా నిరాకరించుమని, పన్నులు నిరాకరించుమని ఈనాడు రైతు సంఘాలద్దేము కాదు. ఈ పన్నులు చెల్లించలేమని, ధాన్యానికి గిట్టుబాటుధర లేదని అంటున్నారు. ధాన్యాన్ని అమ్ముకోడానికి రెండు మాసాలు కావచ్చు, మూడు నెలలు

కావచ్చు, అప్పుడు ధాన్యానికి గిట్టుబాటు ధర వస్తే రైతు అమ్ముకొని నాలుగు డబ్బులు చేతిలోకి వస్తే భూమిశిస్తు చెల్లించగలడు. భూమి శిస్తు నిరాకరించుమని ఎవరూ చెప్పలేదు. ధాన్యం ధర పడిపోవడం అందరికీ తెలుసు. ఇటువంటి దయనీయమైన పరిస్థితిలో కూడా ప్రభుత్వము రైతాంగము పట్ల సానుభూతితో, రైతులయొక్క అవస్థలు అర్థము చేసుకొనే పద్ధతిలో తిరిగి సమయం ఇచ్చి వారికి వీలు కల్పించకుండా సిబ్బందికి తగిన పోలీసు సహాయము కూడా ఇచ్చి గ్రామాల మీద పడి దౌర్జన్యమునకు పూనుకోవడం చాలా ఖండించవలసిన, గర్హించదగిన విషయం. ఒక వైపు ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఏప్రిల్ వరకు వాయిదాలు వేస్తుందని చెపుతూ ఉంటే. పేపర్లలో ప్రకటనలు చేస్తూ ఉంటే రెండవ వైపున గ్రామాలలో ఇటువంటి దౌర్జన్యాలు సాగుతూ ఉంటే ఇది ప్రభుత్వ రెండు నాలుకల వ్యవహారమా? భూమిశిస్తు రు. 40—రు.50 కోట్లు వసూలు చేయడం కోసం రాష్ట్రవ్యాప్తముగా రైతుల యొక్క గోడు, రైతులయొక్క ఇబ్బందులు, రైతులయొక్క న్యాయసమ్మతమైన కోర్కెలు ఆలోచించకుండానే, విమర్శించకుండానే ఇంత దౌర్జన్యానికి పూనుకొని శిస్తులు వసూలు చేసే విధానం ఖండించదగినది కాబట్టి రామశర్మగారి ఇంటిపైన జరిగిన దౌర్జన్యానికి కారకులైన తహసిల్దారు, ఇంకా ఇతర అధికారులను ఖచ్చితముగా విమర్శించి, విచారణ జరిపి ఈ దౌర్జన్యము జరిపినందుకు కఠినముగా శిక్షించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యన్. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, దీనికి సంబంధించిన రాజేశ్వరరావుగారి నోటీసు నాకు నిన్ననే అందినది. వెంటనే నల్గొండ జిల్లా కలక్టరును కాంటాక్టు చేయడం జరిగింది

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—నేను ఇచ్చి నాలుగు రోజులయింది.

శ్రీ యన్. జనార్దనరెడ్డి :—శనివారం, ఆదివారం అయినందువల్ల రాలేదు

శ్రీ పి. సుందరయ్య :—శనివారం, ఆదివారం మీ గవర్నమెంటు నిద్రపోతూ ఉంటుందా?

శ్రీ యన్. జనార్దనరెడ్డి :—కాదండి, శనివారం వచ్చిన తరువాత నాకు అంది డిపార్టుమెంటుకు ఇచ్చాక ఒక రోజు అయింది. నేను వెంటనే కాంటాక్టు చేయడం జరిగింది. నల్గొండ జిల్లా కలక్టరు నుంచి రాత్రి 12 గంటలకు ఈ వార్త సేకరించడం జరిగింది. అక్కడ రామశర్మగారి ఇంటిమీద దౌర్జన్యం జరిగిందని పెద్దలు రాజేశ్వరరావుగారు చెపుతున్నారు. నాకు అందిన వార్త ప్రకారం దేవరకొండ తాలూకా, కందుకూరు గ్రామంలో 2వ తేదీన తక్కావి ఋణాల రెవిన్యూ డిమాండు ఇవ్వడం జరిగింది. ఆ గ్రామములో సుమారు రు. 8?,000 వసూలు కావాలి. ఆ నోటీసులు తీసుకోవడానికి గ్రామస్థులంతా నిరాకరించారు. మాకు ఉద్యమం లేదు, నిరాకరణోద్యమం. తేదని వారు

అన్నారు నోటీసులు తీసుకోడానికి వారు నిరాకరించారు. తరువాత మామూలు పద్ధతి ప్రకారం అంటించడం జరిగింది 24వ తేదీన డెప్యూటీ తహసిల్దారు గారు కూడా వెళ్లారు సుమారు మూడు, నాలుగు వందల మంది డెప్యూటీ తహసిల్దారును చుట్టుముట్టి ఆయనను ఆ పని చేయనీయకుండా ప్రతిఘటన చేయడం జరిగింది. రెవెన్యూ కలెక్షను జరగకుండా చేయాలని తరువాత ఆ గ్రామస్థులందరూ ఒక మీటింగు పెట్టి భూమి శిస్తు చెల్లించకూడదని కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. The villagers met and resolved not to pay taxes at all.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు —— ఎవరు చెప్పారు?

శ్రీ యన్ జనార్ధన రెడ్డి :— మాకు వచ్చిన రిపోర్టు. మీరు చెప్పినది నేను కాదనలేదు. నేను చెప్పేది కూడా మీరు వినండి.

శ్రీ గౌతు లచ్చన్న :—ఆ తీర్మానం చేయడం ఏప్రిల్ వరకు వాయిదా వేస్తాము అన్నారు కదా . ....

శ్రీ యన్. జనార్ధన రెడ్డి — మూడవ తేదీన తహసిల్దారు గారు ఒక హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుల్సుతో ఆ గ్రామానికి వెళ్లారు. రామ శర్మగారు సుమారు రు. 2,797-40 ఇవ్వవలసి ఉంది అందులో రు 1,040 87 మాత్రమే డిమాండు ఇచ్చారు. డిమాండు పూర్తిగా కూడా ఇవ్వలేదు. రామశర్మ గారు ఆ రోజు ఇంటిలో లేరు. ఆయన భార్య మాత్రం ఉన్నారు. వీరిని చూసి ఆమె లోపలికి వెళ్ళిపోయింది ముసలమ్మ కాదు, ఆయన భార్య అని అన్నారు. ఆయన కుమారుడు వెంకటరమణ (25 సంవత్సరములు) చాలా తీవ్రంగా మాట్లాడి వారిని జప్తు చేసేందుకు వడ్లు తీసుకోడానికి కూడా రానివ్వలేదు. తరువాత తలారులు 8 సంచుల ధాన్యాన్ని బయట ఉన్న వరండా లోకి మూవ్ చేస్తే తలారులను ఆ గ్రామస్థులంతా చేరి కొట్టడం జరిగింది. ఫిజికల్ గా ధాన్యాన్ని ఎత్తుకోనివ్వకుండా అబ్‌స్ట్రక్టు చేయడం జరిగింది. 1196,191 కానిస్టేబిల్స్ రివాల్వర్సు స్నాచ్ చేయడానికి ప్రయత్నము చేశారు. ఆ పరిస్థితిలో తహసిల్దారు జీపును చుట్టుముట్టి ఎర్ర జెండా జిందాబాద్ అంటూ కదలనివ్వలేదు. ఇక ఆ పరిస్థితిలో తహసిల్దారు అక్కడ నుంచి తప్పించుకొని బయటపడ్డారు తిరిగి 6వ తేదీన ఆర్.డి.వో, దేవరకొండ ఆ ప్రాంతాలకు వెడితే రామశర్మ గారు, పర్వత రెడ్డి, ఎక్స్ సమితి ప్రెసిడెంటు వారితో మేము ఒక వారం రోజులలో ఆ గ్రామములో ఎలాంటి బకాయిలు లేకుండా కట్టిస్తామని వారితో చెప్పడం జరిగింది. అక్కడ ఇప్పుడు ప్రశాంతముగా ఉంది. ప్రభుత్వం వసూళ్ళు వాయిదా వేసిందని అన్నారు. నేను కౌన్సిల్‌లో క్లారిఫై చేశాను. ఇక్కడ కూడా క్లారిఫై చేయడానికి టైము అడిగాను. కృష్ణా, గుంటూరు ఇంకా కొన్ని జిల్లాలలో కొందరు పెద్దలు ఈ వసూళ్ళని త్రూ అవుట్ ది ఇయర్ బాధ పెడుతున్నారని చెప్పనందువల్ల కొన్ని నెలల కిస్తు నెలలుగా నిర్ణయించి ఆ నెలలలోనే

వసూలు చేయండని చెప్పినందువల్ల ఈ ప్రభుత్వము జిల్లాలలో కలెక్టరు అక్కడ ఉన్న వారిని సంప్రదించిన తరువాత ప్రతి జిల్లాకు రెండు మాసాలు నిర్ణయించాలని ఉదాహరణకు తీసుకుంటే కృష్ణా జిల్లాలో జనవరి, ఫిబ్రవరి మధ్య వసూళ్లు జరగాలి అని నిర్ణయించడం జరిగింది. ఇతర జిల్లాలలో ఉండే రైతులు ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ఈ రెండు నెలలు టైము లోపల ఈ ధాన్యం అమ్ముకోలేమని అంటే ఆ రెండు నెలలే కాకుండా మరొక రెండు నెలలు పొడిగించడం జరిగింది. అచ్చన్న గారికి నేను మనవి చేస్తున్నాను అది ఏప్రిల్ వరకు వాయిదా మాత్రము కాదు. రెండు నెలలు ఉన్న కిస్తు నెలకు మరో రెండు నెలలకి ఏడ్ చేయడం జరిగింది. నెల్లూరు జిల్లా ఎత్తుకుంటే అక్కడ మార్చి, ఏప్రిల్ కిస్తు నెలలు. మరొక రెండు నెలలు అవసరమయితే ఎక్కువ చేయడం జరుగుతుంది అందువల్ల స్పాన్ ఆఫ్ టైము ఎక్కువ వచ్చి రైతుల మీద ఒత్తిడి తగ్గుతుంది, ఉన్న ధాన్యాన్ని అమ్ముకోడానికి అవకాశం కలుగుతుంది. చిన్న చిన్న రైతులు చాలా వరకు కట్టేశారు వివరాలు నేను కలెక్టర్లను కూడా అడిగి ఉన్నాను. పెద్ద రైతులు మాత్రం దీనిని ఎవాయిడ్ చేస్తున్నప్పుడు మీరుకూడ శిస్తు వసూలు చేస్తున్నప్పుడు సహకరించండి. నిర్బంధంగా వసూలుచేసి, ఎవరినో అవమాన పరచాలనే ఉద్దేశ్యం లేదు ప్రశాంతంగా అందరి సహకారంతో చేయాలనే ఉద్దేశ్యంతో వున్నది ఎవరైనా ఎక్స్ప్లాయిట్ చేయడానికి ప్రయత్నం చేస్తారేమో గాని మీరు సహకరించండి ఎక్కడైనా ప్రత్యేకమైన విషయాలు ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

(శ్రీ) సి.హెచ్. రాజేశ్వరరావు :- ఇప్పుడు రామశర్మగారి యింటిపైన
దాడి గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. నేను చెప్పిన అంశంతో సహక 1-30 a. m.
రించి చెప్పారు. కాకపోతే స్పష్టం చేశారు. ముసలమ్మతో పాటు ఆయన
భార్య వున్నది. ఆమెకూడ బైటికి పరుగెత్తవలసి వచ్చినది. వీరు యింటికి
వెళ్ళి ద్వారాన్ని, బైటికి లాగేసి, ధాన్యాన్ని బైటికి లాగేసిన పరిస్థితి వచ్చినది
శిస్తు చెల్లించడానికి ఏప్రిల్ వరకు అవకాశం ఉన్నది, ఈ కార్యక్రమాలు కొన
సాగిస్తాము అంటే ఏప్రిల్ వరకు గ్రామాల మీద పడి జప్తులు చేసే కార్యక్రమం
పొడిగించుకుంటారు. శిస్తులు వసూలుచేసే కార్యక్రమంలో నోటీసు తీసుకోక
పోతే యింటికి నోటీసు అతుకువేసి జప్తులు చేసుకోవచ్చు. ఏప్రిల్ వరకు పొడి
గించడం అంటే ఐచ్ఛికంగా యిచ్చేవారి దగ్గర నుంచి తీసుకుంటారు. జప్తులు
చేయము అని, ఏప్రిల్ వరకు స్పష్టంగా శిస్తులు వసూలు చేయడానికి వీలు లేదని
ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. కనక అలాంటి
ప్రయత్నం చేస్తారా?

Sri M. Venkaiah Naidu :—Point of order, Sir In the Governor's address, it is mentioned as follows in page 14-"..the Government have decided that the kist season should be suitably extended upto 30-4-1979 by the Collectors... ."

The Minister says some thing else

Mr Deputy Speaker –There is no point of order There is no violation of any Rule or any Article of the Constitution

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు – వెంకయ్యనాయుడిగారి పాయింటు ఆఫ్ ఆర్డర్ కాకపోవచ్చు. ఈనాడు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —గవర్నర్స్ అడ్రెస్ మీద మాట్లాడవచ్చు గదా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు.—మంత్రిగారు మా ఉద్దేశ్యం ఏప్రిల్ వరకు వాయిదా వేయడం కాదు, ఏప్రిల్ వరకు కాలాన్ని పొడిగించుకుంటాము అన్నారు గవర్నరుగారి అడ్రెస్‌లో చెప్పినది. పోస్ట్‌పోన్‌మెంట్. అంటే ఏప్రిల్ వరకు వసూలు చేయము అడగము, మా సిబ్బంది రాదు. వాయిదా వేశాము, అని అర్థం ఇంగ్లీష్ ఏమాత్రం తెలిసిన వాడికి అయినా వచ్చే అర్థం అది దానిని సవరించ దలచుకుంటే మీదటికి సవరించండి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి.—జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్ వరకు వాయిదా వేసుకుపోతే తెలంగాణ జిల్లాలకు ఏప్రిల్, కొన్ని కొన్ని జిల్లాలలో ఆ విధంగా చేశాము ఫస్ట్ డిశంబరు నుంచి 31 జనవరికి లోపల నాలుగు వారాలలో ఏకార్డింగ్ టు ది కన్వీనియన్స్ ఆఫ్ ది రైట్స్ అన్నారు ఇది జరిగింది 31 జనవరి తరువాత 14వ పేజిలో ఇంగ్లీష్‌లో చదవండి.

"Keeping in view the need to collect Government dues without harassment to the ryots, especially the weaker sections of the population which is involved in the collection of dues throughout the year, the Government have decided that the kist season should be suitably extended upto 30-4-1979 by the Collectors at their discretion in consultation with all the Legislators and Members of Parliament in their districts. This is being implemented with immediate effect."

కిస్తు వసూలు చేయడంలో పొరపాటుగా, వాయిదా వేయడం జరిగింది అన్నారు. ఇంగ్లీష్‌లో ఎక్స్‌టెండెడ్ అన్నాము.

Mr. Deputy Speaker—Let us not go into the matter too technically The Minister has clarified now about the further extension.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —ట్రాన్స్‌లేషన్‌లో పొరపాటు జరిగింది మంత్రిగారు వారి ఉద్దేశ్యాన్ని స్పష్టంగా చెప్పారు. ఎక్స్‌టెండ్ చేస్తున్నాము అన్నారు, ఎక్స్‌టెన్షన్ అంటే ఏమిటి?

శ్రీ ఎన్ జనార్దనరెడ్డి —ఏజిల్లాలో అయినా రెండు నెలలు నిర్ణయించి ఉన్నాము దానిని ఆ ప్రక్క జిల్లాలలో ఎక్స్‌టెండ్ చేయడం. తెలంగాణాలో రిప్రజెంట్ చేశారు అక్కడ ఒక నెల కాదు. ఫస్ట్ డిశంబరు నుంచి [illegible]

జనవరి లోపల ఏ నాలుగు వారాలలోపల అయినా వారికి అనుకూలమైనవి ఆ గ్రామాలకు సంబంధించి చేయమన్నారు. 31 జనవరి అయిన తరువాత ఫిబ్రవరి 8 వరకు కందుకూరులో అడగడం జరిగింది.

Sri Ch Rajeswararao —Is it extension?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :—తెలంగాణ ఎమ్. ఎల్ ఎ లు రిప్రజెంట్ చేసి చెప్పారు. ఎక్స్టెన్షెన్ అనేది ఆ జిల్లాలో. . . . . .

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—గవర్నరు అడ్రస్‌లో రాష్ట్రానికి అని చెప్పారు.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :—నెల్లూరు జిల్లాలలో మార్చి ఏప్రిల్ వరకు అవసరం అయితే జూలై వరకు కలెక్షన్ చేసుకోమన్నారు.

*శ్రీ పి. సుందరయ్య .- తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో లేదు, వేరే రాష్ట్రం అంటే దాని అర్థం వున్నది. గవర్నరు అడ్రస్‌లో ఆంధ్రరాష్ట్రం అంతా శిస్తు వసూలు ఏప్రిల్ నెలాఖరు దాకా పొడిగిస్తాం అన్నారు. ఇదివరకు రెండు నెలలు మాత్రం తీసుకోమన్నాము. రెండు నెలలు చేస్తారు అంటే రెండు నెలలు అంటే ఫిబ్రవరి నెలాఖరు అవుతుంది. మీరు చెప్పేది క్రొత్తగా చెపుతున్నారు. మంత్రి గారి మనస్సులో ఏమి వున్నదో. ఉద్యోగస్థుల మనస్సులో ఏమి వున్నదో మాకు తెలియదు, ఏప్రిల్ నెలాఖరువరకు వాయిదా వేస్తున్నది అని చెపుతున్నారు. అది ఆంధ్రప్రదేశ్ కు అంతా వర్తిస్తుంది. నెల్లూరు సంగతి చెపుతున్నారు ఏప్రిల్ 10-40 a.m. దాకా మామూలే గదా. ఎక్స్టెన్షన్ లేదు నెల్లూరు జిల్లా అయినా, ఏ జిల్లా అయినా ఏప్రిల్ దాకా నిర్బంధం చేయకూడదు. తెలంగాణలో ఫిబ్రవరిలో ఎలా చేస్తారు ? అది ఒక యాస్పెక్ట్. మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం యిది వరకు వసూలు చేసే దాని కన్న రెండు మాసాలు ఎక్స్టెండ్ చేశాము అనేది ఎక్కడవున్నది. ఈ రోజు క్రొత్త ప్రకటన చేయడం, మీ యిష్టంవచ్చినట్లు చేయడం. ముఖ్యమంత్రిగారు భీమవరంలో రైతులు అడిగినప్పుడు, మూడవ తారీఖునో, నాలుగవతారీఖు అనుకోండి. 5వ తారీఖున ప్రకటించింది. అన్ని పత్రికలలో వచ్చింది. మినహాయింపులేకుండా అన్నిపత్రికలలోనూ వచ్చింది వుయార్ పోస్టు పోనింగ్‌టు ఏప్రిల్ ఎండ్ అని ఇంగ్లీషుపత్రికలలో వచ్చింది. తెలుగు పత్రికలలో వాయిదా అని వచ్చింది. ముఖ్యమంత్రిగారు యింకొక ప్రకటన కూడా చేశారు. నేను బహిరంగ సభల్లో ఏది చెబితే అది జి. ఒ. అన్నారు, ఆయన చెప్పిన మాట మీరు లక్ష్యం చేస్తున్నారా, లేదా? మీలా అధికారులు లక్ష్యం చేస్తున్నారా, లేదా? మీరు ముఖ్యమంత్రిగారు చెప్పె మాటలు నమ్మకండి, ఆయన ఏవేవో చెబుతూ వుంటాడు, ఎవేవో మాట్లాడుతూ వుంటాడు వాటికి విలువ లేదు—అని మీరు చెబితే అందుకు మాకేమీ అభ్యంతరం లేదు. గవర్నరుగారొక మర్యాదస్తుడు, ఆయనచేత మీరు అబద్ధాలన్నీ

చెప్పిస్తున్నారు ముఖ్యమంత్రిగారొక ప్రకటన చేస్తున్నారు దానికి భిన్నంగా గవర్నరుగారిచేత యింకొకటి చెప్పిస్తున్నారు. దానికి అటూ యిటూ కాకుండా, తెలుగులో ఒకరకంగాను, ఇంగ్లీషులో మరొకరకంగానూ చెబు తున్నారు, ఆ విధంగా కాకూండా, ఖచ్చితంగా ఏప్రిల్ నెలాఖరువరకూ జప్తులు చెయ్యవద్దని కేటగారికల్‌గా ఒక ఆర్డరు యీ రోజున వైర్‌లెస్ ద్వారా పంపు తారా, లేదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం).—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు యింకొక రెండు నెలలు పొడిగిస్తున్నామన్నారు, వారు చెబుతున్నది ఏవిధంగా వున్నదంటే యింకో రెండు నెలలు రైతులపై హరాస్‌మెంట్ పొడిగించమ న్నాము అన్నట్లుగావుంది, ఒక్కొక్క రైతు పర్ యాకర్ ఎంత శిస్తుబకాయి వుందో, రైతు యీనాడు ఎటువంటి పరిస్థితిలో వున్నాడో ఒకసారి చూడండి, ఏప్రిల్ నెలాఖరుకంటే అతను ఏవిధంగా కట్టగలడు ? ఇప్పుడు ప్రతిపక్షనాయకులు అడుగుతున్నది కూడా సరికాదు. పోస్టుపోన్ చెయ్యడం కాదు సమస్య పరి ష్కారం, ఇది ఒక పాలసీ మాటర్. దీని నిర్ణయం చెయ్యాలి, ఈ సంవత్సరం శిస్తులు వసూలు చేసుకుని, పాత బకాయీలన్నింటిని మూడు నాలుగేళ్ల వాయి దాల పద్ధతిపై వసూలు చేసే విధానాన్ని మంత్రిగారు ఆలోచిస్తారా? పోస్టుపోన్ చేస్తున్నామని వర్డ్ జగ్లరీ కాదు అక్కడ పరిస్థితి చూడండి. నాలుగేళ్ల వాయిదా పద్ధతిపై పాత బకాయీలు వసూలు చేయండి, ఆ విధంగా నిర్ణయం చేస్తారా ?

శ్రీ జి. లచ్చన్న —అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మేటర్. ఎక్స్‌టెన్షన్ అని, వాయిదా అని మాటలు చెబుతున్నారు, గవర్నర్‌గారి స్పీచ్‌లో పొర బాటుగా పడిందని అంటున్నారు. గవర్నరుగారి స్పీచ్‌లో పొరబాటు పడింది అని అంటే గవర్నమెంటు కళ్లు మూసుకుని పనిచేస్తున్నదా అని ప్రజలు అనుకోవచ్చు. ఆ భాగం అట్లా వుండగా, ఇప్పుడు జనవరి నుండి శిస్తు కలెక్షన్స్ జబర్దస్తీగా చేస్తు న్నారు ఏమిటీ అన్యాయం అని అడిగితే పోస్టుపోన్ చేయుమనిచెప్పామని అనడం, మరో ప్రక్కన జబర్దస్తీగా వసూళ్ళు చేస్తూ వుండడం, పొలిటికల్‌గా ఛీప్ పాప్యులారిటీ కోసం ఇటువంటి స్టేట్‌మెంట్స్ ఇవ్వడం తప్ప మరొకటికాదు బడ్జెట్‌లో రెవిన్యూ డిమాండు వచ్చినప్పుడు చెప్పుకోమని కూడా కాస్పేపయినాక మంత్రిగారు అనవచ్చు అట్లా కాకుండా, రైతులపై ఎంత అక్రమాలు జరుగుతు న్నాయో, మేము రుజువుచేస్తాం, స్పష్టంగా కేసులుచెబుతాం. అందువలన, ఈ విషయం మున్ముందుగా చెప్పుకోవడం కోసం ఒకపూట కేటాయించమనికోరుతున్నాను. ఈ రెవిన్యూకలెక్షన్స్ విషయంలో గవర్నమెంటు చేస్తున్న పనులు, చేస్తున్న మోసపూరిత ప్రకటనలు, రైతులపై జరిగే అత్యాచారాలు చెప్పడానికి ఒక పూట కేటాయించాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను. ఇప్పుడు వారేమీ క్లారిఫై చెయ్యలేదు. ఇదంతా మోసం, దగా తప్ప మరొకటికాదు. ఒక ప్రక్కన

జబర్దస్తీగా చెయ్యడం, మరొక ప్రక్కన వాయిదా వేస్తున్నామని ప్రకటన చదవడం జరుగుతున్నది దీనిపై డిస్కస్ చెయ్యడానికి ఒక పూట ఏర్పాటు చెయ్యమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— తెలంగాణా జిల్లాలలో చాలా అన్యాయాలు జరిగినవని మంత్రిగారు తమ ప్రకటనలో ఒప్పుకున్నారు.

శ్రీ జి రామచంద్రరాజు (ఉండి) :—అధ్యక్షా, ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్, జప్తు చేశారని ఒకరి పేరు వచ్చింది. ఆయన పేద రైతా, పెద్ద రైతా ? దురదృష్టవశాత్తూ యీ పన్నుల జప్తు విషయంలో గవర్నమెంటు వారు ఒక నిర్దుష్టమైన నిర్ణయం తీసుకోవాలని, ఒక పద్ధతి ప్రవేశపెట్టాలని నేను కూడా కోరుతున్నాను పూర్వం పన్ను కట్టవలసివచ్చినప్పుడు పెద్ద రైతుల వెనక చిన్న రైతులు దాక్కొనే వారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు చిన్నరైతుల వెనక పెద్ద రైతులు దాక్కొనే పరిస్థితి వచ్చింది పెద్ద రైతులు కట్టవలసింది వసూలు చేసే పరిస్థితి కల్పించమని నేను కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న —అధ్యక్షా, దీనిపై ఒక పూట ఏర్పాటు చేయాలని నేను కోరాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో మీరంతా వున్నారు. అక్కడ మీరు నిర్ణయించవచ్చు. అదిగాక ప్రాపర్ నోటీసు యిస్తే, దానిపై ఆలోచించవచ్చు.

శ్రీ పి జనార్ధనరెడ్డి —యునానిమస్గా మేమంతా అడిగిందమే నోటీసు.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఒక విషయం చెప్పాలి. వారు వసూలు చేస్తాం అంటున్నారు. రైతు వద్ద ధాన్యం వసూలుచేసుకోండి. రాగులు, సజ్జలు జొన్నలకు సరిఅయిన మార్కెట్ ఏర్పాటు చేయకుండా, యీ విధంగా బాధ పెట్టడం సమంజసంకాదు. మార్కెట్ చూపించగలిగితే చూపించండి, లేకపోతే పంటను వసూలు చేసుకోండి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—గవర్నరుగారి స్పీచ్లో స్పష్టంగా ప్రివిల్ చెతాఖరువరకు వాయిదా వేశామని వుంది. గన్నవరం తాలూకా పెనుమచ్చలో 16వ తేదీన ఒక పెళ్లి జరగవలసివుండగా, అక్కడికెళ్లి తలుపులు పీక్కొనిపోయారు ఈ విధంగా దౌర్జన్యంగా జప్తులు జరుగుతున్నాయి, వారిని స్పష్టంగా ఆర్డర్సు యివ్వమనండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—దేవరకొండ గ్రామం గురించి చెప్పారు శోభనాద్రీశ్వరరావుగారు మొదట, తరువాత, యీ విషయాలన్నీ వచ్చాయి. ముఖ్య మంత్రిగారు భీమవరం దగ్గరవిషయాల గురించి నేను వారిని అడిగాను. వాయిదా అనలేదు. ఎక్స్టెన్షన్ పొడిగిస్తామని అన్నామని చెప్పారు

Sri S Jaipal Reddy ,—Does it mean that the Government decided to extend the period of harrasment at the cost of farmers ? Let the Government be clear about the implications రైతులను హరాస్ చేయకుండా వుండడానికి ఎక్స్టెండ్ చేశాము అంటున్నారు. కాని రైతులను హరాస్ చేస్తున్నారుగదా, రెండవది, గవర్నర్ ఎడ్రస్‌లో ఫలానా డిస్ట్రిక్ట్సు అనిలేదు. అన్ని డిస్ట్రిక్ట్సు అని అందులో వుంది. త్రూఔట్ ది స్టేట్ హరాస్‌మెంట్ జరుగుతూనే వుంది.

10-50 a.m శ్రీ యన్. జనార్దనరెడ్డి :— సుందరయ్యగారు చెప్పారు. ఏప్రెలు నెలాఖరు వరకు ఎక్స్టెండ్ చేసినట్లు వైర్ ఆర్డర్లు వెళ్లాయా అంటే క్లారిఫై చేస్తూ వైర్ ఆర్డర్లు వెళ్లాయి. ఆంధ్రప్రదేశ్ కు అంతకు చెందుతుందా అంటే డాక్యుమెంట్ విషయంలో కొంత కన్‌ఫ్యూజన్ ఉండడం వల్ల కొన్ని జిల్లాల విషయంలో తేడా ఉంది. అచ్చన్న గారు మోసం, దగా అన్నారు. ఇందులో మోసం, దగా ఏమీ లేదు ఎక్కడా హరాస్‌మెంట్ జరగడం లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—హరాస్‌మెంట్ కేసులు చూపిస్తే ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ యమ్. వెంకయ్యనాయుడు —వైర్‌లెస్ మెసేజి వెళ్ళిన తరువాత ఎక్కడైనా హరాస్‌మెంట్ జరిగితే అక్కడ ఆఫీసర్లను, ఐఏఎస్ ఐనా ఎవరైనా, హాంగ్ చేస్తారా ? మాజీ శాసన సభ్యుని విషయంలోనే హరాస్‌మెంట్ జరిగిన తరువాత ఈ మాట ప్రయోజనం ఏమిటి ?

శ్రీ గౌతు లచ్చన్న .—ఇందులోనే ఉంది చూడండి—"The Government have decided that the kist season should be suitably extended upto 30-4-1979 by the Collectors at their discretion in consultation with all the Legislators and Members of Parliament in their districts. ఇది ఎక్కడైనా జరిగిందా ? ఎక్కడైనా జరిగినట్లు మంత్రిగారు చెప్పగలరా ? గవర్నరుగారిచేత ఇటువంటి పచ్చి అబద్ధాలు చెప్పించడం సభను అగౌరవ పరచడం కాదా ? ఏ కలెక్టరు కాని శాసన సభ్యునితో కాని పార్లమెంటు మెంబరుతో కాని ఈ విషయమై మాట్లాడాడా ? ఇష్టం వచ్చినట్లు శ్రీరంగ నీతులు చెప్పడానికి సిగ్గు ఉండవద్దా ?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:—లచ్చన్న గారు సరిగా అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. వారికి అర్థం కాలేదని మనవిచేస్తున్నాను. ఏమి మాట్లాడు తున్నారో ఆయనకు అర్థం కావడం లేదు నేను మనవిచేస్తున్నాను. ఇంగ్లీషు నేర్చుకోండి కొంచెం. ఇక్కడ సిగ్గుపడవలసింది ఏమీ లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—సిగ్గుపడి తీరాలి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— ఆయనకు అర్థం కాలేదని చెబుతున్నాను.

(అనేక మంది గౌరవ సభ్యులు ఇరువైపులా తమ స్థానాలలో నిలబడి మాట్లాడడం మొదలు పెట్టారు)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :— ప్రతిపక్ష నాయకులు చెప్పింది విత్‌డ్రా చేసుకుంటే మంచిది

శ్రీ పి. జనార్దన రెడ్డి :— మీకు అర్థమైనదేమిటో మాకు చెప్పండి.

Mr. Deputy Speaker :—This is in regard to Devarakonda taluk. On that I am giving you ample opportunity

శ్రీ గౌతు లచ్చన్న :— తమరు చెప్పింది నిజమే. ఒక పాయింటు వచ్చినప్పుడు దానిని ఆన్సర్ చేయాలి కదా ? Minister himself entered into a general policy. Then the Members have a right to ask for clarification. ఒక ప్రశ్న మీద మాటలు చెబితే వెంటనే క్లారిఫికేషను అడుగవద్దా ?

Mr Deputy Speaker : He can certainly clarify.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— రామశర్మ గారి ఇంటిపైన శిస్తు వసూళ్లు కొరకు దౌర్జన్యం జరిగింది అనే దానిపై మంత్రిగారు సమాధానం చెప్పారు. దేవరకొండ తాలూకా కేనా ఇతర తాలూకాలకు కూడానా అంటే తెలంగాణా ప్రాంతానికి జనవరి నెలాఖరు వరకే అన్నారు. సుందరయ్య గారు చెప్పిన తరువాత ఒక్కొక్క చోట ఒక మాదిరి ఉంది అన్నారు. అప్పుడు గవర్నరు గారి ప్రసంగం విషయం వచ్చింది. తెలంగాణా ప్రాంతంలోను ఆంధ్ర ప్రాంతంలోను ఆయా జిల్లాల శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులతో సంప్రదించి రైతులకు అనువైన సమయం నిర్ణయించి ఏప్రిలు నెలాఖరు వరకు వాయిదా వేస్తున్నాం అన్నారు. కలెక్టర్లు శాసన సభ్యులతో సంప్రదించి నిర్ణయం తీసుకునేట్లు అంతవరకు జప్తులు, జబరదస్తీలు చేయకుండా ఉండేట్లు మంత్రిగారు వైర్‌లెస్ ద్వారా ఆర్డర్లు పంపిస్తారా ? అదే విషయం అడుగుతున్నాను.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :— క్లారిఫై చేస్తూ వైర్‌లెస్ మెసేజి ఇచ్చాం. రెండు నెలలు ఎక్స్‌టెన్షన్ అవసరం లేదని అన్నప్పుడు శాసన సభ్యులతో డిస్కస్ చేయాలి అన్నాం.

(అనేక మంది ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో నిలబడ్డారు. నన్ను చెప్పనివ్వండి. (అనేక మంది మాట్లాడుతుండగా) పెద్దగా అరచినంత మాత్రంచేత జవాబు వేరుగా ఉండదు. రైతులకు అనుకూలమైన విషయాలు తీసుకుని ఈ లోపల జప్తులు చేయవద్దని వైర్‌లెస్ ఆర్డర్లు.

శ్రీ గౌతు లచ్చన్న :— చేసిన వాటికి ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—వైర్‌లెస్ ఆర్డర్లు ఇచ్చిన తరువాత ఎక్కడైనా జరిగితే నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ గౌతు లచ్చన్న :—చర్చకు మాకు అవకాశం ఇవ్వండి. మేము రుజువు చేస్తాం

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాను.

Mr. Deputy Speaker :—I cannot allow further discussion on this. Minister has made it clear that orders have been issued already. What more do you want?

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—మేము అడిగిన దానికి స్పష్టంగా చెప్పిన తరువాతనే కదా డిస్కషన్ ఆపుచేయాలి—

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—వైర్‌లెస్ మెసేజి ఎప్పుడు ఇచ్చారో చెప్పమనండి

Sri N. Janardhan Reddy:—I don't have any information over that.

Mr. Deputy Speaker:—He has already said. Already instructions have been issued to Collectors.

Sri S. Jaipal Reddy:—Point of order. Governor's Address was delivered on 7th. In the Governor's Address they pointed the Government have decided that the kist season should be extended upto 30-4-79. It should mean that wireless message had been issued much earlier to that and then only the Governor could tell us on 7th that the Government have decided that the kist season should be suitably extended upto 30-4-79. In the instant case at Deverkonda the house of Sri Rama Sarma was raided on 3rd. When did the wireless message go? Here is a specific thing. It is for the Government to enquire and take action if it is earnest in its bonafides.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—మాకు ఇప్పటికైనా ఏ తారీఖున వైర్‌లెస్ మెసేజి ఇచ్చారో చెబితే ఆ తారీఖు తరువాత జరిగిన జప్తులు ఏవైనా ఉంటే వారి దృష్టికి తేవడానికి మాకు వీలుంటుంది.

Mr. Deputy Speaker:—I don't know whether he remembers the exact date and reference. How do you expect the Minister to remember? He is sure that orders have been issued.

Sri Ch. Rajeswara Rao:—He has a sharp memory.

Sri S. Jaipal Reddy:—We will bring specific issues to his notice

(Interruptions)

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— ఏ తేదీన మెసేజ్ యిచ్చారో చెప్పమనండి. 11-00 a. m.

శ్రీ సి హెచ్ విఠల రెడ్డి — మెసేజ్ పంపించామని చెప్పారు కదా. ఏ తేదీయో చెప్పమనండి

శ్రీ గౌతు లచ్చన్న — వైర్‌లెస్ మెసేజ్ యిచ్చామని మంత్రిగారు అన్నారు. ఏ తేదీయో జ్ఞాపకం లేకుండా ఇక్కడ చెప్పారని మీరు చెబుతారా?

Mr. Deputy Speker.— He said that already wireless messages have been given, I cannot make the Minister to reply

శ్రీ గౌతు లచ్చన్న:— వైర్‌లెస్ మెసేజ్ యిచ్చామని అన్నారు. ఏ తేదీన యిచ్చారో జ్ఞాపకము లేదని చెప్పమనండి.

Mr Deputy Speaker— Offhand how can he say the date and time ?

శ్రీ సి హెచ్. విఠల రెడ్డి:— మెసేజ్ యిచ్చిన తరువాత ఏదైనా లీక్ చేసివున్నట్లయితే వారిపైన చర్య తీసుకొంటాను అన్నారు. అందువల్ల తేదీ చెబితే మంత్రిగారికే ఉపయోగపడుతుంది. ఏ డేట్‌న మెసేజ్ యిచ్చారో మాకు తెలిస్తే కేసు వారి దృష్టికి తీసుకురావడానికి అవకాశము కలుగుతుంది.

శ్రీ యన్. జనార్ధన రెడ్డి:— డేట్ చెప్పడానికి నేను నిరాకరించలేదు. నా దగ్గర యిప్పుడు లేదు. జి ఓ. యిష్యూ చేస్తే ఎప్పుడు చేసినది జ్ఞాపకం వుంటుందా? చెప్పకూడదని ఇందులో దాచిపెట్టేది ఏమీ లేదు.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు — రేపు ఆ జీ. ఓ ను టేబుల్ మీద పెట్టించండి.

Mr. Deputy Speaker — Tomorrow you can furnish the information We will go to the next item. He said he will place the reference tomorrow.

Sri S. Jaipal Reddy — Then the entire matter should be postponed

Mr Deputy Speaker.— He will place on the Table the information required and you are going to discuss it On 329 Mr Rajeswara Rao has given a notice. I have permitted him keeping in view the magnitude and intensity of the problem I cannot allow anybody further to speak on it.

re. 2) The provision by the Government of support price of Rs. 125/- per tonne of Sugarcane to the sugarcane growers in the State.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— అధ్యక్షా, మన రాష్ట్రములో చెరకు రైతుల పరిస్థితి గురించి పట్టించుకునే నాధుడు కాని, బాధ్యత కల్గిన ప్రభుత్వం

కాని లేదనే అభిప్రాయం చెరుకు రైతులకు కల్గడం తప్పు కాదని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత 4, 5 సంవత్సరాలుగా భూమి శిస్తును రెట్టింపు చేశారు. చెరుకు వేస్తే నీటి తీరువా 4 రెట్లు పెరిగింది డీజిల్ అయిల్ ధర పెరిగింది. దాని మూలంగా రైతు చెరుకు సరఫరా చేసే ఖర్చు పెరుగుతుంది. వ్యవసాయపు పనులకు ఖర్చు పెరిగింది. కూలీల భత్యాలు పెరిగాయి. 8.5 రికవరి దగ్గర రు. 85/ల రేటు వున్న దానిని పెంచాలనే అభ్యర్థన దేశము మొత్తము మీద చెరుకు రైతుల సంఘాల తరఫున ఎప్పటినుంచో చేస్తూ రావడం జరిగింది. లోగడ అధికారములో వున్న ప్రభుత్వం రైతుల గోడును పెడచెవినపెట్టి ఒక్క రూపాయి కూడ పెంచకుండా వుండిరి అప్పటిలో దేశము మొత్తముమీద ద్వంద్వ విధానము పెట్టి ఈ రాష్ట్రములో లెవీ పంచదార రు 140/లు యిచ్చి, బీహారు, ఉత్తరప్రదేశ్ లలో రు 380/లు యిచ్చి ఇక్కడున్న చెరుకు రైతుకు చాల చెరుపు చేసినది. ఇప్పుడున్న కేంద్రప్రభుత్వం దేశములో పంచదార తగినంత వుందని, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కంట్రోల్ ని ఎత్తివేశారు. ఉత్తరాది రాష్ట్రాల, దక్షిణాది రాష్ట్రాల మధ్య వున్న వివక్షతను తొలగించారు. చెరుకు కనీస ధర 8.5 రికవరీ దగ్గర రు 85/ల నుంచి రు. 110/లకు పెంచారు. అయితే మన రాష్ట్రములో గత సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలు రావడము, రికవరీ పోర్షన్ బాగా లేక 103, 105, 110 రూపాయలు వచ్చే పరిస్థితులు వున్నవి. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రాలలో అక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు రైతుల కోర్కెలను దృష్టిలో పెట్టుకుని రు. 125/లు మద్దతు ధర ప్రకటించినది కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన కనీసధర రికవరీగా వచ్చేది ఈ రెండింటిని కలిపి రు. 125/ల నుంచి తీసివేస్తే ఏదైతే యివ్వ వలసి వస్తుందో అది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చెరుకు రైతులకు యిచ్చే ఏర్పాటు బాధ్యతను ఆ ప్రభుత్వాలు తీసుకొన్నాయి ఉత్తరప్రదేశ్ లో పశ్చిమ భాగములో రు. 125/లు, ఈస్టరన్ భాగములో రు 135/లు నిర్ణయించారు 8 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. మన రాష్ట్రములో చెరుకు సీజన్ నవంబరు 15 న ప్రారంభమై రెండు నెలలైనది సీజను మధ్యలో వున్నాము. చెరుకు రైతులు ఎంతో శ్రమకు, ఖర్చుకు లోనయి పండించిన పంటకు ఎంత మద్దతు ధర వస్తుంది ? కనీస రేటు ప్రాప్తా ? లేక ఇతర రాష్ట్రాలలో వున్న రు. 125/లు వచ్చే పరిస్థితి వుందా లేదా అనేది ఇవ్వాల్టికి తేలని పరిస్థితి ఉంది. మా ఉయ్యూరు ఫ్యాక్టరీలో రు. 103/లు యిస్తున్నారు. కొన్ని ఫ్యాక్టరీలలో రు. 100/లు కూడ యివ్వడం లేదు. దీనిగురించి మన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఆలోచించినదో లేదో తెలియదు మద్దతు ధర నిర్ణయించారో లేదో తెలియదు. కనుక వెంటనే మన రాష్ట్రములో కూడ పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రాల మాదిరి రు. 125/లు నిర్ణయించి చెల్లిస్తామ చెప్పి రైతులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.బి. నర్సప్ప :— గౌరవసభ్యులు చెప్పినట్లు 1977-78లో అడ్వాన్సుగా రు 10/లు యిస్తూ ట్రాన్సుపోర్టు ఛార్జెస్ క్రింద రు. 10 లు మించకుండా యివ్వడం జరిగింది కాని ఆగస్టు 1978 న భారత ప్రభుత్వం చక్కెరపై డికంట్రోల్ చేసిన తరువాత చెరుకు రైతుల సమస్య సమస్యగానే వున్నాయి వాస్తవమే. చెరుకు రైతులకు గిట్టడం లేదు. అన్యాయం జరుగుతున్నది. మాకు కూడ ఆదేశము యివ్వబడింది చక్కెర డీకంట్రోల్ అయిన తరువాత 8.5 రికవరీ దగ్గర కనీస ధర రు. 100లుగా భారత ప్రభుత్వం వారు ఫిక్సు అప్ చేశారు. దానికి మేము కూడ కట్టుబడి వున్నాము. కాని కొన్ని రాష్ట్రాలలో ఇప్పుడు 11-10 a.m.
గౌరవ సభ్యులు చెప్పినట్లు 120,180 రూపాయలు ఇవ్వటానికి సిద్ధంగా వున్నాయి. మేము వివరాలు సేకరిస్తున్నాము, వారు కూడా స్టేటుమెంటు యిచ్చారు కాని ఇంకా అమలు చేయలేదు. అది ఆయా స్టేట్సు బట్టి ఆధారపడి వుంది. రాష్ట్ర ప్రభుత్వాలు వంద రూపాయల కంటే ఎక్కువ ఇవ్వకూడదని ఆదేశాలు ఇచ్చారు. అది కేంద్రప్రభుత్వ ఆలోచనలో వుంది. ఎక్కువ గిట్టుబాటు ధర రైతులకు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నారు. కాని ఇందుకు ఆర్థికంగా కొన్ని చిక్కులు వున్నాయి. సకాలంలో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలను కొంటున్నాము. ఇందుకు కొంత టైమ్ పడుతుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— కేంద్రప్రభుత్వం వంద రూపాయలు నిర్ణయించింది అంతకుమించి ఇవ్వకూడదని కేంద్రం ఉత్తర్వు ఇచ్చినట్లుగా మంత్రిగారు తెలిపారు. డిసెంబర్ 20 వ తేదీన హరియానా, యు. పి. రాష్ట్రాలు మినిమం సపోర్టింగ్ ప్రైస్ 125 రూపాయలు ఇస్తామన్నారు అని ఆ విధంగా ప్రెస్‌లో వార్త వచ్చింది. ఎక్కువ ఇవ్వదలచుకుంటే ఇవ్వవద్దు అని చెప్పే అధికారం కేంద్రానికి లేదు. మంత్రిగారు ఈ విషయం క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. బి. నరసప్ప :— మేము ఎక్కువ రేటు ఇవ్వాలనే ఆలోచిస్తున్నాము కాని ఆర్థిక పరిస్థితి అడ్డు వస్తున్నది, దానిని ఆలోచిస్తాము.

## ANNOUNCEMENT

re: (1) Joining of Sri P. Ammiraju, MLA in the Cong (I) Party

Mr. Deputy Speaker:—I am to announce to the House that I have received a letter from Sri P. Ammiraju, MLA, informing that he has joined the Congress Party (I). I have also received a letter from the Leader, Congress Legislature Party (I) informing that the above said member has been admitted into the Congress Party (I)

re (2) Seeking leave of the House to give evidence before the House Committee (Council)

Mr Deputy Speaker —I am to announce to the House that I have received the following letter dated 26-12-1978 from Sri M V. Krishna Rao, MLA

"Sir,

I am to inform you that I want to give evidence before the Committee of the House of the Legislative Council on Board of Intermediate Education

I am to request you to permit me to give evidence before the House Committee after taking permission of the House

Yours faithfully,
Sd/- M. V Krishna Rao

I am, therefore, referring the matter to the Committee of Privileges for examination and report to the House.

re (3) Time fixed for the Receipt of amendments to the Bills

Mr Deputy Speaker —I am to announce to the House that amendments to the following three Bills will be received upto 3-00 p-m on Wednesday the 14th February, 1979.

1 The Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Bill, 1978

2. The Andhra Pradesh Tenants and Ryots Protection Bill, 1979.

3 The Andhra Pradesh Tenancy Laws (Amendment) Bill, 1979.

## BUSINESS OF THE HOUSE

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ —అధ్యక్షా, నేను స్పీకరుగారికి ఉత్తరం వ్రాాను 13 వ తేది ఫిబ్రవరి నాడు సరోజనీనాయుడు గారి సెంటినరి సెలబ్రేషన్స్ ప్రారంభించుకుంటున్నాము. ఆమె గొప్పతనం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. మహిళాలోకానికి గొప్ప నాయకురాలు. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీర వనిత. ఆమెను జ్ఞాపకం చేసుకుంటూ మనం ఈ సభలో నివాళులు అర్పిస్తే బాగుంటుందని నేను స్పీకర్ గారికి వ్రాసి పంపినప్పుడు వారు తలూపుతూ అంగీకరించారు. ఈరోజు మనం నివాళులర్పిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Mr Deputy Speaker —Why not we take it up on one day? We will place it before the House and take it up at proper time.

## PAPERS LAID ON THE TABLE

### ANNUAL REPORT OF THE M/s PRAGA TOOLS LIMITED FOR THE YEAR 1977-78.

Sri N Amarnath Reddy .-Sir, with your permission on behalf of the Chief Minister, I lay on the Table a copy of the Annual Report

of the M/s Praga Tools Limited for the year 1977-78 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619 (A) (2) of the Companies Act, 1956

NOTIFICATION ISSUED IN THE G. O Ms No. 746, I AND C Dt 26-9-78

Sri P. V. Chowdary .—Sir, with your permission, on behalf of the Minister for Commerce, Export promotion and Sugar Industries and Small Industries, I lay on the Table a copy of the notification issued in the G O Ms; No 746, Industries and Commerce, dated 26-9-1978, as required under section 6 of Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971

Mr. Deputy Speaker:—Papers laid

## DISCUSSION ON MOTION ON ADDRESS BY THE GOVERNOR

Sri G. Latchanna —Sir, I beg to move

Add to the following at the end

"But regret for violation of the Chief Minister's open statement assuring the abolition of land Revenue to be collected from the small farmers havimg 2 1/2 acres wet land and also for having collection drive by all coercive methods since from the month of November, 1978 against the assurances"

Sri Bhattam Sreerama Murthy —Sir, I beg to move

Add the following at the end

శాంతి భద్రతలు మృగ్యమై లంచగొండితనం విశృంఖల విహారం చేస్తూ, నిరుద్యోగ రాక్షసి విలయతాండవం చేయగా, ధరవరలు లేక, బ్రతుకుతెరువు లేక రైతాంగం, నిరుపేద ప్రజానీకం తల్లడిల్లు తరుణంలో ఈ సభవారు తీవ్ర అసంతృప్తిని, ఆందోళనను ప్రకటిస్తున్నారు.

Sri M. Omkar .—Sir, I beg to move

Add the following at the end.

"But to regret to note that the address is silent on the following burning problems of the people and the state .

(1) Distress sales of Paddy and non availability of remunertive prices for agricultural production.

(2) Coercive collections of all taxes, assessments loans and arrears at a time by resorting to illegal attachment of all articles and properties.

(3) Complete failure in implementation Land Ceiling Act.

(4) Not providing House sites and finances to construction of houses for homeless poor in general and Harijans, Girijans in particular.

(5) Failure in the assignment of Government lands and eviction of rich and landlords there from, and failure in implementation of the minimum wages Act

(6) Rapid deterioration of law and order situation

(7) Failure in solving the unemployment; and the problems of workcharged, contingency and N M R Workers and non adoption of proper wage scales to N. G. O's and Teachers

(8) Postponement of pay commission report.

(9) Failure in making the primary education universal

(10) Undue facilities to the private Bus owners

(11) Failure in the field of irrigation

(12) Rapid expansion of corruption from top to bottom

(13) Handing over the Barite and Lime Stone Mines to Private Contractors.

(14) Protection of T.U. Rights and payment of need based minimum wages bonus and D A. to compensate the price increase.

(15) Holding of seperate elections to Samithi President, Municipal Chairman and not holding the elections to Gram Panchayats and Municipalities etc, simultaneously and also refusing party tickets to Gram Panchayats,

(16) Not holding elections to Co-operatives, and

(17) The celebrations of Sashtipurthi and Thulabharams"

Sri M Venkaiah Naidu.—Sir, I beg to move

Add the following at the end

"Regrets to note that the address did not mention the wholesale misuse of official machinery for the Chief Ministers Shastipurthi Celebrations"

Add the following at the end.

Regrets to note that the address did not mention about extending Nagarjunasagar Right Canal upto Udayagiri in Nellore as per the Khosla Committee Report".

Add the following at the end.

'Regrets to note that the address did not mention about the Intergated Somasila Project in Nellore District."

Add the following at the end

"Regrets to note that the address failed to mention the break of Law and Order in the State "

Add the following at the end.

"Regrets to note that the address failed to mention about giving representation to students in various varsity bodies by conducting election to the University bodies in the State."

Add the following at the end.

"Regrets to note that the address did not mention about the introduction of comprehensive Eduction Bill."

Add the following at the end

"Regrets to note that no mention is made about the exemption of Land Revenue upto 5 acres of wet land and 10 acres of dry land."

Sri B Machander Rao —Sir, I beg to move

Add the following at the end

"(1) Nothing has been mentioned about the preventive steps for control of floods and drought etc,

(2) No mention is made about sick units in small scale and medium scale set up started by the young enterpreneurs.

(3) No mention is made about the civil rights andearly removal of untouchability to protect the atrocity committed on Harijans."

Mr. Deputy Speaker .—Amendment moved

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — అధ్యక్షా, నేను గవర్నరుగారి ప్రసంగం మీద మాట్లాడుతున్నాను. ముందు ప్రశ్న అసలు గవర్నరుగారి ప్రసంగం జరిగిందా లేదా అన్న ధర్మ సందేహాన్ని కొందరు గౌరవసభ్యులు లేవదీశారు. కలండను వాడు కలడో లేడో అన్నట్టుగా గవర్నరుగారి ప్రసంగం వున్నా లేకపోయినా వున్నట్లుగా భావించుకొని దానిపై ప్రసంగాలు చేయవలసిన సందర్భం కలిగింది గవర్నమెంటు ఎఫిషియన్సీకి మొట్టమొదట కనబడుతున్నది గవర్నరుగారు అయిదు నిమిషాలు ఈ సభకు ఆలస్యంగా రావడం ఇది అపూర్వమైనది. ఏ రాష్ట్ర శాసన సభ చరిత్రలోనూ ముందెన్నడూ కనీ వినీ ఎరుగని సంఘటన ఇది. దానికి కారణం నేను గవర్నరుగారిని అడగడంలేదు. గవర్నరు చేసే ప్రతి పనికీ బాధ్యత ప్రభుత్వానిది. ఆ మాత్రం ప్రాథమిక కర్తవ్యాన్ని నెరవేర్చలేని దుస్థితిలో వున్న ఈ ప్రభుత్వం యొక్క చర్యను విమర్శిస్తూ ఉపన్యాసాన్ని ప్రారంభించవలసి వస్తున్నది. అంతేకాదు ఇంతకుముందు చర్చలలో మరొక విషయం బయట పడింది. తెలుగులో ఒక విధంగా, ఇంగ్లీషులో మరొక విధంగా వుంది. పొరబాటు పడిందన్నారు. ఇంగ్లీషులో ఎక్స్‌టెండ్ అన్నాను తెలుగులో వాయిదా వేస్తున్నాం అన్నారు. వారికి వున్న అభిప్రాయం సరిగా చెప్పే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదు. గవర్నరు ప్రసంగించటానికి వస్తున్నప్పుడు సరిగా వచ్చేట్లు

గవర్నమెంటు చూడాలి. ఈనాడు రైతాంగాన్ని, మొత్తం రాష్ట్రాన్ని వేధిస్తున్న పెద్ద సమస్య గురించి కూడా వారు స్పష్టంగా తమ అభిప్రాయాన్ని చెప్పలేక
11-20. a.m. పోయారు. అందులోను రకతున్సు. ఒకవేళ పొరపాటు పడితే Why should not they come forward? Did they do it? Should they take the clarification of the Minister here? కనీసం అమెండుమెంటు ప్రవేశపెట్టాలనే జ్ఞానం ప్రభుత్వానికి వుండాలా అక్కర లేదా అని అడుగుతున్నాను. ఇంత అసమర్థ ప్రభుత్వాన్ని యింతవరకు ఎక్కడా చూడలేదు చాలా పొరపాటు చాలా విచారకరమైనటువంటి విషయం యిది. ఆక పొరపాటు పడినదాని గురించి ఒక మాట చెప్పాలి. ఇదివరకు గవర్నరుగారి ప్రసంగములో ఒకటి జరిగింది శాసనసభ కొత్తగా ఏర్పడిన తరువాత శారదా ముఖర్జిగారి ప్రసంగములో వారు చెప్పిన దానిని నేను కోట్ చేస్తున్నాను. The Government are intending to devise the scheme of payment of allowance and stipend fos a temporary period in order that we are able to tideover that difficulties. బేక్ వర్డుక్లాస్ వారికి షెడ్యూల్డు క్లాస్ వారికి స్టయిఫండ్సు యివ్వడానికి ప్రభుత్వం ఒక స్కీము డివైస్ చేసిందని గవర్నరుగారి ప్రసంగములోని నాలుగవ పేజీలో వుంది. ఈ మధ్యన—ఎప్పుడో కాదు - జనవరి పదియవ తేదీనాడు ముఖ్యమంత్రిగారు ఆంధ్ర ప్రభకు యింటర్ వ్యూ ఇస్తూ ఒక మాట చెప్పారు. కేరళ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలవలె నిరుద్యోగ భృతి ఇచ్చినంత మాత్రాన నిరుద్యోగి సమస్య పరిష్కారం కాదని ముఖ్యమంత్రి డాక్టరు యం చెన్నారెడ్డి అన్నారు. తప్పు లేదు. అది మారినటునంటి అభిప్రాయం కావచ్చు నిజానికి యిటునంటి ప్రతిపాదన లోగడ రాష్ట్ర మంత్రిమండలిలో పరిశీలనకు వచ్చిందని, యిందువల్ల సమస్య మరింత జటిలం అవుతుందని తానే యీ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నానని ఆంధ్ర ప్రభకు యిచ్చిన యింటర్ వ్యూలో ఆయన అన్నారు. కెబినెటు ముందుకు వస్తే ఆ విధంగా ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తే గవర్నరు అడ్రసులో ఎలా వచ్చింది? గవర్నరుగారి అడ్రసులోకి వచ్చిన తరువాత జరిగినటువంటి అంశమా లేకపోతే ముందు వున్నటువంటి అంశమా? ఎందుకు మనవి చేస్తున్నా నంటె గవర్నరు అడ్రసుతో ప్లే చేస్తున్నారు. చాలా లూజ్ గా తీసుకుంటున్నారు ఏమీ సీరియస్ గా తీసుకోవడం లేదు. మేము కూడ సీరియస్ గా తీసుకోవడం లేదనుకోండి. ఇటువంటి గవర్నరు ప్రసంగం యిటుపైన విరమించడం మంచిది. శిఖండిని మధ్యన పెట్టి యుద్ధం చేసినట్లుగా అతనిని అడ్డం పెట్టి చేయడం ఎందుకు? రమ్మనండి ముఖ్యమంత్రిగారిని. కాగితం పెట్టమనండి, సమాధానం చెబుతాము మాకు తోచింది. ఎదురుగుండా ఆయన ఉంటారు. గవర్నరును అడ్డం పెట్టి లేనిపోనివి చెప్పి అర్థం లేనటువంటివి చెప్పి అనర్థాలకు దారి తీసే విధంగా వుండే ప్రభుత్వ చర్యలపట్ల విచారపడుతున్నాను. దానిని విమర్శిస్తున్నాను.

ఇక చాలా ముఖ్యమైనటువంటి క్లారిఫికేషనును రెవిన్యూ మంత్రిగారు యిచ్చారు. ఆయన లేరు. దాని గురించి ఎక్కువ మాట్లాడను. ములో మాట్లాడుతాను. మొత్తానికి ప్రభుత్వం ఒకటి ఇంకొక సందర్భ ఆలోచన చేయాలి. ల్యాండు రెవిన్యూ కలతున్సు గురించి చాలా

మంది ప్పారు. ఎంతో ఉదారంగా యిచ్చామన్నారు. పోస్ట్‌పోన్ అనండి, ఎక్స్‌టెండ్ అనండి, మాట గురించి కాదు.
The Government have decided that the kist season should be suitably extended upto 30-4-1979 by the Collectors at their discretion. అంటే సాధారణంగా ఎక్స్‌టెండు అన్నా, పోస్ట్‌పోన్ అన్న అర్థం అయింది. ఎవరు చేస్తారు? ప్రభుత్వం చేస్తుందా? ఎక్స్‌టెండెడ్ బై ది కలక్టర్స్-యీ ప్రభుత్వ చేసేది కాదు ఎట్ దెర్ డిస్క్రిషన్—వారికి చిత్తం వస్తే, వారి యిష్టం వస్తే, నాలిక గీచుకోడానికా యీ ప్రభుత్వం ఎందుకు వుంది? కలక్టర్లు ఆడించినట్లు ఆడుతారా? కుక్క తోకను కదిలిస్తుందా॥ తోక కుక్కను కదిలిస్తుందా? ప్రభుత్వం వుత్తర్వులు యిచ్చారన్నారు కలక్టర్ల చిత్తం మమ్ములను కన్సల్ట్ చేయమన్నారు.

In consultation with all the Legislators and Members of Parliament in their district అన్నారు. మమ్ములను కన్సల్ట్ చేయలేదు. మీరు యివ్వదలచుకుంటే వుత్తర్వులు యివ్వండి. వాయిదా వేయండి, పోస్ట్‌పోన్ చేయండి, ఎక్స్‌టెండు చేయండి మీరు యివ్వదలచుకోకపోతే మాని వేయండి. కలక్టర్ల చేతిలో పెట్టాము, వారి డిస్క్రిషన్‌కు వదిలిపెట్టాము వారిదయ వుంటే చేస్తారనే మాట గవర్నరుగారి అడ్రసులో పెట్టి ప్రభుత్వం అవహేళనకు గురి అవుతున్నదని చెబుతున్నాను. ఇంత వరకు శారదాముఖర్జి గారి ఎడ్రసు గురించి చెప్పాను. అనెంప్లాయిమెంటు రిలీఫ్ గురించి చెప్పారు, అమలు చేయలేదు శిస్తుల ఎగ్జంప్షన్ అమలు చేయలేదు. అర్బన్ సీలింగు విషయం చూస్తే, అదికూడ అమలు చేయడంలేదు. ఎడ్యుకేషను డిపార్టుమెంటులో మార్పులు తీసుకొని వస్తామన్నారు.

In the matter of education, it is necessary to review primary education removing the existing weaknesess and strengthen the same ఏమి మార్పు తీసుకురాలేదు. యూనివర్శిటి చట్టము తీసుకువస్తామన్నారు. చేయడంలేదు గవర్నరుగారి అడ్రసులో చెప్పినటువంటి ఒక్కటికూడ అమలు చేయలేని ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశములో ఏదైనా వుందా అంటే యీ ప్రభుత్వం ఒక్కటే, యీ కీర్తి వారికే దక్కుతుంది. ఒక్కటి కూడ అమలు చేయనటువంటి పరిస్థితి ఉంది చాలా దారుణమైనటువంటి పరిస్థితి శిస్తులకు సంబంధించిన మేరకు రెండున్నర ఎకరాలలోపు వల్లానికి 5 ఎకరాల మెట్టకు ల్యాండు రెవిన్యూ రదు చేస్తున్నామని చెప్పారు. ఇందులో చాలా స్పష్టంగా వుంది. My Government has decided to give exemption from payment of land revenue on dry land upto 5 acres on wet land upto 2½ acres అని చెప్పిన తరువాత ల్యాండు రెవిన్యూరద్దు అయిందని అనుకున్నాం. మీరు అనాడు చెప్పింది సెస్సులు పోలేదని. అవికూడ తీసివేస్తే బాగుంటుందని మేము అన్నాం మీరు విన్నారోవినలేదో మీ యిష్టం, మాకు అభ్యంతరందులే. సెస్సులు వుంటాయని ల్యాండు రెవిన్యూ తీశామని చెప్పారు. ఇవాళ ఏమి చెప్పారు,

చెప్పడం కొరకు ల్యాండు రెవిన్యూ తీశాము అన్నప్పటికీ నీటి తీరువా వుంటుంది గాబట్టి నూటికి 20 వంతులు పోతుంది, 80 వంతులు చెల్లించాలని క్లారిఫికేషను యిచ్చి గ్రామాలలో రైతాంగము మీదపడి డబ్బు వసూలుచేస్తూ, యిదే మేము అనుకున్న వుద్దేశము అనిచెబితే ఏమిటి న్యాయం? మీకు యిష్టంలేకపోతే చెప్పడం మానివేయండి మిమ్ములను సిర్బంధం చేశామా? చేస్తే వింటారా? మీరుచెప్పేది ఒకటి, చేసేది ఒకటి, చెప్పింది చేయలేరు, చేసింది చెప్పలేరు. ఈ పరిస్థితి బాగా లేదని మనవి చేస్తున్నాను ల్యాండు రెవిన్యూకు సంబంధించినమేరకు ఎగ్జంప్షన్ యిచ్చామని ప్రభుత్వం ప్రకటించిన తరువాత చిన్నకారు సన్నకారు రైతాంగము నుండి గోళ్లూడగొట్టి ముక్కుపిండి బలవంతంగా గ్రామ గ్రామాలలో-పన్నుల
11-?0 a-m- మినాహాయింపు చేశామనే భూములనుండే ఖచ్చితముగా వసూలు చేస్తున్నారు.

కారణం ఏమిటి చెప్పండి, ఏమిటి అన్యాయం చెప్పండి, మీరు ఇవ్వ దలచుకోపోతే మానేయండి మీరు ఇస్తామని చెప్పిన తరువాత అక్కడ ఎందుకు అమలు జరుగదు? అమలు జరుపకపోతే మీరు ఎందుకు చెబుతున్నారు? రైతు దగ్గర మీకు లాండు రెవిన్యూ వసూలు చేసే హక్కు ఉంది. అసలు లాండు రెవిన్యూ మినహాయింపు ఇచ్చామని అన్నారు. అసలు చెల్లించవలసిన అవసరం లేదు. చెల్లించవలసిన అవసరం లేనటువంటి డబ్బుకోసం ఎలాగ త్వరపడు తున్నారు. మీరు దొంగలు మీరు వసూలు చేయడానికి అవకాశం లేదు. అటువంటిచోట మీరు వసూలు చేస్తారా? మాకు దయఉంచి అవకాశం ఇస్తే మేము రుజువు చేస్తాము రశీదులు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసారు. ఇలాగ ఎక్కడైనా జరిగితే మేము వారి డబ్బు ఎడ్జెస్టు చేస్తాము అనే మాట అన్నారు. అది జరిగిందని ఒప్పుకున్నట్లే కదా? వారు మాట అంటే జి. ఒ. కదా, జి. ఒ. ఎందుకు అమలు జరగడంలేదు?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:— ఎక్కడైనా కలెక్టు చేసి ఉంటే వాపస్ చేయిస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసిన తరువాత మీరు దానిని గురించి చెప్పడం అంత బాగుండలేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— వసూలు చేసారని మీరు ఒప్పుకున్నట్లే కదా? మీరు చేసిన పని ఏమిటి? అలాగ వసూలు చేసిన అధికారులు ఎంత మంది ఉన్నారు, ఎందుకు వసూలు చేసారు, వాళ్ళమీద మీరు ఏమి చర్య తీసు కున్నారు, రేపు ఏమి చర్య తీసుకోబోతున్నారు? ఎంత మొత్తం వసూలు చేసారో మీరు ప్రకటిస్తారా? అది వారికి తిరిగి వాపస్ చేసినట్లు రికార్డు రూపంలో చూపిస్తారా? లేకపోతే దీనిని గ్రామాధికారులు మింగుతారు. ఈ విషయాలన్నీ నాకన్నా తమకు బాగా తెలుసు. ఈ రకంగా వ్యవహారం వెళ్ళిపోతున్నది

లాండు రిఫారమ్సు గురించి ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. మీరు మొట్ట మొదట రోజులలో పదవిలోకి వచ్చిన మరుక్షణం ఒక విషయం

చెప్పారు పదవిలోకి అప్పుడే వచ్చారు కనుక ఆదర్శంగా చెప్పారు. లాండు రిఫారమ్స్‌కు ఒక టైం బౌండు ప్రోగ్రాం పెట్టుకుంటామని అన్నారు. టైం బౌండు ప్రోగ్రాం పెడితే ఏదో అవుతుందని మనం అనుకున్నాము. గవర్నరు గారి ప్రసంగంలో చెప్పిన మాటను మళ్లీ మార్చిలో ఫైనాన్సు మినిష్టరుగారు చెప్పారు ఫైనాన్సు మినిష్టరుగారు మార్చిలో చేసిన ఉపన్యాసంలో ఒక నిర్ణీత కాల వ్యవధిగల కార్యక్రమంగా దీనిని అమలు పరుస్తాను అన్నారు. మార్చి నెల కనుక మాట మారలేదు ఒక నిర్ణీతకాలం అన్నారు. మళ్ళీ ఆగష్టులో రెగ్యులర్ బడ్జటు పెట్టారు అప్పుడు లాండు రిఫారమ్సు గురించి ఏమన్నారంటే నిర్ణీతకాలంలో ఈ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం చాలా పట్టుదలతో ఉందని అన్నారు. ఎందుకు మనవిచేస్తున్నారంటే నిమిష నిమిషానికి క్షణక్షణానికి నీరు కారిపోతున్నది; దిగజారిపోతున్నది ఒక సిద్ధాంతంగా నిలిచింది లేదు అది మనవి చేయడానికి ఇది చెప్పాను అప్పటికీ ఇప్పటికీ ఏమైనా జరిగిందా అంటే కొంత జరిగింది. ఆగష్టులో బడ్జెటు ప్రవేశపెట్టేప్పుడు అదనంగా అప్పీల్సుకు ట్రిబ్యునల్సు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆనాడు వారు ఇది ప్రకటించారు. ఇప్పుడేమి చేసారంటే - The Government have reconstituted those Appellate Tribunals అప్పుడు ట్రిబ్యునల్సు పెట్టారు, ఇప్పుడు రీకాన్‌స్టిట్యూట్ చేసారు వీరు చేసిన పని ఇది శ్రీ లచ్చన్న గారు మాట్లాడుతూ సిగ్గుచేటు అంటే వారికి కోపం వచ్చింది. నేను ఒక వ్యక్తిని అంటే కోపం వస్తుంది. నేను ఒక పరిస్థితిమీద అంటున్నాను మనం అంగీకరించినటువంటి ఒక ఆదర్శం ఇది. ఈ రకంగా దీనిని నీళ్లు కారిస్తే, నా వెడితే, నత్తనడకన నత్తనత్తగా, మత్తుమత్తుగా ఈ ప్రభుత్వం ఈ బద్ధకం వదలనటువంటి పద్ధతిలో నడుచుకుంటూ, ప్రాకుతూ వెళుతూ ఉంటే వేరే రైతాంగం ఏరకంగా ఈ ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకోవాలని అడిగితే తప్పా ? మొన్న ఈ సభాపులో టేబిలుమీద ఒక కాగితం పెట్టారు. అ దులో లాండు రిఫారమ్సు మీద రిప్లయి ఇచ్చారు. 19,711 ఎకరాల నెట్ లాండు, 2,75,810 ఎకరాలు డ్రయిలాండు మిగిలింది. ఎక్కడైతే పెత్తందారీ వ్యవస్థ ఎక్కువగా ఉందో, ఎక్కడైతే ఎక్కువ లాండు ఉంటుందని అనుకున్నామో అక్కడినుంచి మిగిలిన భూమి లెక్కలు చూస్తే చాలా విచారకరంగా ఉంది. 1961 వ సంవత్సరం చట్టం ప్రకారంగా గుంటూరు జిల్లాలో సెంటు భూమి రాలేదు. కడప జిల్లాలో సెంటు భూమి రాలేదు. వరంగల్ జిల్లాలో సెంటు భూమి రాలేదు, కరీంనగర్ జిల్లాలో సెంటు భూమి రాలేదు - ఇలాగ ఉంది శ్రీకాకుళం జిల్లాలో మాత్రం ఎక్కువ వచ్చింది. కృష్ణా జిల్లానుంచి లేదు, గుంటూరునుంచి లేదు, తూర్పు గోదావరి జిల్లానుంచి లేదు. ఇచ్చుకున్నాము భూములు, అచ్చుకున్నాము మనం ముందుకు వెళ్ళడం లేదు రథం ఇటువంటి పరిస్థితులలో వ్యవహారం నడుస్తున్నదనే విషయాన్ని కొంచెము ఆవేదనతో మనవిచేసాను తప్పు ఏమీ లేదు. ఒక మంచిపని చేయండి. పేరు తెచ్చుకోండి శాశ్వతంగా మంచిపని జరిగిందనిపించుకోండి ఎవరు వద్దన్నారు. ఎవరు కాదని అంటారు. అర్బనులాండుగురించి నేను ముందేచెప్పాను

ఇదివరకటి గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీగారు ఆ రోజున చెప్పారని నేను మనవిచేసాను. ఏమిజరిగింది, ఇప్పుడు ఎక్కడ ఉంది 'Regarding Urban Ceiling members are aware that these is some confusion in the provisions of the Act in its interpretation and implementation. My Govt., if necessary, in Consultation with Govt. of India will evdeairvow to introduce the element of clarify and implement the same achive the objectives for which it was intended Hon'ble ఏమైనా జరిగిందా? ఏహో అబ్జెక్ట్స్ ఎచీవ్ అవుతున్నాయట మొత్తం ఎంత మందికి ఎగ్జంప్షన్సు ఇచ్చారు. ఎగ్జంప్షన్సు రహస్యంగా ఇవ్వడం జరుగుతున్నదని లోకం కోడై కూస్తున్నది, అపవాదు వచ్చిపడుతున్నది, కొంచెము ఆలోచించుకో వద్దా? అసెంబ్లీ ముందు ఆ అంకెలు పెడతారా? ఎ తమదికి ఎగ్జంప్షన్సు ఇచ్చారు, ఏ ఏ పరిస్థితులలో ఇచ్చారో మాకు తెలియజేస్తారా? ఇది దారుణంగా ఉందనే విషయాన్ని నేను చెప్పకతప్పదు విచారకరమైనటువంటి పరిస్థితిని మీ ముందు పెడుతున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో రెండింటి గురించి చెప్ప లేదు. 1. ప్రణాళిక గురించి ఏమీ చెప్పలేదు. 2. శాంతి భద్రతల గురించి ఏమీ చెప్పలేదు. శాంతిభద్రతలు బాగున్నాయని మాత్రం చెప్పారు. ఎందుకు ఆ ఒక్క మాట అన్నారంటే ఇంకొక మాట చెప్పడానికి లేదు కనుక, ఇన్ని మాటలలో చెబితే నిజం బయట పడుతుందనే భయం ధనమాన ప్రాణాలకు రక్షణ లేనటువంటి పరిస్థితి ఈనాడు ఉంది. దుస్థితి ఇది. ఇదివరకు, ముందెన్నడూ లేని పరిస్థితి ఈనాడు ఉంది. మనం ఎక్కడినుంచి ఎక్కడికి వచ్చాము, ఎంత దురవస్థ ఇది శిఖరాలమీద ఉన్న ఈ రాష్ట్రాన్ని అట్టడుక్కు తీసుకొని వచ్చారు, ఇంత కొద్ది కాలంలో ఈ పరిస్థితికి తీసుకొని వచ్చారు చాలా విచారిస్తున్నాను. అసెంబ్లీలో ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్సు దగ్గర శాసన సభ్యుడిని పొడిచారు, దొంగలు దొరకలేదు, ఏమిచేసారో తెలియదు, పట్టుకున్న నాధుడు లేడు, శాసనసభలో ఉన్న సభ్యునికి హైదరాబాదులో రక్షణ లేదు ఏమి చెప్పమంటారు?

11-40 a.m. శాంతిభద్రతలు? ఏమి పొగడమంటారు? ఎలా బాజా వాయించమంటారు? షష్టిపూర్తికాదు వాయిద్దాము అంటే. ఉన్న పరిస్థితి ఇది. ఒక రోజు ఒక సంఘటన జరిగింది అది తమ నోటీసుకు కూడా వచ్చే ఉంటుంది. ఇక్కడనే ఎం.ఎల్. ఏస్ క్వార్టర్సులో కొన్ని జూద గృహాలు ఉన్నాయట ఏమిటో, ఎన్నో? స్పీకరుగారు తమరు ఆ పేర్లు అన్నీ కూడా ఇక్కడ ఒక రోజు ఆ వివరాలు అన్నీ కూడా ఒక సారి ప్రకటిస్తే ఆంధ్ర ప్రజానీకము తెలుసుకోడానికి బాగుంటుంది కూడాను దీనికి కొంతమంది ఉన్నారు మధ్యలో. అక్కడ ఒక ఫయిల్వాన్ ఉన్నాడు ఆయనికి తెలియకుండా అందులోనికి ఏ వస్తువు రావడానికి వీలు లేదు. అనేకమైన పదార్థాలు వస్తూ ఉంటాయి అందులోకి అతను ఈ మధ్య ఊరిలో లేడు అతనికి తెలియకుండా ఏహో జరిగిపోతోంది. పోతోందని అనుమానం తనవాటా రాద తన కమీషన్ దొరకలేదు. ఆపరిస్థితి జరిగిపోతోంది. పట్టుకుంటే మాత్రం ఈ సెక్రటేరియట్ ఏమి చేస్తారు చెప్పండి? ఈ గది పట్టుకుంటే ఆ గదిలోకి వెళ్ళిపోతారు? గదులను మారుస్తూ ఉంటారు, అతడు తీవ్రంగా వచ్చేశాడు ఆ పాత గదిలోనికి. అక్కడ ఒక కుటుంబం ఉన్నారు. ఆదిలాబాదు జిల్లా ఎక్స్ ఎం ఎల్ ఏ అతని ఆరోగ్యం బాగా లేదు. హాస్పటలులో కూర్చున్నాడు తిన్నగా

లోపలికి వచ్చాడు. తలుపు తన్నాడు. లోపల కుటుంబం ఉంది అక్కడ వాళ్ళ బావమరిది ఉన్నాడు. సబ్ జడ్జి అతను వేసి కొట్టాడు ఎకటి సబ్ జడ్జిని. ఎందుకంటే ఎవరు వచ్చారు అని, నాకు తెలియకుండా నా పర్మిషన్ లేకుండా వచ్చాడు అని. వాళ్ళని చూపించమంటాడు. తను తీసుకువచ్చే మనుషులో కాదో చూపించమంటాడు నాకు డబ్బు ఇవ్వకుండా లోపలికి ప్రవేశించాడు అని ఎదురుగుండా ఇంటిలో కుటుంబీకులు ఉన్నారు. వారు భయపడి తలుపులు వేసుకున్నారు ఆ సబ్ జడ్జిని కొట్టివేశాడు వచ్చి ఎవరు అడ్డుకోలేకపోయారు పోలీసులు వచ్చి కూడా ఏమీ చేయలేక పోయారు ఎంతకాలం అయిన తరువాత అనిని అరెస్టు చేసిందో ఈ ప్రభుత్వం చెప్పమనండి. ఒక నెల రోజులు రెండు నెలల లోనా ? ఎం.ఎల్.ఏ క్వార్టర్సులో ఇటువంటి దుర్ఘటన జరుగుతుంటే ఆపు చేయలేని ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడుతుందా ఇది అని అడుగుతున్నాను. ఇంత సిగ్గు చేటు అయిన విషయం ఇది తలవంపులు తెచ్చే విషయం ఇది ఈ ప్రభుత్వం పరిపాలన చేయడానికి ఉన్న ప్రధానమైన నైతిక హక్కును కోల్పోయింది అని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, అంతకు మించి చక్కని బృందం ఉంది. మంచి యువకులు ఉన్నారు. కొత్తగా గెలిచి వచ్చిన శాసనసభ్యులు ఉన్నారు. ఆయనకు ఎంతో అనుభవం ఉంది. ఎన్నో రంగాలలో కృషిచేసినటువంటి మనిషి. ఏదో చేస్తారని అనుకుంటే. ఏనుగు ఏదో చేస్తుంది అనుకుంటే ధ్వని ఏమీ లేక పోయె. తుస్సుమనిపోయె అది. ఏమి బాగుంది చెప్పండి ఇది. ఈ ప్రభుత్వం చేసిందల్లా ఒకటే. షష్టిపూర్తి మహోత్సవం మాత్రం చేశారు. ఇంతవరకు. ఇదే ఏమైనా సింగిల్ పాయింట్ ప్రోగ్రామ్

శ్రీ కె బాపిరాజు (కైకలూరు)—అది అందరూ చేశారు—

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మీరే చేశారు. మీకో నమస్కారం. సంతోషం. రికార్డులో మీ పేరు కూడా ఎక్కించమని చెబుతాను. ఆ కీర్తి మీదే. పూర్వం మా మిత్రులు మంత్రి మండలి ప్రపంచ తెలుగు మహా సభలు చేస్తే ఇప్పుడు మొత్తం మంత్రిమండలి అంతా కలిసి చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవం చేశారు. అప్పటికీ తేడా అదే. మీరు చేసిన ఘనకార్యం ఇది. అంతే కాదు. రెండవ ప్రపంచ మహాసభ జరగడానికి సిద్ధముగా ఉంటే ఈ నాటి వరకు జరగకుండా దానిని మూలకు తొక్కి ఈ పని మాత్రం ముందుకు పెట్టి ఊరు ఉరా బాజాలు పట్టుకొని మొత్తం మేము ముందు అంటే మేము ముందు అని భుజాలు ఎగరవేసుకొని తిరుగుతున్న మనుషులను చూస్తే జాలి పడాలావిచార పడాలా, ఖేద పడాలా సిగ్గు పడాలా అక్కడ ప్రజ గౌరవించాలా, గర్వించాలా? నేను షష్టిపూర్తికి వ్యతిరేకిని గాను. అందరూ చేసుకుంటారు. ఎవరు చేసుకోవడం లేదు? శ్యామలరావుగారు చెప్పారు. అచ్చన్నగారు చేసుకోలేదా అన్నారు. చేసుకున్నారు. నేను వెళ్ళ లేక పోయినాను. లేకపోతే నేను కూడా వెళ్ళి ఒక దండ వేసే వాడిని. మహారాజులా చేసుకోండి. తప్పు ఏమి ఉంది? కాని ఇదా మీరు చేసే పని? ఈ పద్ధతిలోనా మీరు చేస్తారు? ఈ ధోరణిలోనా మీరు చేస్తారు. ఇది నా విమర్శ కాదు నామాట కాదు (ప్రజల దగ్గరకు వెళ్లి అక్కడ ఏమి అంటున్నారో? దేశంలో ఏమి గగ్గోలు పుట్టిందో? జనం ఎంత అసహ్యించు

అంటున్నారో ఎంత జుగుప్సాకరంగా ఉందో, ఎంత హేయముగా ఉందో మీరు ఒక మారు తెలుసుకోవాలి అని చెప్పి దీనికి సంబంధించిన పెద్దలను నేను కోరుతున్నాను. ప్రభుత్వం తాలూకు ప్రతిష్ట మంట కలిసి పోయింది భ్రష్టు పడిపోయింది ప్రభుత్వం. ఇంత తక్కువ కాలంలో ఇంత ఛీ అనిపించుకున్న ప్రభుత్వం ఇంకొకటి లేదు అని చెప్పి ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను బస్సులలో హోటళ్లలో, రోడ్ల మీద ఎవరిని అయినా అడగండి ఏమి అంటారో తెలుస్తుంది. ప్రజలందరూ చేశారని ఇక్కడ జనం అందరూ చెబుతున్నారు. మంచిదే. అది ప్రజల తాలూకు విషయం అని అంటున్నారు. ప్రజలు ఏమి చేశారో తాడేపల్లిగూడెం వెడితే తెలుస్తుంది ప్రజలందరు ఏమి చేశారో, భీమవరం వెడితే తెలుస్తుంది అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం అదృష్టం బాగుంది ఇంకో పావుగంట అక్కడ ఉంటే మళ్లీ అతను ఏమి అయి ఉండేవాడో నాకు తెలియదు. ప్రజలు పూర్తిగా సన్మానం చేయడానికి సిద్ధముగా ఉన్నారు.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:—పది మంది కలిసి లా అండ్ ఆర్డరు ప్రాబ్లిమ్ క్రియేటు చేయవచ్చు. మీరు గవర్నరు ఎడ్రెసుపైన మాట్లాడండి

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి — ఇది ప్రెజంటు చేసినవారు కూడా ఉన్నారు. నేను గవర్నరు ఎడ్రెసుమీదనే మాట్లాడుతున్నాను. చెన్నారెడ్డిగారు అంటే మీకు ఎక్కువ గౌరవం అని అనుకోకండి దీనినిగురించి భజన వారు కూడా ఉన్నారు వారికి హృదయపూర్వకంగా జెలిగార్తిను ఇచ్చిన మనుషులలో నేను కూడా ఒకడిని. ఈ రాష్ట్రములో ఎన్నో కార్యక్రమాలు ఘనముగా గట్టిగా సాధించిన మనుషులలో అతను ఒకరు అని మనస్ఫూర్తిగా నమ్మి నేను అతనికి స్వాగతం చెప్పి నేను మనస్ఫూర్తిగా వారు 10 కాలాపాటు బ్రతకాలని వారు విమాన ప్రమాదంనుంచి బయట పడినప్పుడు మనస్ఫూర్తిగా జెలిగార్తిము ఇచ్చాము. వారు దీర్ఘాయుష్షుతో సుఖంగా ఉండాలని. మీరు చేస్తున్నపని ఏమిటి? లక్ష చేతులు చాచి దేశం మీద పడుతున్నారు మనుషులు. వెర్రి తలలు వేస్తున్నది. ప్రొద్దున నుంచి సాయంకాలము వరకు జనము చూసి నవ్వుతున్నారు వారిమీద కోపమా? నాకు తెలుసు ఈ వేళ ఆ పార్టీ, ఈపార్టీ ఐక్యతకు ఢిల్లీలో చర్చలు కూడా జరుగుతున్నాయి. ఈ వేళో రేపో కలిసిపోతాయి. కాని ఈ పద్ధతి మంచిది కాదని, ఇది ముఖ్యమంత్రికి మంచిది కాదని ఈ రకముగా పని చేసిన నాయకుడు ప్రజల తాలూకు నాయకుడు కాడు, కాలేదు అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. వారి ఫామిలీ తాలూకు ఫొటో చూశాను. అట్టడుగున నుంచి అంత పైకి వచ్చిన మనిషి. వారి తండ్రిగారి తాతగారి బొమ్మ చూశాను. సామాన్యమైన బాలుకుడు ఇంత వాడు అయ్యాడు చాల గర్వ కారణంగా ఉంది. కాని 60 గేటులు కావాలా? ఇంకా ఏమో 60 కావాలా? ఇంకా 60 మంది సప్లయి కావాలా? నేను మనవి చేస్తున్నాను. ఇది బాగా లేదు. ఇది మంచిది కాదు, మీకు చెబుతున్నాను. ఇంత పొరపాటు అయిన ఉదంతం జరిగింది అన్న మాట నేను చెబుతున్నాను. ఒక ప్రక్కనుంచి ముఖ్యమంత్రిగారు అడుగు పెట్టలేదు—అడుగు పెట్టడం కష్టం. తాడేపల్లిగూడెంలో అక్కడ 15 వేల మంది జనంతో ఊరేగింపు జరిగిపోతూ ఉంది కథ

కానికి కనాభిషేకం అని ఊరేగింపు ఎవరో దుర్మార్గులు చేశారు. ఎవరో ఇష్టము లేని వారు చేశారు, మీరు ఏమైనా అనుకోండి నేను వారిని వెనుక వేసుకొని వచ్చి, నేను వారిని సమర్థిస్తూ మిమ్ములను ఖండించడానికి అనడంలేదు కాని ఈ పరిస్థితికి ఎవరు దారి తీశారు అని అడుగుతున్నాను. ఎందుకు ఇంత ఆ హ్యాము కలిగింది? కొంచెం ఆలోచించండి. ఆ రోజు తాడేపల్లి గూడెంలో రైలు ఎక్కాలి. ఎక్కడ ఖాళీ ఉంది. అంత సిబ్బందిని పెట్టుకొని రైలులో ప్రవేశించడం కష్టము కాబట్టి నల్లజెర్ల నుంచి అడ్డదారిని ఏలూరు వెళ్లి రాత్రికి రాత్రి అనకోకుండా ఏలూరులో ఎక్కి బయట పడితే తప్ప వీలు లేకపోయింది. అక్కడ కుర్రాళ్లందరు బయట కుర్చున్నారు నేను మనవి చేస్తున్నాను. ఒక మాట చెప్పమనండి. అయిందేదో అయిపోయింది. మంచి ఉద్దేశము తోనే దీనిని అంగీకరించవచ్చు కాని నేను అడుగుతున్నాను. మళ్ళీ ఎప్పుడైనా చేయగలుగుతామాని మళ్ళీ యిటా చేయడానికి ఎవరైనా సాహసిస్తామా? ప్రజలు వద్దు అన్న తరువాత ఆగితే మంచిది. ఏదైనా, ఈ నాటికి అయినా నేను ఊహించింది ఇది కాదని, మొత్తానికి ఏదో జరిగింది. ఇది ఘోరమాటు. నేను విచారిస్తున్నాను అని కనీసం ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది అంతే కాదు ఇప్పుడు అనేకమైనా వదంతులు ఉన్నాయి. ఎంత డబ్బు వసూలు అయింది? చిన్న వాళ్ల చేశారా? ఎన్ని గేటులు వెళ్ళాయి., ఎన్ని లతులు పెట్టారు వారు? ఎవరు వసూలు చేశారు వాళ్ళే చేశారా? లెక్కలు ఆడిటు చేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. సంతోషం. అసలు ఎంత వచ్చింది ఎక్కడనుంచి వచ్చింది ప్రకటించమనండి: అతను ప్రజానాయకుడు కాబట్టి ఇచ్చారు. అతనిమీద నమ్మకం మీద ఇచ్చారు. ముందు ఎంత వచ్చింది బయట పెట్టమనండి తరువాత ఆడిట్ సంగతి చూసుకుందాము. ఉంగరాలు ఇచ్చిన వారు ఒకరు మంగళ సూత్రాలు ఇచ్చిన వారు ఒకరు అప్పుడు శాసన సభ జరుగుతోంది కాబట్టి ఏమేమి వచ్చాయో ఇక్కడ ఎగ్జిబిట్ చేయమనండి అప్పుడు చూడనివారు అంతా చూస్తారు. ఒక నమస్కారం పెడతాము. ఆనాడు మూవ్ చేసిన అతను మాట్లాడారు కాబట్టి ఇది నేను కూడా మాట్లాడాను. రాష్ట్రంలో ఒక ప్రక్క రైతులు దిక్కు లేని పరిస్థితిలో ఉంటే ఇటువంటి ఆడంబరాలు మంచివి కావని నేనుచెప్పినమాటల్లో ఏదైనా పరుషముగా ఉంటేవాటినిమరిచిపోండి,కొన్ని లాయల్టీస్ పెట్టుకొనివడవాలి. కనీసకోడ్ ఆఫ్ కాం మీకో, నాకో కొద్దో గొప్పో లోపాలు ఉంటే మనల్నందర్ని నడపించువలసిన వాడు, తీర్చిదిద్దవలసిన వాడు మొత్తం ఎసెంబ్లీకి నాయకుడు ఆయన, ఒక పార్టీకాదు హి ఈజ్ ది లీడర్ ఆఫ్ ది హౌస్. ఆయన ఒక కోడ్ ఆఫ్ కాండక్టు పెట్టుకొని ప్రవర్తించి పనిచేస్తే ఎంతైనా బాగుంటుంది. అనేకంగా దేశం గర్విస్తుంది తప్ప లేకపోతే వారికి తలవంపులు వస్తాయని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :- అధ్యక్షా, శ్రీ రామమూర్తిగారు మాట్లాడు 1150 a.m.
తూ 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన గవర్నర్ ప్రసంగంగురించి చెప్పారు. ఆ రోజు గవర్నర్ ప్రసంగం చేసిన తరువాత ప్రతిపక్షసభ్యులు ఒకరు 7 నిమిషాలు అన్నారు. 5 నిమిషాలు అని వారు అన్నారు. కౌన్సిల్‌లో 8 నిమిషాలు

అంటున్నారు, ఇందులో ఏది నిజం? ఏది అబద్ధం? ప్రారంభించడమే అబద్ధాలతో ప్రారంభించిన శ్రీరామమూర్తిగారి మిగతా విమర్శ ఎంత సత్యమైనదో మీరు ఒకసారి అర్థం చేసుకోమని కోరుతున్నాను

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు .—ఇప్పుడు వారు ఏ రూల్ ఈ ధర్మ సందేహం అడిగారు? అదీ క్లారిఫికేషనా? పాయింట్ ఆఫ్ ఆర్డరా? ప్రివిలెజా? లేక కాంగ్రెసు పార్టీ తరపున వారిని నియమించారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —చాలాసార్లు మీరు చేసిన పనే వారు చేశారు

Sri Bhattam Sreeramamoorthy :—Sir, I am prapared to ignore the observations of the Hon'ble Membes, They are not worth drawing my attention,

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇది అసలు గవర్నరు అడ్రెస్ కాదు. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలపవలసిన అవసరం లేదని మేము భావిస్తామన్నాము అసలు గవర్నరు ప్రసంగం చేయలేదు. గవర్నరు ప్రసంగం చేసారని పెట్టిన ప్రసంగం కాపీ తప్పుల తడక అబద్ధాల పుట్ట ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో గవర్నర్ ప్రసంగంఅని ఉంది శాసనమండలి అంటే కౌన్సిల్ అసంబ్లీ అంటే శాసనసభ శాసనసభకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకుండా రాష్ట్ర శాసనసభ ముందు గవర్నరు ప్రసంగాన్ని పంచిపెట్టకుండా ఈ రాష్ట్ర శాసనసభను గవర్నరు ఉపన్యాసం మీద ధన్యవాదాలు తెల్పమని కోరుతున్నారు. నిన్న గౌరవసభ్యులు శ్యామలరావుగారు గవర్నర్ ప్రసంగం పైన చర్చ ప్రారంభించినప్పుడు, నిన్న పత్రికలలో చదివినప్పుడు, వారు చెప్పిన టువంటి విషయాలలో పత్రికలలో ముందు ఏమి వచిందంటే షష్టిపూర్తికి లెక్కలు ఎందుకు చూపాలి అని. షష్టిపూర్తికి లెక్కలు ఎందుకు చూపాలి అని చర్చ ప్రారంభించచేసి ముందు మార్గం చూపించి, మాకు అందరికి అగ్రిన నిలబడి, ఒక దారి చూపించిన పార్టీనాయకులు, ఈనాడు భాట్టం శ్రీ రామమూర్తిగారు షష్టిపూర్తి గురించి మాట్లాడారని అత్యంతరం తెలపడం హాస్యాస్పదం. అంటే వారు సభ్యులు చెప్పింది వినడానికి కూడా సిద్ధంగా లేరని భావించవలసి వస్తున్నది. గవర్నర్ 7 నిమిషాలు ఆలస్యంగా రాలేదు ఈ రాష్ట్ర శాసనసభ మీద గౌరవం లేకుండా ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం కావాలని ఈ శాసన సభను కించపరచాలనే దురుద్దేశ్యంతో శాలనసభ్యులను కనీసం లెక్క కూడా చేయకుండా 7 నిమిషాలు గవర్నరును ఆలస్యంగా తీసుకురావడంకోసం ప్రయత్నం చేసిందని మనవిచేస్తున్నాను. ఈ గవర్నర్ ప్రసంగం అని పేర్కొనే దాంట్లో అసలు ప్రజలకు సంబంధించిన, రాష్ట్ర ప్రజానీకానికి కావలసినభవిష్యత్ ప్రణాళి కలు, భవిష్యత్ కార్యక్రమాలు శూన్యంగా ఉంది. కాబట్టి గవర్నరు నేను రాను అని బహుశా అని ఉండాలి. తరువాత వీరు వెళ్లి బ్రతిమిలాడి, భంగపడి ఆలస్యంగా వారిని తీసుకువచ్చి ఉండాలి అని నేను భావిస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

1966లో వెస్టు బెంగాల్ లో గవర్నరుగారు ప్రసంగంలో కొన్ని పారాలు

ఉన్నాయి నేను చదవను అని నిరాకరించిన ఉదంతం కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— వెంకయ్యనాయుడుగారూ ఇట్లా మాట్లాడితే ఎట్లా? గవర్నరు అలిగితే తీసుకురావడం ఏమిటి? గవర్నర్ సాధారణ మైన మనిషి కాదు, అలిగితే మేము పోయి, భంగపోయి తీసుకురావడమా? మీరు కూడా ఇట్లా మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు — సాధారణమైన ఉద్యోగి అలా అలస్యంగా వస్తే ఒక ప్యూను అలస్యంగా వస్తే దర్వాజా దగ్గర ఉండే కీపర్ అలస్యంగా వస్తే సస్పెండ్ చేస్తాము రాష్ట్ర శాసనసభను ఈ విధంగా అగౌరవ పరచిన ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఏమి చర్య తీసుకోవాలో ఈ కాంగ్రెసు నాయకత్వం పైన ఈ చెన్నారెడ్డిగారి ప్రభుత్వం పైన ఎటువంటి చర్య తీసుకోవాలో రాష్ట్ర ప్రజానీకమే నిర్ణయిస్తారనే నమ్మకం నాకు ఉంది. ఈ గవర్నర్ ప్రసంగంలో భవిష్యత్‌లో జరగనున్న కార్యక్రమాలు గురించి ఏమీ పేర్కొనలేదు. రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన, రాష్ట్ర ప్రజానీకాన్ని కలచివేస్తున్న సమస్యలు, రైతుల ధాన్యం ధర గురించి గానీ శిస్తు వసూలు విషయం గానీ దానిలో ఏమీ పేర్కొనలేదు. పేర్కొన్న విషయాలు కూడా ఏదో పొరబాటున ప్రజాభిప్రాయాన్ని గమనించి దానిలో ప్రింటుచేస్తే గౌరవనీయ రెవిన్యూ మంత్రి ఇది పొరబాటు జరిగింది మేము వాయిదా వేయలేదు అని చెప్పారు. 6వ తేదీ సాయింత్రం బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు, అదే విధంగా వ్యవసాయ మంత్రి వెంకటరావుగారు సత్తెనపల్లి వెళ్ళినప్పుడు శిస్తు వసూలు వాయిదా వేశాము అని వివరాలు ఇచ్చారు. ముఖ్య మంత్రి మాట్లాడిందే వేదం అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడిందే జి.ఓ. అన్నారు రెవెన్యూ మంత్రి వైర్లెస్ మెసేజ్ పంపించాను అన్నారు. ఇంకా జప్తులు జరుగుతున్నాయంటే ఈ ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అనేది ఉందా? ముఖ్య మంత్రి మాటకు, రెవిన్యూ మంత్రి మాటకు, మనం చేసే శాసనాలకు అధికారులు విలువ ఇవ్వడం లేదు అనేది స్పష్టం అవుతున్నది. నిన్న గౌరవనీయ కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులు రామచంద్రరాజుగారు మాట్లాడాతూ ఏమి చేస్తాము మేము, మంచి శాసనాలు చేస్తున్నాము మా ముఖ్యమంత్రి మంచి పనులు చేస్తున్నారు. కానీ ఐ.ఎ.ఎస్. అధికారులు అమలు పరచడం లేదు అన్నారు. ఇంతకన్న సిగ్గు మాలిన, ఇంతకన్నా మొహమాటం లేనటువంటిది, ఇంతకన్నా నగ్నసత్యాన్ని కాంగ్రెసు పార్టీ సభ్యులు ఒప్పుకుంటుంటే, రాష్ట్రాన్ని ఐ.ఎ.ఎస్ అధికారుల చేతుల్లో ఇచ్చేసి నాయకులు వెళ్ళి పోవచ్చు కదా? ఐ.ఎ.ఎస్ అధికారులను కంట్రోలు చేసుకోనటువంటి నాయకులు ఎందుకు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలి? గవర్నరు ప్రసంగంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తి కరంగా ఉందని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఈ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా గద్దె ఎక్కినప్పటినుంచి రాష్ట్రంలో ఏమూల చూసినప్పటికి కూడా అనంతపురం నుంచి ఇచ్ఛాపురం వరకు, శ్రీకాళం నుంచి

కాళహస్తి వరకు ఏ ప్రాంతంలో ఎక్కడ సరే ప్రతిరోజు రేప్‌లు, మర్డర్స్, మొలాస్టేషన్స్, రాబరీలు, క్రయిమ్ రేటు 20 శాతం పెరిగాయని ముఖ్యమంత్రి గారు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనమండలిలో ప్రసంగిస్తూ 28 శాతం మర్డర్స్, రేప్స్, మొలాస్టేషన్స్, రాబరీస్, ఇవన్నీ పెరిగాయని ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు రాష్ట్రంలో పరిస్థితి ఈ విధంగా ఉంటే శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం వ్రాయడం - ఇది ఒప్పుకోమంటారా? ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాదు నగరంలో, నల్లగొండ పట్టణంలో, ఆదోనిలో ఇంకా అనేక ప్రాంతాలలో హిందూ ముస్లిం పేరుతో మతకలహాలు రెచ్చగొట్టడం కోసం ప్రయత్నాలు జరిగాయి వాటిపైన కనీసం ప్రభుత్వం చర్య తీసుకోకుండా ఈ రాష్ట్రంలో మతతత్వవాదులుగా, ఈ రాష్ట్రంలో మతతత్వాన్ని ప్రోత్సహించిన వ్యక్తులతో, తమను ఖండించిన వ్యక్తులతో తమ నాయకులని అసభ్యంగా వర్ణించిన వ్యక్తులతో మొన్న ఎన్నికలలో మిలాఖత్ అయి తద్వారా రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగకరంగా. .

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి — అది మా పార్టీ స్వంత విషయం.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు — రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారు శేషశయనరెడ్డిగారి మీద ఎమ్ ఎల్ ఎ. క్వార్టర్సులో దాడి జరిగింది అంటే, రాష్ట్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యులకు సేఫ్టీ లేకపోతే మనకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజలకు, హరిజనులకు, గిరిజనులకు, శ్రామిక కర్షక, పీడిత ప్రజానీకానికి, బయట జనానికి రక్షణ ఉంటు దని భావించాలా ? కల్లబొల్లి కబుర్లు చెప్పి శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని చెబితే ఒప్పుకోవాలా? ఆలోచించ వలసిందని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో బందిపోట్లు, నా ఉదయగిరి నియోజకవర్గంలో గుర్రపల్లి గ్రామంలో అదేవిధంగా కావలి, ఎడపల్లి అనే గ్రామంలో గూడూరు ప్రక్కన ఇందూరు అనే గ్రామంలో ఇలా గ్రామాలలో ఒక డెకాయిట్, కడపజిల్లా పులివెందుల తాలూకాకు చెందినవారని చెప్పబడే డెకాయిట్ 5 రోజులు లారీలు తీసుకువచ్చి రాత్రిపూట గ్రామస్థులను భీభత్సంచేసి, బాంబులులాగా టపాకాయలు పేల్చి, ఆడవాళ్లను బయటికి లాగి నగలు తీసుకువెళితే కనీసం ఈ రోజువరకు ఈ ప్రభుత్వం ఒక్క ముద్దాయిని కూడా పట్టుకోలేకపోయింది హైదరాబాదులో ఆర్ టి సి. బస్సులో 6 సంవత్సరాల కాలేజీ విద్యార్థిని కాలేజీకి వెళుతుంటే బలవంతంగా మిగతావారిని దించేసి ఆ బాలికపైన అత్యాచారం చేయబోతే, ఆ బాలికను రేప్ చేయబోతే కనీసమైన చర్య కూడా ప్రభుత్వం నుంచి లేదు. ఈ రాష్ట్రంలో స్త్రీల ధన, మాన, ప్రాణాలకు ఏమాత్రం కూడా రక్షణ లేదు. ఇంతకన్నా సిగ్గుచేటైన విషయం అసలు ఈ దేశంలో నాగరిక వారసులైన జాతి భక్తులకు తీవ్రమైన ఆవేదన కలిగించే విషయం మరొకటి ఉంది. గత శాసన సభలో నేను ఆగష్టు 12వ తేదీ విశాఖపట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజు జాతీయ పతాకం తగలపెట్టారు కొందరు వ్యక్తులు అని ఆరోపణ చేసినప్పుడు

ముఖ్యమంత్రిగారు వారిపైన చర్య తీసుకుంటున్నాము కేసులు పెడుతున్నాము అని స్పష్టంగా హామీ ఇచ్చారు నేను నిన్న విశాఖపట్టణం వెళ్ళి వివరాలు సేకరించి వచ్చాను. ఈ రోజువరకు ఒక్క వ్యక్తిని కూడా అరెస్టు చేయలేదు. 12-1
ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేపర్లో రిపబ్లిక్ డే 26వ తారీఖున ఎంగేజ్‌మెంటు కాలమ్స్ కాలములో

"Back-ward and Minority Communities Employees Federation" Flag—day protest meeting and Tearing of National Flag— Mr C Pavanamurthy, Lecturer of Andhra University will speak— Jagadamba Junction" అని బహిరంగముగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేపర్లో ఈ సర్వ స్వతంత్ర భారత ప్రజాస్వామ్యము అని చెప్పే మన దేశములో జాతీయ పతాకాన్ని తగులపెడతామని నోటీసు ఇచ్చి, పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చి నేషనల్ ఫ్లాగును తగులపెడుతూ ఉంటె నిదురపోతున్న ఈ ప్రభుత్వము, రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించిందని చెప్పి మాయమాటలు టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలు చేస్తూ ఉంటే మేము చూస్తూ ఊరుకొని ఉండాలా అన్నది ఆలోచించవలసినదిగా నేను సభకు మనవి చేస్తున్నాను. ఇంత జరుగుతూ ఉన్నప్పుడు, ఇంత ఘోరము జరుగుతూ ఉంటే, ఇంత అన్యాయము జరుగుతూ ఉంటే మరి ఏమి చేస్తున్నారు. ఏమి చేస్తున్నారు అంటే మనవి చేస్తాను. యమ్ యల్. ఏ క్వార్టర్సుపై దాడి – ఈ ప్రభుత్వం యొక్క ప్రతిష్ట ఎంత దిగజారిపోయింది అంటే యమ్.యల్.ఏ క్వార్టర్సుపై పోలీసుల దాడి, పేకాట ఆడుతున్న వారిని, శాసన సభ్యులతో సహా, రూ. 6 వేలు నగదు, మిగతా మురా పట్టివేత. కనీసం యం. యల్. ఏ. క్వార్టర్సును కూడా క్షుణ్ణంగా ఉంచుకోకుండా, యమ్. యల్. ఏ. క్వార్టర్సులో జనానికి రక్షణ కల్పించకుండా యమ్. యల్ ఏ. క్వార్టర్సుపైన పోలీసులు దాడి చేసిన పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఏర్పడింది అంటే అసలు ప్రభుత్వం ఉందా ఈ రాష్ట్రంలో ? లా అండ్ ఆర్డరు సిట్యుయేషను పట్టుకొనే నాధుడు ఎవరయినా ఉన్నారా అని ఆలోచించవలసిందిగా తమకందరికీ నేను మనవి చేస్తున్నాము ఈ గవర్నమెంటు వచ్చినప్పటినుంచి— "this is a Government of dupe, this is a Government of rape, murder, molestation and crime" ఇటువంటి ప్రభుత్వము ఇప్పటి వరకు ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ రాలేదని మీకు నేను మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రింటు చేసిన, తప్పుల తడకలతో ఉన్న గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపవలెనా అన్నది ఆలోచించవలసినదిగా మనవి చేస్తున్నాను. ఇకపోతే మరొవిషయం మాత్రం మనవి చేయాలి. ఇందిరాగాంధికి ఆ నాడు 20 పాయింటు ప్రోగ్రాముతో పాటు వన్ పాయింటు ప్రోగ్రాము ఆమెకు ఉండేది అది ఏమిటంటే "to remain in power for ever" అదే విధముగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఆంధ్ర రాష్ట్రములో జిల్లా జిల్లా తిరిగి షష్టిపూర్తి ఉత్సవాలు పేరుతో తన పెరసనాల్టీ కల్టును ప్రోపగేట్ చేసుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం యొక్క యంత్రాంగాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని చెప్పి నేను మీ

ద్వారా సభలో ఆరోపిస్తున్నాను ఆంధ్రప్రదేశ్ మేగజైన్‌లో రాష్ట్ర ముఖ్య మంత్రి మొదటి తన ఫోటో వేయించుకోవచ్చు, ఆయన ముఖ్యమంత్రి కాబట్టి కాని మెట్టమొదటి ఆర్టికల్—ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డి షష్టిపూర్తి ఉత్సవం సందర్భముగా ఒక స్పెషల్ ఆర్టికల్ వేయడం, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు చదివే ఈ మేగజైన్‌లో ఒక వ్యక్తి యొక్క పెర్సనాలిటీ కల్ట్ డెవలప్ చేసుకోవడానికి దుర్వినియోగం చేసిన సంఘటనలు మీరు ఎక్కడయినా గమనించారా అని నేను అడుగుతున్నాను. ఇంటిలో షష్టిపూర్తి చేసుకోవచ్చు. అందరూ కూడా గౌరవించవలసినదే, నాయకులు కూడా గౌరవించారని నేను విన్నాను. అందులో తప్పులేదు వారు కలకాలం బ్రతకాలని, రాష్ట్రానికి సేవ చేయాలని నేను కోరుకుంటున్నాను ఎంతమంది నాయకులు ఉంటే దేశానికి అంత మంచిది. కాని రాష్ట్రం నలుమూలలా ఒక దగ్గర కాదు, ఒక ప్రాంతములో కాదు ఒక జిల్లాలో కాదు, ఒక తాలూకాలో కాదు, ఎక్కడపడితే అక్కడ-ఆంధ్ర రాష్ట్రం అంతటా షష్టిపూర్తి ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం స్తంభించి పోయింది ఉదాహరణకి నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి షష్టిపూర్తి ఉత్సవం సందర్భముగా ఆరు రోజుల పాటు జిల్లా కలక్టరు కాని, జాయింటు కలక్టరుకాని, ఆర్‌డివో కాని, బిడివో కాని, విడివో కాని, అసలు డిఇవో కాని సామాన్య ప్రజానీకం వెడితే All are busy with the C Ms programme. అన్నారు నేను కలక్టరును నిలదీసి అడిగాను షష్టిపూర్తి ఉత్సవాలకు వచ్చే ముఖ్యమంత్రికి అసలు ఎందుకు స్వాగతం పలుకుతున్నారు, ఇక్కడ మీ రెస్పాన్స్ బులిటీ కనపడడమే కదా, అసలు ఎందుకు ఆఫీసులో ఉండరు అంటే "మాకు ఇన్‌స్ట్రక్షన్సు ఉన్నాయి, మేము సియమ్ గారిని ఫాలో కావాలి, ఒక కోటి రూపాయలు ఋణాలు పంపిణీ ఉంది" అన్నారు. అధ్యక్షా నేను మనవి చేస్తున్నాను, సవాలు విసురుతున్నాను. ముఖ్యమంత్రి రాక సందర్భముగా నెల్లూరులో ఒక కోటి రూపాయల ఋణాలు పంపిణీ చేశారని అంటున్నారు It is hoex It is a humbug It is the biggest fraud played on the people of Nellore by the administration It is bogus ముఖ్యమంత్రి రాక సందర్భముగా ఒక్క రూపాయి కాని, ఒక గొర్రెను కాని, ఒక బర్రెను కాని, ఒక మేకను కాని కనీసం అక్కడ పంచలేదు. ఓనర్స్‌ను బ్రతిమలాడి బర్రెలు, గొర్రెలు తెచ్చి వారికి మీటింగు అయిపోయాక తీసుకు వెళ్ళండని చెప్పారు. మీటింగు అయ్యాక కొంతమంది పాపం పలుపులు ఇస్తే అవి అటూ ఇటూ పరిగెత్తి పారిపోతే వారు కుయ్యో మొర్రోమని బాధపడ్డారు. ఎందుకు ఈ ఫ్రాడ్, ఎందుకు ఈ దగా, ఎందుకు ఈ మోసం చేస్తున్నారో నాకయితే అర్థం కావడంలేదు కోటి రూపాయల ఋణాలు పంచామని అంటున్నారు. నేను అడిగితే బ్యాంకుల వారికి ఇన్‌స్ట్రక్షన్స్ కోసం ముఖ్యమంత్రి గారి ప్రోగ్రాము పెట్టుకొన్నామని అన్నారు // అంతేకాదు డాక్టర్లమీద కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి డబ్బు వసూలుచేసింది మదన్‌మోహన్ చాలా మంచి మనిషి, ఆయన అంటే నాకు గౌరవము ఉంది He is an youngster, a dynamic man-no doubt about it రాష్ట్రములో ఉన్న డాక్టర్లు ప్రతి ఒక్కరి

దగ్గర, ఆఖరుకు నా యొక్క నియోజకవర్గమైన ఉదయగిరిలో నేను డాక్టర్లను పెరసనల్‌గా వెళ్ళి విచారిస్తే ముగ్గురు డాక్టర్సు ఒక్కొక్కరు రూ 100 ఒత్తిడి వల్ల పి హెచ్ సి లలో డాక్టర్లు ఇచ్చామని చెప్పడం జరిగింది అంతేకాదు, రాజ్‌నారాయణ్ పథకము పేరుతో సి హెచ్ డి డబ్ల్యు యస్ దగ్గర రు 50 పని చేసే వర్కర్స్ దగ్గర నుంచి ఒత్తిడి తెచ్చి రు 2 వసూలు చేశారు బలహీన వర్గాల నుంచి, హరిజనుల నుంచి, గిరిజనుల నుంచి, సామాన్య ప్రజానీకం నుంచి వసూలు చేయాలా అని నేను అడుగుతున్నాను. కంట్రాక్టర్సు దగ్గర, బడా పెట్టుబడి దారుల దగ్గర..

Sri N Amarnath Reddy :—Speaker Sir, the Government has nothing to do with that collection Do you think that the party has collected or we collected? We never collected ఎవరో రు 50 ఇచ్చినారు అంటే . ..... .. we are not bothered

శ్రీ యం. వెంకయ్య నాయుడు —ఈ కమిటీలు కలక్టు చేశాయని వారు ఒప్పుకుంటున్నారు. ఈ కమిటీలలో ఉన్నది ఎవరు అమరనాథరెడ్డిగారు, చెంగారెడ్డిగారు ఇంకో సుబ్బారెడ్డిగారు, లేక ఇంకో రామిరెడ్డిగారు, ఇంకొకరు వెంకయ్యనాయుడుగారు. యమ్. యల్. ఏ నెల్లూరు జిల్లాలో ఇంకొక దగా జరిగింది బలహీన వర్గాల పేరుతో సదస్సు పెట్టారు ముఖ్యమంత్రిగారు హరిజనులను, గిరిజనులను వెనుకబడిన తరగతుల వారిని ఉద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. ఆ సమావేశానికి వెళితే అక్కడి వేదిక పైన ఉన్నది ఎవరయ్యా అంటే ఆ జిల్లాలో పెద్ద పెద్ద భూస్వాములు, పెద్ద పెద్ద రెడ్లు, జిల్లాలో ఉండే పెద్ద పెద్ద కమ్మదొరలు. ఒక హరిజన సోదరుడు, ఒక సామాన్య ప్రజానీకుడు మాట్లాడలేదు అవకాశం కూడా ఇవ్వలేదు. హరిజనుల గురించి అసలు మాట్లాడలేదు ముఖ్యమంత్రిగారు షష్టిపూర్తి గురించి కాంగ్రెసు నాయకులు ఆయనను పొగిడారు. పొగడడం మంచిదే దానికి ఒక టైము ఉండాలి. అసలు హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారి కాన్ఫరెన్సని చెప్పి అందులో షష్టిపూర్తి ఉత్సవం గురించి చెప్పుకోవడం ఏమిటి.

ఒంగోలులో జరిగింది చెప్పుకుంటే సిగ్గుచేటు మైకులు లైట్లు తెచ్చి మీటింగు పెట్టారు. వారికి డబ్బులు ఇవ్వలేదని వారు మైకులు పెట్టుకొని 30 మంది బజారులో తిరిగి చెప్పుకున్నారు ఇది ఎంత సిగ్గు చేటు షష్టిపూర్తి ఉత్సవాల పేరుతో ముఖ్యమంత్రిని బద్‌నామ్ చేయడం కోసం ఈ రాష్ట్రములో కొంతమంది కాంగ్రెసు నాయకులు ప్రయత్నం చేశారని ప్రజానీకం అనుకొంటున్నారు అసలు ముఖ్యమంత్రిగారు ఒప్పుకోకుండా ఉండవలసింది. ఒకరు పిలచారు అంటే, ఇంకొకరు పోటీ. ఇంక మూర్తిరాజుగారు అపూర్వ షష్టిపూర్తి అని ప్రకటించారు. ఇది వరకు ఆయన 50, 50 పెట్టి నరసింహారావుగారికి చేస్తే చేసిన 5 నెలలకుఆయన వెళ్ళిపోయారు.ఇప్పుడు యియన కోసం ప్రయత్నం చేశారు ఆరునెలల తరువాత పంపిచేద్దామని అనుకుంటున్నారన్నారు. ఏమో, ఆయన ఉద్దేశము అది కాకపోవచ్చు. కాని పత్రికలలో

అది వ్రాశారు. అపూర్వ షష్టి పూర్తి ఉత్సవము—61 బండ్లు, 61 ఎద్దులు, 61 మేకలు, 61 జెండాలు, ఎన్నెన్నో పెట్టారు. ఈ డబ్బు డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషను మద్దతు లేకుండా, ప్రభుత్వ యంత్రాంగం మద్దతు లేకుండా ఎలా వచ్చిందని, ఇది ఎలా జరిగిందని అనుకొంటున్నారు

ఇంకొక ఉదాహరణ ముఖ్యమంత్రిగారు నెల్లూరు రాత్రి పూట 10-30 గంటలకు వచ్చారు. రెవెన్యూ మంత్రిగారు రెండు రోజులు ముందుగానే నెల్లూరులో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఒంగోలుకు వస్తే ఇరిగేషన్ మంత్రి ఓబుల్ రెడ్డిగారు, మున్సిపల్ మంత్రి నాగేశ్వరరావుగారు ముందే అక్కడికి వెళ్ళి ఏర్పాట్లు పర్యవేక్షించారని పేపర్లలో వచ్చింది. కనీసం వారు దానిని కాంట్రడిక్టు చేయలేదు. నెల్లూరులో షష్టిపూర్తి ఉత్సవం జరిగింది. మున్సిపాలిటీని అర్చస్ కట్టమన్నారు, ఎండోమెంట్సు డిపార్టుమెంటు వారిని అర్చస్ కట్టమన్నారు అఖరుకు నేను అధ్యక్షత వహించే సమితిలో, ఆ సమితి బి డి వో ను రెండు లారీల జనాన్ని కావలికి పంపించమని ప్రభుత్వము ఉత్తరువు పంపించింది నేను జిల్లా పరిషత్తు సెక్రటరీకి 28 సెంబరుకు ఫోను చేస్తే అప్పుడు సెక్రటరీగారు ఏమిచేస్తున్నారు అంటే ఆయన వెంకటాచలం బిడివోతో ట్రంక్ కాల్ లోమాట్లాడుతున్నారు. టెలిఫోన్ డిపార్టుమెంటు వారి పొరపాటు వల్లనో గ్రహపాటువల్లనో నాకు ఆకనతను ఇచ్చేశారు. సెక్రటరీగారు ఏమి మాట్లాడుతున్నారు అంటే ముఖ్యమంత్రి వెంకటాచలం మీదుగా వస్తున్నాడు, ఎంట్రెన్స్ అయ్యాక ఇంకొక గేటు, రెండు ఆర్చెస్ ఏర్పాటు చేయాలి అని మాట్లాడితే ఆ బి డి వో డబ్బులు ఎక్కడివి అని అడిగాడు, పాపం ఆయన అమాయకుడు, తెలియని వాడు. డబ్బుదేముందయ్యా, సమితి నీ చేతిలో ఉంది, ఏదో విధముగా చెయ్యవలసిందే 'It is the Collector's order - It is the Governments Order ఇలాగ సెక్రటరీ స్వయంగా మాట్లాడడం నేను విన్నాను. మన రాష్ట్ర గవర్నరుగారు నెల్లూరుకి వచ్చినప్పుడు వారికి వ్రాత పూర్వకంగా ఇవి అన్నీ విజ్ఞపన పత్రములో సమర్పించి వారి దృష్టికి తేవడం జరిగింది. ఈ విధంగా ప్రజనీకాన్ని దగా చేసి, మామూలు పనులు మానివేసి ఇళ్ళ స్థలాల పంపకం వదలివేసి, గొర్రెల పంపకం వదలివేసి, ఇళ్ళు కట్టించడం ఆపివేసి, ఈ షష్టిపూర్తి ఉత్సవాలు జరుపుకుంటూ దానికి వచ్చిన డబ్బు లెక్కలు అడిగితే నేను ఆడిట్ చేయిస్తున్నానని ముఖ్యమంత్రిగారు అన్నారు. This is a public function this is a public affair. He is the Chief Minister of the State కేవలం చెన్నారెడ్డిగారిలా జరుపుకోలేదు. ముఖ్యమంత్రిగా షష్టిపూర్తి ఉత్సవాలు జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి వెంగళరావుగారు తిరుపతి వెళ్ళారు. ఏమిజరిగింది. ఎవరు కలుసుకున్నారు? ఆ వాడు వెంగళరావుగారిని పొగిడినవారు

కలుసుకున్నారా ? అందరిని కలుసుకోవాని కోరడం లేదు. అందరూ మా ప్రక్కనే ఉండాలని మేము కోరుకుంటాము. కాని ఈ పూజ దేనికి, ముఖ్యమంత్రి పదవికి.

హోటల్ ఓనర్స్‌కి రేట్లు ముందు తగ్గిస్తున్నామని ఉత్తరువులు ఇచ్చి వారు అపీలు చేసుకుంటే ఈ ప్రభుత్వం ఎవరికీ అర్థం కాని విధముగా ఒక అండర్ హేండ్ డీలింగును వారితో కుమ్మక్కయి చేయలేదా అని నేను ఆరోపిస్తున్నాను. అందుకనే ఆ ఉత్తరువులను అమలుపరచకుండా రాష్ట్రప్రభుత్వం స్టే ఇచ్చింది మంత్రిగారు కూడా చెప్పారు ఈ విధంగా ఈ ప్రభుత్వం .. It is under the clouds ఈ ప్రభుత్వం పైన శ్రీరామమూర్తిగారు చెప్పినట్లు ఇందుగలడందు లేడని సందేహము వలదు, చక్రి సర్వోపగతుండు ఎందెందు వెదకి చూసిన అందందే గలడు ఈ చెన్నారెడ్డిగారి పరిపాలన యందు అవినీతిపరుండు రాష్ట్రంలో అన్ని మూలలా కూడా అవినీతే. Everywhere corruption is rampant ఆసుపత్రికి వెడితే లంచము లేనిదే మంచములేదు. గ్రామాలలో కనీసం మంచినీటి సౌకర్యము కూడా లేదు 5,418 గ్రామాలకు మంచినీటి సౌకర్యము లేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారే చెప్పారు, ఇది నా స్టేటుమెంటు కాదు. కనీసం మంచినీటి సదుపాయం కూడా లేకుండా ఉంటే షష్టిపూర్తి ఉత్సవాలు చేసుకుంటారా ? ఊరూరా వెడతారా ? ప్రతిపక్షాలలోని మేము మా గొంతులు విప్పకుండా ఉండి కాంగ్రెస్‌లో ధైర్యవంతులు ముందుకు వచ్చి ఇందిరా గాంధీకి ఫిర్యాదు చేసి ఉంటే ఈ షష్టిపూర్తి ఉత్సవాలు జరిగి ఉండేవి కావు, మున్సిపల్ వార్డులకు వెళ్ళి ఉండవని నేను మనవి చేస్తున్నాను ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి శాంతిభద్రతలు గాలికి నెట్టివేసి, స్వప్రయోజనాల కోసం పెద్ద పెద్ద పెట్టుబడిదారుల చేత, కాపిటలిస్టుల చేత, లాండ్ లార్డులతోచేరి పూలమాలలు వేయించుకున్నారు ముఖ్యమంత్రిగారు అరు నెలల క్రితం 7,500 కాయిన్స్‌తూ గారు హైదారాబాదులో తూకం వేస్తే. గుంటూరుకు తీసుకువెళ్ళి తూకం వేస్తే 9 వేల కాయిన్స్ తూగారు. ఆ తరువాత యింకో చోట తూకం వేస్తే 9,500 కాయిన్స్ తూగారు. మరల తూకం వేయడం కోసం ప్రయత్నం చేస్తే 9,790 కాయిన్స్ తూగారు. దీనిభావం ఏమి తిరుమలేశ ? వీరు పెరుగుతున్నారా ? వారు పెంచుతున్నారా ? లేక రూపాయల విలువ తగ్గిపోయి వెయిట్ తగ్గి పోయిందో నాకు అర్థంకాలేదు. "ఏమిటీ ఈ ఫ్రాడ్ ? ఈ ఫ్రాడ్ ఎవరి కోసం చేస్తున్నారు రాష్ట్రం శాసన సభలో గవర్నరు ప్రసంగం పేరుతో, మాకు యిచ్చిన తప్పుల తడకలు, గవర్నమెంటు యొక్క అస్థవ్యస్థ పట్టికను నేను ప్రత్యేకంగా వ్యతిరేకిస్తున్నాను. మిమ్మల్నందిరిని వ్యక్తి పూజ మానుకొని స్వంత విషయాలు ప్రక్కకు పెట్టి రాష్ట్రం యొక్క పురోగతి కోసం రాష్ట్ర ప్రజానీకం యొక్క మేలు కోసం కలిసికట్టుగా ముందుకు రావలసిందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12-10 p. m

శ్రీ పి. అప్పారావు (రామచంద్రాపురం)—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద తీసుకువచ్చిన ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సమర్థిస్తూ నాకు తోచినమటుకు కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఇప్పుడు సమాజం అంతా వంకర మార్గం పట్టివ్యక్తి స్వార్థం కొరకు అంటే తన కొరకు 5 లక్షల రూపాయలు కట్నం తీసుకోవాలి, ఎయిర్ కండిషన్ పెట్టుకోవాలి అనే ఊహాలు అందరిని కట్టివడేసినవి. ఇప్పుడు మనం అవినీతి అవినీతి అంటున్నాము ఇవన్ని మనకు తెలుసు. ఇప్పుడు మన స్టేట్‌లో ఉన్న అధికారులు ఒక జవాన్ దగ్గర నుండి గవర్నరుదాకా, లేక ఒక ప్యూన్ దగ్గర నుంచి చీఫ్ మినిష్టర్ దాకా వీరంతా ఎక్కడ నుంచి వచ్చారు. వారు ఏ విధంగా ట్రెయినింగ్ అయ్యారు? ఎక్కడెక్కడ నుంచి సంబంధం వున్నదో ఒక్కసారి అందరూ చూసుకుంటే తెలుస్తుంది మన అసెంబ్లీ లోని నాయకులను ప్రతిపక్ష నాయకులను ప్రతి విషయానికి కమిటి వేసి మంచి హుందాతనంతో ఈ ఉన్నటువంటి వంకరలు అన్నీ రూపుమాపడం అనేది మొట్టమొదట జరిగింది. ఈ అసెంబ్లిలో మాత్రమే ఈ హుందాతనంతో చేయడం జరిగింది. వెనకటికి పట్టుచీర కట్టుకుంటే పతివ్రత అన్నారుట అసెంబ్లీలో జరిగినంతమాత్రాన కాదు గ్రామ స్థాయిలో తాలూకా స్థాయిలో అన్ని చోట్ల ఈ హుందాతనంతో జరగాలి ఈ మధ్య జరిగిన పార్లమెంట్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ వాళ్ళం మేమంతా చూశాము కేతి గ్రామంలో జనతాపార్టీ భూస్వాములు కాంగ్రెస్‌కు ఎగెనెస్ట్‌గా చేశారు. ఆ పార్టీ వచ్చి మమ్ములను హింసిస్తున్నారని, మన పార్టీ హింసిస్తున్నదా అనేది కావాలి. ఆ గ్రామంలో హరిజనులు గట్టిగా పని చేశారు. అక్కడ ఉన్నటువంటి జనతా పార్టీ వారు అక్కడ పోలీసు సిబ్బందిని డిన్నర్‌కు పిలిచారు. ఇది రాజకీయం. రాజకీయవేత్తలు లేరు. రాజకీయవాదులు అధికారులకు నాయకులకు పడదు. పార్టీకి పార్టీకి పడదు, ఇక్కడే కాకుండా గ్రామ స్థాయిలో కూడ అధిక పక్షం వాళ్ళే గ్రామ స్థాయిలో వారి రక్త మాంసాలు పిల్చే అధికారులు వస్తున్నారు. బీదవారి రక్తం పీలుస్తున్నారు వాటికి మనం మార్గాలు వెతకాలి. కాంగ్రెస్ (ఐ) గాని ఎవరు గాని మన అసెంబ్లిలో మంచి మేధావంతులు ఉన్నారు. వారికి గౌరవం యివ్వాలి ఏ పార్టీ వారు అయినా మేధావంతులు, వారి చరిత్రలో ఎన్నో కష్టాలకు, ఎన్నో బాధలకు గురి ఎన్నో అవస్థలు పడ్డారు. రాజకీయంగా కూడ వారి జీవితంలో ఎన్నో బాధలకు గురి అయినారని చెపుతున్నాను బజారులలో చెపుతున్నారని ఎవరిమీదనైనా యాలిగేషన్స్ వచ్చినప్పుడు కరెక్ట్‌గా పేరు క్రైమ్, వగైరా యిచ్చి యిటువంటి వారిమీద వాదు వేయవచ్చు. గ్రామస్థాయిలో అక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. చాల యింపార్టెంట్ విషయాలు ఆ విషయాలు వింటూ ఉంటే కళ్ళ వెంట నీళ్ళు వస్తున్నాయి. పోలీసు సిబ్బంది, బాకీలు వసూలు చేయడానికి దౌర్జన్యాలు రకరకాలుగా అనుభవిస్తున్నారు. పేదవారు అనుభవిస్తున్నారు. అందుచేత గ్రామ స్థాయిల నుంచి క్రొత్త పంథా అవలంబించాలి రాష్ట్రంలో ఉన్నటువంటి కొన్ని వందల మంది ఉన్న క్లాస్

పీపుల్ చేతులలో అధికారం యావత్తు చిక్కుకు పోయింది. పల్లె సీమలలో నిరుద్యోగం ఎక్కువ అవుతున్నది. విద్యావంతులు నశించి పోతున్నారు. మేధావంతులు నశించి పోతున్నారు భూము లేకాకుండా డబ్బు కూడ కొంతమంది చేతులలో చిక్కుకు పోయింది. దానినంతా వెలికి తీయాలి. తగిన ప్రణాళికలు వేసి ఆ ధనాన్ని అంతా వెలికి తీయాలి. మనకు నష్టం వచ్చిన ప్రణాళికలలో ఏ విధమైన లోటు వచ్చినది? అది గమనించి యిప్పుడున్నటు వంటి అన్యాయాలు అక్రమాలు లేకుండా చేయాలి. లేకపోతే ముందు ముందు మహా విప్లవం వస్తుంది ఆ విప్లవం ఎవరూ అణచలేరు. మనం చెప్పుకుంటాము చెన్నారెడ్డిగారి వల్ల గాని, యింకొకరి వల్ల గాని అవుతుందని గాని పూర్వానికి యిప్పటికి ఉన్న వాతావరణంలో రోజు రోజు పెరిగి పోతున్నది. ఒక పుండు పుడుతుంది ఆ పుండు దినదినము పెరుగుతుంది. దేశం అంటే ఏమిటి? ఒక మానవుడు. ఒక దేహం. ఆ దేహానికి కళ్లు కాళ్లు వగైరా అవయవాలు. మన రాష్ట్రంలో ఈ అవయవాలు పోకుండా న్యాయాన్ని రక్షించాలి నాకు రూల్స్ చట్టాలు తెలియవు ఒక సమితిలో 700 రూపాయలు అప్పుయిస్తే మళ్ళీ ఈ రోజులు నాటికి 1400 రూపాయలు కడితే యింకా నాలుగైదు వందలు పగడి ఉంటుంది. మా ఏరియాలో ఆనకట్టలు పడిపోవడం, సైక్లోన్స్ రావడం వల్ల పెండింగ్ అయిపోయి నిలిచిపోయినాయి. రేపు జూన్ 30 వ తారీఖుకు ఎవరైతే పూర్తి మొత్తాలు కట్టేస్తారో అక్కడ మామూలు వడ్డీలు రద్దు చేస్తామని వేశారు అసెంబ్లి మెంబర్స్, పార్లమెంట్ మెంబర్స్. కలెక్టర్స్ డిసైడ్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ పన్నులు, సన్నకారు రైతులు ధాన్యం అమ్ముకోవడం మొదలైనవన్నీ వాయిదా వేయవలసి ఉంటుంది. అందరికీ నమస్కారాలు.

శ్రీ సి హెచ్ రాజేశ్వరావు — అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపైన అభినందన తీర్మానాన్ని అధికారపక్షంవారు ప్రవేశపెట్టారు గవర్నరుగారిని అభినంధించడమంటే-యీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరం నుంచి చేసిన కార్యక్రమాలను, మళ్ళీ వొచ్చే సంవత్సరానికి వారు తలపెట్టిన కార్యక్రమాలను సూచించే గవర్నరు గారి ఉపన్యాసాన్ని అభినందించాలని వారి వుద్దేశం. ఒకసారి సింహావలోకనం చేస్తే-డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారి నాయకత్వంలో ఏర్పడిన యీ ప్రభుత్వం, దాదాపుగా సంవత్సరకాలంగా చేసిన కార్యక్రమాలను బాధ్యతతో, ప్రజలయొక్క దైనందిన సమస్యల పరిష్కారం యొక్క వెలుతురులో పరిశీలిస్తే, యీ ప్రభుత్వం ఏమాత్రం కొత్తదనాన్ని ప్రవేశపెట్టలేదని గత దశాబ్దులుగా కాంగ్రెస్ పార్టీ ఏ పద్ధతిలోనయితే, ఏ సిద్ధాంతాలపై ఆధారపడి, ఏ అధికారబృందపై ఆధారపడి, ఏ పోలీసు సిబ్బందిపైన ఆధారపడి, ఏ పద్ధతులలో తమ పార్టీని నిర్మాణం చేసుకోని, ఏవిధంగా ధనవంతులను బలవంతులను ఆ వర్గాలను తమ పార్టీలో చేర్చుకుని వారిపై ఆధారపడి నడిచే ధోరణి సాగిందో, దానికి స్వస్తివాచకం పలికి సరికొత్త ధోరిణిలో ప్రస్తుతం నడుస్తున్నదని ఎవరయినా అనుకుంటేవారు భ్రమలో వున్నారని చెప్పాలి. దశాబ్దాలుగా యీ కాంగ్రెసు ప్రభుత్వాలు వాగ్దానాలు చేస్తూ ఆచరణలో ఏవిధంగా విఫలమవుతూ 12-20 p.m.

వచ్చాయో ఆ కోవలోనే యీ ప్రభుత్వం కూడా వుందితప్ప దీనికి అంతకంటే ప్రత్యేకత ఏమీ లేదని నేను స్పష్టంగా ప్రజాభిప్రాయంగా నేను గుర్తించినట్లుగా ప్రకటించదలచుకున్నాను. ఈ ప్రభుత్వం వచ్చినతొలి రోజుల్లో. యీ ప్రభుత్వానికి సంబంధించిన శాసన సభ్యులు రాష్ట్రంలోని లక్షలాది, కోట్లాదిమంది హృదయాలను కదిలించి వారి మనసులను కదిలించి, వాది ఆశలను చిగురింపజేసి, వారి సమస్యలను పరిష్కరిస్తామని హృదయపూర్వకంగా వోటు సంపాదించివచ్చిన సందర్భంలో నేను వారిని అభినందించాను, అభినందించకుండా వుండలేము. అభినందిస్తూ, యీ మార్పును దృష్టిలో పెట్టుకొని, ఈ అధికారాన్ని అర్థం చేసుకుని ప్రజాసామ్యంలో ప్రజలు హృదయపూర్వకంగా యిచ్చిన అవకాశాన్ని తీసుకుని, బాధ్యతతో రాష్ట్రప్రజల యొక్క సమస్యలగురించి ఆలోచించి పరిష్కారం చేస్తారని, చెయ్యాలని కోరడం జరిగింది. ఆ సందర్భంగా ప్రతి కార్యక్రమ లోను నేను, నా పార్టీ యీ ప్రభుత్వానికి దోహదం చేసూ, సహకారం చేస్తూ ఎక్కడ పొరబాట్లు జరిగితే అక్కడ వాటి గురించి నిర్భయంగా విమర్శిస్తూ ప్రజాస్వామ్యంలో మీ కార్యక్రమాలకు వుపయోగించే యంత్రాంగావడానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అది వుపయోగపడాలని,అందుకు సహాయపడతామని నేను చెప్పాను, నేను మరొకసారి సభ్యులకు ఆ విషయం జ్ఞాపకం చేస్తున్నాను. ఒక సంవత్సరము గడచిన తరువాత నేను ఆ విధంగా తిరిగి చెప్పే స్థితిలో లేను: ఆ భాషలో మాట్లాడవలసిన అవసరం కూడా లేదని మనవిచేస్తున్నాను ఈ నాడు యీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడమే కాదు, మరచిపోవడమే కాదు, జ్ఞాపకము చేస్తూ వుంటే వదిలించుకుపోవడం, తప్పించుకపోవడం, యీ పద్ధతిలో తయారైందంటే, అయిదేళ్లో పదేళ్లో బ్రతికే పరిస్థితి లేనట్లుగా, కాలక్షేపం చేద్దాంలే, కార్యక్రమాలు సాగిద్దాంలే అనే పద్ధతి, అటువంటి ఆలోచనే కనబడుతున్నది తప్ప, సమస్యలపట్ల బాధ్యతతో యీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని చెప్పడానికి మాత్రం నేను తయారుగా లేను మీకు తెలును యీ నాడు. ప్రజల యొక్క చైతన్యము, ప్రజలయొక్క కోర్కెలు, ప్రజలయొక్క ఆందోళన ఏ విధంగా వుందో మీకు తెలుసు పరిపాలకవర్గము, పరిపాలక బృందము, సిబ్బంది వారు ప్రజల సమస్య పరిష్కారానికి ఏ విధంగా వ్యవహరిస్తుందో దానిపై ప్రజల ఆలోచన ఆధారపడి వుంటుంది. కాని, యీ కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్య పార్టీగా, ప్రజలయొక్క సమస్యలను అర్థం చేసుకున్న బాధ్యత గలిగిన పార్టీగా గ్రామాలకు వెళ్లి, బంజరు భూములను ఆక్రమించుకుని అక్కడ భూస్వాములు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో, ఏ విధంగా దళిత వర్గాలపై, హరిజనులపై నిర్బంధ కాండ సాగిస్తున్నారో. ఏ విధంగా దౌర్జన్యకాండ సాగిస్తున్నారో, దానికి వ్యతిరేకముగా ఇతర ప్రతిపక్షాలతో బాటుగా, వామపక్షాలతో బాటుగా, ప్రజాస్వామ్య శక్తులతో బాటుగా యీ అధికార పార్టీ కూడా క్రిందకు వెళ్ళి, తమ పార్టీ నిర్మాణానికి, గ్రాస్‌రూట్స్‌కు వెళ్ళి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిలబడి, ప్రజల పార్టీగా వ్యవహరించే కార్యక్రమాన్ని గనుక చేపట్టి వుంటే యీ రోజున రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా సమాజములో మౌలికమైన మార్పులు వచ్చి

వుండేవి. కాని, గత సంవత్సర కాలంలో యీ పార్టీ, అధికారంలో వున్న మంత్రులు తప్ప, జిల్లా స్థాయిలో పార్టీ నిర్మాణం చేసుకోలేదు. తాలూకా స్థాయిలో, గ్రామస్థాయిలో నిర్మాణం చేసుకోలేదు. ప్రజలకు సేవచేసే పార్టీగా నిలబడడానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించిన వారుకేరు. వారి పార్టీ గురించి చెప్పవలసిన అవసరము నాకేమిటంటే—మనం ప్రజాస్వామ్యంలో వున్నాం. మీరు, మేము సోదరులము. మా పార్టీ గురించి మీరు విమర్శిస్తుంటారు మీ పార్టీ గురించి నేను విమర్శిస్తున్నాను. ఎందుకంటే— యీ నాడు కోట్లమంది ప్రజలు చైతన్యవంతులు కావాలని, యీ దౌర్జన్య వర్గాలకు, దుర్మార్గవర్గాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాటాల ద్వారా మౌలికమైన మార్పు తీసుకురావాలని కోరుకుంటున్నాము. అలాంటి వారికి మీ పార్టీ నిర్వహి చవలసిన పాత్ర, ప్రసక్తి అవసరం. మీ పార్టీ నడుస్తున్న తీరు ప్రజలకు, ప్రజాస్వామ్యానికి ఏ మాత్రము కూడా అనుకూలముగా లేదని మనవిచేస్తున్నాను. తిరిగి భూస్వామ్యవర్గాలను, ప్రజావ్యతిరేక వర్గాలను దగ్గరకు చేర్చి, దగ్గరకు ఆక ర్షించి, వారితో చెలిమిచేసి, స్నేహం చేసి, వారిని పక్కలో కూర్చుండ బెట్టుకుని తిరిగి యధాప్రకారంగా పెత్తందారి, బూర్జువా భూస్వామ్య పద్ధతిలో రాజ్యాన్ని నడుపుతూ అధికారాన్ని చలాయించడంతప్ప ప్రజాస్వామ్యంలో నమ్మకం కలిగి పేద ప్రజలపట్ల అభిమానంతో ప్రవర్తించే పార్టీగా మాత్రం పని చేయడం లేదు ఈనాడు ప్రజలలో ఎందుకు ఆందోళన వస్తున్నది? ఉదాహరణగా కరీంనగర్ జిల్లాను తీసుకోండి. జగిత్యాల తాలూకా, లేక సిరిసిల్ల తాలూకాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించింది యీ ప్రభుత్వం ఇవాళ కల్లోలిత ప్రాంతాలను యింకా పెంచుకోవచ్చు. ఇంకా అనేక తాలూకాలను ల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించుకోవచ్చును, ఆ విధంగా కనబడుతున్నవి. ప్రత్యేకమైన చట్టాన్ని అమలుజరిపి యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించ వచ్చును. కాని, ఒక సోషియోలాజిస్టుగా, సాంఘిక సమస్యలను అర్థం చేసుకుని, బాధ్యతగా ఆలో చించే వారికి కనబడేదేమిటి? యీ కల్లోలం ఎక్కడను చి వస్తున్నది? ఎవరో కొంతమంది వ్యక్తులు-వారు మార్కిస్టులు కానివ్వండి. లెనినిస్టులు కానివ్వండి, మావోయిస్టులు కానివ్వండి, చైనా భక్తులు కానివ్వండి-ఎవరయినా కానివ్వండి పదిమంది వ్యక్తులు కలిసి జనసామాన్యాన్ని కదిలించలేరు ప్రజలను బజారులోకి తర్మలించి, వారు ఆందోళన చేసేట్లుగా చెయ్యలేరు. తమయొక్క నాయకత్వంలో ప్రభుత్వంపై అవిశ్వాసం కల్పించి ప్రభుత్వంపై పూర్తిగా రోత పుట్టే విధంగా, యీ ప్రభుత్వంతో సహకరించకూడదనే విధంగా చెయ్యలేరు ఎవరో కొంతమంది యీ విధంగా చేస్తున్నారు, చేయిస్తున్నారనుకోవడం పొరబాటు. అక్కడ భూ స్వాములు కొనసాగిస్తున్న దుర్మార్గాలను ఒకసారి గమనించండి. ప్రజలు గుంపుగా భూస్వామి యింటిని తగులబెట్టడానికి వూరేగింపుగా వెళ్లారినడంలో ఎంత నిజం వుంటుందో ఆలోచించండి అక్కడ భూస్వాములు ఏ విధంగా ప్రవర్తిస్తు న్నారు. దోపిడీచేసి, కుటుంబాలు లంచాలు తీసుకుంటూ, ప్రజా పీడకులుగా ప్రవర్తిస్తుంటే ప్రజలు వారిపై తిరగబడడానికి సాధ్యమైంది అప్పుడు మాత్రమే యిది సులభసాధ్యమైందనే విషయం గమనించాలని మనవిచేస్తున్నాను.

12 30 p m. అప్పుడు భూస్వామి ఫైరింగ్ చేస్తే చేస్తాడు. అప్పుడు వీరూ ఫైరింగ్ చేస్తారు. రాళ్లు రువ్వుతారు. ఏమైనా చేస్తారు. ఇదంతా సంఘ వ్యతిరేకమే కావచ్చు. కాని ఈ సంఘ వ్యతిరేకమైన చర్యకు కారణం ఎవరు ? సంఘంలోని దౌర్భాగ్యమైన పరిస్థితి కాదా ? ప్రజాస్వామ్యంలో మనం ఉంటూ తిరిగి భూస్వామి గ్రామాన్ని పరిపాలించే పరిస్థితి కల్పిస్తే ఎట్లా ? వాడి తండ్రి పరిపాలించాడు, తాత పరిపాలించాడు. నైజాం నవాబు వెళ్లిపోయాడు కదా. ఈనాడు చెన్నారెడ్డి గారు నైజాం నవాబు కాదు కదా, జాగీర్దారు కాదు కదా. చెన్నారెడ్డి ప్రభుత్వం కూడా జాగీర్దారు ప్రభుత్వం, నిరంకుశ ప్రభుత్వం అని చెప్పమంటారా? కాదంటే నమ్మమంటారా? ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమే అనాలా? ఐతే ఎందుకు ఇటువంటివి జరుగుతున్నాయి ? మరొక గ్రామంలో — నా నియోజక వర్గానికి చెందిన సిరిసిల్ల తాలూకాకు చెందిన అనుపూరం గ్రామం— హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని తహసిల్దారు, ఆర్ డివో వెళ్లి చేసింది ఏమిటి? చెరువుఉంది. చెరువు ఉంటే మత్తడి ఉంటుంది. దాని నుండి సర్ ప్లస్ నీరు వచ్చి క్రిందకు పడి వాగుగా తయారైన ప్రాంతంలో ఆ వాగుకు రెండు ప్రక్కలా రెండు ఎకరాల భూమిని హరిజనులకు ఇచ్చారు. నేను వెళ్లాను. జనం వచ్చారు ముసలివాళ్లు ఆడవాళ్లు వచ్చారు. వారు గొల్లున ఏడుస్తున్నారు దయచేసి మాకు ఈస్థలం ఇవ్వవద్దు, వేరే స్థలం లేకపోతే పోయే, ఇదిమాత్రం వద్దు, ముసలివాళ్లు వరదలో కొట్టుకుపోతారు, ఆడవారు చచ్చిపోతారు అని వారు చెప్పారు. కలెక్టరుగారికి చెప్పి ఈ స్థలం మాకు రాకుండా చూడండి అని చెప్పారు ప్రక్కనే నాలుగు ఎకరాల మంచి స్థలం ఉంది అది పెద్ద భూస్వామిది ఆయనను ముట్టుకోడానికి కలెక్టరుకు ధైర్యం లేదు. ఆయనను ముట్టుకోడానికి ఎవరూ తయారుగా లేరు. దీనికి డిఎస్ ఐనది, డిడి ఐనది. ఎవార్డు కాబోతోంది. అటువంటి పరిస్థితులలో రైతులు తిరగబడి ఊరేగింపుచేసి ఆందోళనచేసి మేము కలెక్టరును ఘెరావ్ చేస్తాం. డిప్యూటీ కలెక్టరును ఘెరావ్ చేస్తామంటే పోలీసులు, సి ఐ వచ్చి 50 మందిని అరెస్టు చేస్తే పెద్ద తిరుగుబాటుగా ఐతే ఏమి అన్నారు ? నక్సలైట్లు వచ్చి మా ఇంటిమీద దాడిచేసి మమ్మల్ని హత్య చేయడానికి ప్రయత్నం చేయడమే కాకుండా నా భార్యను మానభంగం చేయడానికి పూనుకున్నారని భూస్వామి ఇచ్చిన అప్లికేషను పుచ్చుకుని అక్కడ పదిసార్లు దాడిచేసి 50 మందిని అరెస్టుచేసి 17 కేసులలో దూర్చి త్రిప్పుతుంటే ఏమి అనాలి ? నేను నక్సలైటును కాను, భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన బాధ్యత కల నాయకుణ్ణి. అటువంటి కార్యక్రమాన్ని నేను సంపూర్ణంగా బలపరచలేను. ఎవరైనా హత్యలవంటి హింసా కార్యక్రమానికి పూనుకుంటే నేను వ్యతిరేకిస్తాను. ఐతే, డిప్యూటీ కలెక్టరు చేసిన దానిని ఏమీ అనాలి ? పదిసార్లు చెప్పుకున్నా మార్చడానికి తయారుగా లేరే ? తిరుగుబాటు జరిగి కల్లోలం వస్తున్నదంటే అప్పుడు ఆలోచిస్తామని ఫైలు దగ్గర పెట్టుకున్నారు. మరొక గ్రామంలో భూస్వామి ప్రజాస్వామ్యం అని చెబుతూ కాంగ్రెసు వాదినని చెబుతూ చేసే దుర్మార్గం చెప్పమంటారా? సిగ్గుచేటు ఐనవని మరొక స్త్రీతో సంబంధం పెట్టుకున్నాడు. అన్ని మాటలు చెప్పినప్పటికి వ్యభిచారం వంటివి సంఘంలో లేకుండా పోయాయని చెప్పడానికి ఎవరం సిద్ధంగా లేము ఐతే

ఏమి జరిగింది? ఆ స్త్రీ గర్భవతి ఐనది. ఆమె మరొకని భార్య. అతడు చాకలివాడు. అపనింద వస్తుందనే భయంతో భర్త చాకలివాణ్ణి పిలిచి నీ భార్యను నీ ఇంటికి తీసుకుపొమ్మన్నాడు. అతడు చాకలివాడైనా నీతి కలవాడు, భారతీయుడు. ఆ అన్యాయాన్ని తాను మోయడానికి సిద్ధంగా లేడు. అతడు వ్యతిరేకించాడు. దానితో వాణ్ణి పట్టుకొని ఇంటి ముందు చెట్టుకు కట్టి కొట్టి చిత్ర హింసలు పెట్టి శరీరాన్ని హూనం చేస్తుంటే కొన్ని వందల మంది ప్రజలు వచ్చి తిరగబడ్డారు. ఆయనను పట్టుకుని ఊరేగించారు. ముఖానికి తారు పూసారు. చెప్పుల హారం వేసారు. అందులో నక్సలైటు కార్యకర్తలున్నారు. మిగతా ప్రజలూ ఉన్నారు. దీనిని ఏమి అనాలి? అత్యవసర పరిస్థితి ప్రకటించి నక్సలైట్లను తుపాకీలతో కాల్చి ఇదంతా ప్రజాస్వామ్యం భూస్వామిని వ్యభిచారం చేయి అని చెప్పాలా? లేదు, మేము పైవారం, మాకు సంబంధం లేదంటారా? మేము అతి వాదులను కాదని మితవాదులమ కాంగ్రెసును ఖండిస్తూ కూర్చున్నా ప్రజలు ఆగరు. వారిని పట్టుకునో వీరిని పట్టుకునో తమ సమస్యల పరిష్కారానికి తమ కోపాన్ని ఆగ్రహాన్ని ప్రకటించడానికి ప్రదర్శించడానికి ముందుకు వస్తారు. ఇదే సందర్భంలో నక్సలైట్లు సహకరిస్తున్నారు కొన్ని చోట్ల పొరపాట్లు ఐనప్పటికి కొన్నిచోట్ల న్యాయమైన ప్రజాస్వామికమైన కోరికలు ముందుకు రావడం జరుగుతోంది. చిన మెట్పల్లి. ముతనూరు గ్రామాలలో కూడా అదే పరిస్థితి. ఒక రైతు కూలి తిరుగుబాటు చేసాడని దొరవారికి వ్యతిరేకంగా మాట్లాడారని తీసుకువెళ్ళి ప్రత్యేకమైన సెల్లో నిర్బంధించాడు. ఆయనకు అంత అధికారం ఉంది అన్నమాట తన ఇంట్లో ఖైదు చేసాడు. అతడు బైటకు వచ్చి కక్ష సాధించడానికి పగ సాధించడానికి భూస్వామిని హతమార్చడానికి కుట్రలు పన్నే కార్యక్రమం చేస్తుంటే అది పద్ధతి కాదని మేము అంటాం. ప్రజాస్వామ్యంలో కలిసిమెలసి తిరుగుబాటు చేయాలి తప్ప వ్యక్తిగత హింసావాదం పద్ధతి కాదని మేము అన్నప్పటికి వారు అటువంటి కార్యక్రమానికి పూనుకున్నారు. హింసతో నిండిన సంఘంలో హింసావాదం వస్తున్నది. ఇటువంటి ప్రత్యేకమైన పరిస్థితులున్నప్పుడు కల్లోలిత ప్రాంతమని ప్రకటించి 1948 వ సంవత్సరంలో సర్దారు పటేలో, నైజాం నవాబో కమ్యూనిస్టులను అణచివేయడానికి తయారుచేసిన కల్లోలిత ప్రాంత చట్టాన్ని ఈ నాడు ప్రవేశపెట్టి సిరిసిల్ల, జగిత్యాల తాలూకాలలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. అక్కడ ఉన్న కల్లోలం తొలగించడానికి ఇది పద్ధతి కాదు. నేను చెప్పే మార్గం ప్రజాస్వామ్యమైన మార్గం. ప్రజాతంత్ర పార్టీలు ప్రజా కార్యక్రమాలను క్రిందకు తీసుకువెడితే ఏ కల్లోలం ఉండదు. నేను బహిరంగంగా చెబుతున్నాను — సిరిసిల్ల తాలూకాలో ఐదు గ్రామాలు, జగిత్యాల తాలూకాలో ఐదు గ్రామాలు, మొత్తం పది గ్రామాలు- మొత్తం కరింనగర్ జిల్లా తీసుకుంటే 10—12 గ్రామాలలో ఇటువంటి గందరగోళం జరుగుతోంది. దీనికి కారకులు కొంత మంది కార్యకర్తలు సి.పి.ఎమ్.ఎల్ కు సంబంధించిన ఒకటి రెండు గ్రూపుల వారు. దీనికి అక్కడ ఒక జ్వాల మండుతోంది అంటున్నారు. ఏమైనప్పటికి దీనికి అంతకూ బేసిస్ భూస్వాముల దౌర్జన్యం అని చెబుతున్నాను. నేను అన్నిగ్రామాలకు వెళ్లాను. నేను కమ్యూనిస్టు

పార్టి తరపున బహిరంగ సభ పెట్టాను భూస్వాములు దౌర్జన్యాన్ని ఖండించాను నక్సలైట్లు చేసిన కార్యక్రమాలు ఒకటి రెండు సందర్భాలలో మినహా హృదయ పూర్వకంగా బలపరుస్తూ బైటకు రండి ప్రజాస్వామ్య పద్ధతిలో పోధామని పిలుపు ఇచ్చాను. ఈ నాటికి చెబుతున్నాను, నక్సలైట్లు అన్నంత మాత్రంచేత ఇక్కడ ఎవరూ నక్సల్‌బరీ నుంచి రాలేదు. అక్కడే ఉండే మాదిగ మల్లయ్య, చాకలి పోచెయ్య ఇంకా కొంతమంది యువకులు తొందరగా సమస్యలు పరిష్కారం కావాలని ఆగ్రహంతో ముందుకు ఉరికేవారు, వారిని నక్సలైట్సు అంటున్నాం ఈ సాంఘిక సమస్యను గుర్తించి పరిష్కారానికి పూనుకోవాలి తప్ప కల్లోలిత ప్రాంతం అని ప్రకటించడం కాదని మనవి చేస్తున్నాను వెంటనే సిరిసిల్ల, జగిత్యాల తాలూకాలకు సంబంధించి ప్రకటించిన కల్లోలిక ప్రాంత చట్టాన్ని విత్‌డ్రా చేసుకుని వారికి ప్రజాస్వామ్య హక్కులు కలిగించి ముందుకు తీసుకురావాలని కోరుతున్నాను. ప్రివెంటివ్ డిటెన్షను చట్టం గురించి ఉదయం చర్చకు వచ్చింది దీనిని స్టాట్యూట్ బుక్‌లో అలాగే ఉంచుతామని ముఖ్యమంత్రిగారు అన్నారు ఐదు రాష్ట్రాలలో ఇది అమలులో ఉంది, అందులో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ప్రివెంటివ్ చట్టం ఉండడం వల్ల ఒక బలవత్తరమైన బ్రెన్ గన్‌ను దగ్గర పెట్టుకున్నాను, ఇక నా ప్రాణానికి భయం లేదు అనుకునే పద్ధతి అన్నమాట ఈ భయం ఎంత కాలం అధికార పక్షానికి, ప్రభుత్వానికి ఉంటుందో అంతవరకు ఇలాంటి ఆయుధాలు అవసరమే.

12-40 p m ఆయుధాలు లేకుండా బ్రతకలేరు. బ్రెన్ గన్ దగ్గర పెట్టుకుని పోవాలి. చేసిన కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు జరిపిస్తే ప్రజల సానుభూతి, సహకారాలను పొంది, ప్రజాస్వామ్యములో మరల బ్రహ్మాండమైన బలముతో రావచ్చు కదా. నైతికమైన బలము లేక బలప్రయోగము ద్వారా దండము ఉపయోగించి బ్రతుకగలుగుతున్నారు పార్టీని నడుపుతున్నారు. అధికారాన్ని కాపాడుకోగలుగుతారా? ఇంకే మార్గము లేదని, పి డి. ఆక్టు వుంది, వుంచు కొంటామని అంటున్నారు నక్సలైట్స్ వున్నారట. తీవ్రవాదులు, ఉగ్రవాదులు వున్నారట. కాని వారు వున్నారనీ కాదు. వారు ఎప్పుడూ వుంటారు ఇంకా పెరుగుతారు. అది నశించదు. ఉగ్రవాదానికి, అతివాదానికి, తీవ్రవాదానికి, విప్లవ ఉద్యమములో అనుకూలమైన, అవసరమైన భౌతిక పరిస్థితులు వుంటాయో అంతవరకు వుంటాయి. పెరుగుతాయి, ఇవాళ కాకపోయినా ఆలస్యమైనా కావచ్చు కాని భూస్వామ్య వర్గాలను, పెత్తందారులను, ధనవంతులను కాపాడుతూ బ్రతుకుతామనే పార్టీలు ప్రోసిపార వేసేవరకు వుంటాయి అనే హెచ్చరిక చేస్తూ పి డి ఆక్టును తొలగించే ధైర్యాన్ని ఈ ప్రభుత్వం సంపాదించుకోవాలని మనవి చేస్తున్నాను;

పోలీసు నిర్బంధాలు. నక్సలైట్స్ విషయమే కాదు. అనేక సందర్భాలలో ఈ నిర్బంధ విధానము కొనసాగుతున్నది. మందమర్రికి నేను వెళ్లాను. చూశాను. మందమర్రిలో ఫైరింగ్ జరిగింది నలుగురు కార్మికులు అక్కడి కక్కడ చనిపోయారు. అనేక కథలు చెప్పవచ్చు. నేను అక్కడకు వెళ్లాను.

బెల్లంపల్లి వెళ్ళి అక్కడి కార్మికులతో, నాయకులతో చర్చిస్తే తెలిసిన విషయము యిది. అక్కడ నుంచి బొగ్గును తూకము వేసి లారీలలో వేసే హమాలీలు వుంటారు లారీ లోడ్ చేసిన దానికి రు 100/-లు కూలి యిస్తారు. అక్కడ ఒక దళారీ కూర్చొని లారికి యిచ్చే కూలి రు. 100/-లలో రూ. 40/లు వాడు తీసుకొంటూ వుంటాడు. కూలీలు రోజుకు 100 లారీల వరకు నింపుతారు. 100 లారీలకు 40 రూపాయల చొప్పున 100×40=4000 రూపాయలు సంపాదిస్తాడు. దళారి చుట్టూ 10 మంది వుంటాడు. అట్లా 10 మంది వుంటే గాని దళారి బ్రతకలేదు గూండాయిజం. దళారీ తనకు వచ్చే రు. 4000/లలో రు. 2000/లు వాళ్ళకు యిస్తాడు. మిగతా రు 2000/లు వాడు తీసుకుంటాడు. దీనికి వ్యతిరేకిస్తూ అక్కడున్న కార్మికులు హమాలీల సంఘాన్ని పెట్టుకుందామని కమ్యూనిస్టు నాయకుడు, ట్రేడ్ యూనియన్ లీడరు అయిన అబ్రహాంను వారితో సహకరించాలని అడిగితే నాలుగుసార్లు ఆయన అక్కడ నిలబడి ఈ అకృత్యాన్ని అరికట్టారు, కొంతకాలము ఆగినది కాని తరువాత కొనసాగేటప్పటికి అబ్రిహమ్, తన మిత్రులతో అక్కడకు వెళ్ళగానే కట్టెలతో, గొడ్డళ్లతో వారిపైన దాడిచేశారు కాలు విరిగింది వారిని మంచిర్యాల ఆసుపత్రిలో వేశారు. దావానలంలా ప్రాకినది. కార్మికులంతా సమ్మె చేశారు. అక్కడికక్కడ పెద్ద ఊరేగింపుగా వచ్చారు గల్లంతు జరిగింది గొడవ అయిన తరువాత సినిమా హాలుకు నిప్పు పెట్టారు. రెండు పూరి గుడిసెలు, పెంకుటిల్లు కాలిపోయాయి కల్లు దుకాణము కాలిపోయింది. బ్రాందీ షాపును పగులగొట్టారు. కార్మికులు ఆగ్రహముతో రెచ్చిపోయి ఈ పనులు చేశారు. కార్మికులు ఇళ్ళకు చేరుకునే సమయములో పోలీసులు వచ్చారు వచ్చి ఫైరింగ్ ఓపెన్ చేస్తే నలుగురు కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. 10 మందికి గాయాలు తగిలాయి. ఆనాడు జరిగిన హింసాకాండ సమర్థనీయము కాదు. కార్మికులు అక్కడికక్కడ చేశారు. బొగ్గు గనుల యజమానులకు సంబంధము లేదు. కలెక్టరుకు సంబంధం లేదు మధ్య దళారీలు దోపిడీలు చేస్తూ వుంటే కార్మికులు అల్లరి చేసినందుకు ఆగ్రహముతో పోలీసులు ఫైరింగ్ చేస్తారా ? పోలీసుల ఉద్దేశ్యము ఫైరింగ్ చేయడం కాదు అన్నారు. అక్కడ మేజిస్ట్రేట్ లేరు మేజిస్ట్రేట్ అనుమతి పోలీసులకు లేదు. లారీ చార్జి లేదు. టియర్ గ్యాస్ వదల లేదు, ప్రతిదానికి పోలీసులకు పైరింగ్ అలవాటు అయిపోయిందా ? ఇది సులభమైన మార్గమైనది. ఇదే సమస్యా పరిష్కారానికి సులభ మార్గమనుకొనే ప్రభుత్వాన్ని ఏమి అనుకోవాలి ? ఇది పద్ధతి కాదని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. దీనికి వ్యతిరేకంగా కార్మికులలో ఐక్యత కొనసాగుతుందని మనవి చేస్తున్నాను. ఇవాళ ఉదయం చర్చలలో వచ్చింది. మదనపల్లి విషయం కాని, తాడేపల్లిగూడెంలో గాని పోలీసులు విచక్షణా రహితముగా దిగజారుతున్నారు. పోలీసులలో మొరేల్ కాపాడాలి కదా, రేపు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పోలీసులో మొరేల్ లేకపోతే ఎట్లా అని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ప్రజాస్వామ్యములో పేద ప్రజలను, ప్రజల పార్టీలు, ప్రజా సంఘాల పట్ల బాధ్యత జ్ఞానములేకుండా, వారికి తోచినదే, వ్యభిచారము చేసినా, అవమానము

చేసినా, కార్మికులపైన ఫైరింగ్ ఓపెన్ చేసినా, విద్యార్థులమీద దాడి జరిపినా, లాఠీ ఛార్జి జరిపినా పోలీసును విమర్శిస్తే పోలీసులలో మొరేల్ పోతుంది మొరేల్‌ని కాపాడాలి అని చెప్పడం అది బూజు పట్టిన సిద్ధాంతము ఇదే సిద్ధాంతాన్ని నైజామ్ నవాబులు చెప్పారు ఇదే సిద్ధాంతముపై 30 సంవత్సరాలు కాంగ్రెసు పార్టీ పాలన చేసినది. అందువల్ల ప్రభుత్వము చూడవలసినది పోలీసు మొరేల్ ఒక్కటే కాదు. సామాన్య ప్రజల మొరేల్ చూడాలి. మొదట నుంచి పోలీసు అంటే ప్రజలకు కోపము వుంది. వందల సంవత్సరాలనుంచి కోపము వుంది. ప్రజలలో వున్న ఆ కోపాన్ని తొలగించారా? తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నారా? తీసుకుంటామని చెబుతున్నారు. అడుగడుగునా చెబుతున్నారు. ప్రజలు తిరుగుబాటు చేసి ఆగ్రహముతో పోరాడితే తుపాకులతో సమస్యను పరిష్కారము చేస్తామంటే పోలీసు మొరేల్ పెరగదు. ప్రజలు భయపడరు. తారాస్థాయిన వున్న నైతిక బలము క్రిందకు పోతున్నదని చెప్పక తప్పదు.

ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు తమ షష్టిపూర్తిని చేసుకున్నందుకు నేను కూడ ఒక సందర్భములో వారిని అభినందించాను. కాని అది చర్చనీయాంశముగా మారింది. షష్టిపూర్తి ఉత్సవమును చర్చనీయాంశముగా, రాష్ట్ర వ్యాప్తముగా మారిపోవడానికి కారణము ప్రతిపక్షాలా? ప్రతిపక్షాలు కారణము కాదు. వారు ప్రతిపక్ష నాయకుడిగా ఎన్ని అవకాశాలు ఉపయోగించారో నాకు బాగా తెలుసు. ఆయన సమర్థుడైన ప్రతిపక్ష నాయకుడుగా పని చేశారు. అందువల్ల ప్రతిపక్షాలవారు చేస్తే ఇది రాదు వారు చేసిన పొరపాటు అని మనవి చేస్తున్నాను. 18వ శతాబ్దిలో ఒక పండితుడు అన్నారు బాలుడుగా కన్న కలలు సామాన్య మానవుడిగా అనుభవించడమే జీవితము అన్నారు బాలుడుగా అనేక కలలు కనవచ్చు. కిరీటాలు ధరించవచ్చు చక్రవర్తి కావచ్చు. సైన్యాన్ని కల్గివుండవచ్చు. అదంతా 18వ శతాబ్ది సత్యము కావచ్చు. 20వ శతాబ్దిలో వున్నాం. నాగరికత పెరిగింది. సంస్కృతి విలువలు మారిపోయాయి భారత జాతి చరిత్రలో రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, మహాత్మాగాంధి, తిలక్ వంటి నాయకులు వారి రాజకీయ సిద్ధాంతాలలో ఏలాంటి పొరపాట్లు, ధోరణులు వున్నప్పటికి, వారిపట్ల భౌతిక విలువలలో, సిద్ధాంతాలలో వ్యతిరేకత వున్నప్పటికి వారు మానవులుగా, దేశముయొక్క సంస్కృతి పరంపరను కాపాడే అపర మానవులుగా ఈ దేశముయొక్క విలువలను తయారు చేశారు. సామాన్యులుగా బ్రతకాల, గుడ్డలు కట్టుకొనడములో నిత్యము తీసుకునే ఆహార విలువలలో, ప్రయాణ పద్ధతులలో, అన్నింటిలో సామాన్య మానవులుగా వుండాలనే సిద్ధాంతముతో 50 సంవత్సరాలు బ్రతికినా, 70 సంవత్సరాలు బ్రతికినా వారి చరిత్రను సువర్ణాక్షరాలలో వ్రాయించుకొని పోయారు. వారి చరిత్రకు మసిపూసేదియిది. తులాభారమట. చెన్నారెడ్డిగారంటే వ్యక్తిగతముగా నాకు వ్యతిరేకత లేదు. వారు స్నేహితులు. అతిసమర్థుడు. అధికారములో సమర్థులు అని గుర్తించినా మానవమాత్రుడు. మొదలు మానవులుగా బ్రతికాలి. తరువాత దైవత్వము సంపాదించుకోవాలనే సిద్ధాంతము ఏమి అయినది?

చెన్నారెడ్డిగారు పూజారి కూడా. ఆయనకు దైవం ఆ విధంగా బోధన చేస్తుందనుకోను. అది సరైన పద్ధతి కాదు. ఈ దేశాన్ని కాపాడాలంటే రాజకీయాలలో వున్న వ్యక్తులు తమ జీవితాన్ని, తమ ఆస్థిని, తమ సంపాదనను అడుగడుగునా ప్రజలకు చూపిస్తూ వుండి వారి విశ్వాసాన్ని పొందాలి తప్ప లేకపోతే వారి బ్రతుకులు పాడు బ్రతుకులు అవుతాయి వారి బ్రతుకులు ఆదర్శవంతంగా వుండవు. షష్టిపూర్తి కార్యక్రమాన్ని ఒక కుటుంబ విషయంగా, మిత్రుల విషయంగా పరిమితం చేసివుంటే మాకు అభ్యంతరం వుండేదికాదు. దానికి తులాభారమా ? దానిలో అవకాశవాదులు డబ్బు సంపాదించుకున్నారు. డబ్బు మాఫీ చేయించుకున్నవారు వున్నారు. ఎంతో మంది తమ స్వార్థం కోసం, పనులు చేయించుకోవడం కోసం చెన్నారెడ్డిగారి చుట్టూ మూగితేవారు బెల్లం అయి కరిగిపోయారు దానికి కారణం ఎవరో కాదు' దానికి కారకులు చెన్నారెడ్డిగారే. ఆ బాధ్యతను వారు గుర్తించాలి. వారు పందిమాగదుల వలలో చిక్కుకుని వారి విద్యుక్త ధర్మాన్ని, ఈ దేశ సంస్కృతిని, నాగరికతను, రాజకీయ విలువలను దిగజార్చారని విమర్శిస్తూ ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఆచరణలో ఆయన దిద్దుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. 12-50 p.m.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, తమ ప్రక్కన వున్న ఆఫీసర్స్ గ్యాలరి ఖాళీగా వున్నది. మేము చెప్పే విషయాలు మంత్రులు నోట్ చేసుకున్నా ఆఫీసర్లు తమ తమ డిపార్టుమెంటులకు సంబంధించిన విషయాలను నోట్ చేసుకోవడం సాంప్రదాయంగా వుంది. ఇప్పుడు గ్యాలరీలో ఒక్క ఆఫీసరు కూడాలేరు ప్రభుత్వం నడపవలసిన పద్ధతి ఇది కాదు. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు ఈ సభలో హామీ ఇచ్చారు. సభ్యులు చెప్పిన విషయాలకు సభలో సమాధానం చెప్పడం సాధ్యం కానప్పుడు ఆ సభ్యుడు రైజ్ చేసిన లేవనెత్తిన విషయాల గురించి తరువాత సమాధానం పంపుతాము అని సమాధానం ఇచ్చినప్పుడు ఇక్కడ ఆయా డిపార్టుమెంటుల ఆఫీసర్ను లేకపోతే ఎలా సమాధానం ఇస్తారు ? ఏ విధంగా వారిచ్చిన హామీని నిలబెట్టుకుంటారు ?

Mr. Deputy Speaker :—All the concerned officers of Departments are here. As all the officers will not be accommodated in the small gallery, they are sitting in the balcony They are all responsible officers here and they are taking the notes. That gallery is exclusively meant for officers.

Sri P. Sundarayya :—Thank you very much.

Sri M. Venkaiah Naidu :—Are the Superintendents, U.D.C., and L.D.Cs all officers ?

Mr. Deputy Speaker :—They are part of the Government.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—అధ్యక్షా, మా పార్టీ ప్రభుత్వ బాధ్యతలను చేపట్టి దాదాపు ఒక సంవత్సరం అయింది. ఇంతవరకూ ఈ ప్రభుత్వం ఏమీ చేసింది. ఏమి చేయబోతున్నది అనే విషయాలు సింహావలోకనం చేసుకోవడానికి గవర్నరుగారి ప్రసంగం ద్వారా చక్కని అవకాశం వచ్చింది అందువల్ల మనం ఉద్దేశాలు లేకుండా సావధానంగా విషయాలను చర్చించుకుందాము. ప్రతిపక్షాల వారు విమర్శించవచ్చు కాని ఆ విమర్శలు నిర్మాణాత్మకంగా వుండాలి. ప్రభుత్వం మంచి చేస్తే మంచి చేసిందని చెప్పే ధైర్యం వుండాలి అట్లా చేయకపోతే వారి బలహీనతే బయటపడుతుంది కాని మాకు వచ్చే లోటేమీలేదు.

మా జిల్లా, విశాఖ జిల్లాకు సంబంధించి ఈ ప్రభుత్వం ఏమి చేసిందనేది పరిశీలిస్తే గత 30 సంవత్సరాల నుండి ఆగిపోయిన ఎన్నో పనులను, ఎన్నో సమస్యలను చేసింది, తీర్చింది. క్రిందటిసారి గవర్నరుగారి ప్రసంగంపైన ప్రవేశపెట్టిన అభినందన ప్రసంగాన్ని సెకండ్ చేస్తూ నేను కొన్ని సూచనలు చేశాను. అక్కడ నగర పాలక సంస్థ అవసరం అని నేనప్పుడు చెప్పాను అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి కాన్‌స్టిట్యూట్ అయింది. అది చక్కగా పని చేస్తున్నది. విశాఖ పట్టణంలో ఎన్నో పరిశ్రమలు పెరుగుతున్నాయి రవాణా సౌకర్యాలు అవసరం అని నేను చెప్పాను. బస్సులను నేషనలైజ్ చేయడం జరిగింది విద్య విషయంలో బెజవాడలో 14, గుంటూరులో 8 కాలేజీలు వున్నాయి. కాని విశాఖపట్టణంలో అయిదు కూడా లేవు. క్రిందటి సంవత్సరం 2500 మందికి చదువుకోటానికి అవకాశం లేకపోయిందని నేను చెప్పాను. ఎక్కడో దూరంగా వున్న వి. ఆర్. కృష్ణ కాలేజిని విశాఖపట్నంకు తీసుకొచ్చారు. భవనాలు కట్టటానికి ఏర్పాటు అయింది. క్రిందటి సంవత్సరం ఒక జ్యూనియర్ కాలేజి పెట్టారు, ఈ సంవత్సరములో రెండు మూడు పెట్టడానికి ప్రయత్నం జరుగుతున్నది మునిసిపాలిటీవారు 3 కోట్ల రూపాయలతో రోడ్లు బాగుచేసి, పరిశుభ్రంగా వుంటానికి 8 కోట్ల రూపాయల ఖర్చుతో అండర్ గ్రౌండ్ డ్రయినేజి స్కీముమ తీసుకున్నారు. కొత్త మునిసిపల్ భవనం, ఆడిటోరియం ఇవన్నీ చేపట్టారు. అన్నిటికంటె ముఖ్యమైనది మురికివాడలను బాగుచేయడం. మా పట్టణంలో 85 మురికి వాడలు వుంటే వాటిలో 30 ని నోటిఫై చేశారు. త్వరలోనే భూమి ఎక్వైర్ చేసి ఇండ్ల నిర్మాణం ప్రారంభించబడుతుంది. తమిళనాడుకు సేలంలో స్టీల్ ప్లాంటు రాగానే మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పట్నాయక్‌గారు కాదన్నా ప్రెసిడెంటును ప్రధానమంత్రిగారిని ఒప్పించి, వారిని అంగీకరింప చేశారు వచ్చే ఏప్రిల్, మే నెలనాటికి విశాఖపట్టణంలో స్టీల్ ప్లాంట్ కార్యక్రమం ప్రారంభమవుతుంది

పోలవరం బరాజ్ ఎంతో ముఖ్యం. ఎందుకంటే రామ్మూర్తి పంతులుగారు గత 30 సంవత్సరాలనుండి గోదావరి నీరు మా జిల్లాకు తరలించాలని ప్రయత్నంచేస్తే యింతవరకు రాలేదు ముఖ్యమంత్రిగారు మొదట్లో శటవటాయించినా 550 కోట్లు అవుతుంది, యిది అంతా ఎక్కడ అవుతుందని అన్నా తరవాత కట్టడానికి క్లియరెన్సు కొరకు ప్లానింగు కమీషను వారికి సి డబ్లు. పి. సి వారికి పంపించారు. మా జిల్లాకు సంబంధించినంతవరకు అన్ని రంగాలలో చాలా ప్రోగ్రెస్ కనబడతున్నది పల్లెల్లో యీమధ్య 12 వేల గృహాలు బీద ప్రజలకొరకు నిర్మించారు మా కలక్టరుగారు చక్కటి లే అవుట్ వేసి రెండువందల రూపాయలతో చిన్న చిన్న కాటేజెస్ నిర్మించారు వాటరు సప్లయి చేశారు, రోడ్డు వేశారు, డ్రేనేజ్ వేశారు, చక్కటి యిండ్లు, వెలుతురు, నీరువచ్చే విధంగా నిర్మించారు ప్రతివారికి యీ సౌకర్యం కలిగిస్తే ఎంతో బాగుంటుంది అని చేయడం జరిగింది. ఏ భూస్వామివద్దనో వుండి వాడు పెట్టింది తినుకుంటూ కొట్టములో పడుకునే జీవించే అతి గతి లేనివారికి యిండ్లు యిచ్చారు, రెండు కొబ్బరిచెట్లు యిచ్చారు, గేదె యిచ్చారు, దాదాపు వేయి రెండువేల రూపాయలవరకు సహాయం యిచ్చారు. మా జిల్లాలో ఆ విధంగా బాగా జరుగుతున్నది కాదని ఎవరైనా అంటే మనలను మనము మోసము చేసుకున్నవారము అవుతాము.

రోడ్డు చాలా అవసరం ప్రసూతి వైద్యంకొరకు పట్టణాలు పోవాలన్నా, లేక పండించిన పంట మార్కెటుకు రావాలన్నా రోడ్డు అవసరం. ప్రతి పల్లెను పట్టణముతో కలపడానికి ప్రయత్నం చేస్తున్నారు రవాణా సౌకర్యాలు పెంచుతున్నారు ప్రతి పల్లెకు బస్సు సౌకర్యము కలిగించాలని ఆర్. టి. సి. వారు ప్రయత్నం చేస్తున్నారు.

మూడవది మంచినీటి సౌకర్యం. మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యముకొరకు యునెస్కోద్వారా మూడు వందల కోట్ల రూపాయల బృహత్ పథకం చేపట్టారు. అయితే దానిని త్వరగా అమలుజరుపుతారని నమ్ముతున్నాము. ఇవి చేసిన తరువాత ప్రతి పల్లెకు యీ సౌకర్యాలు వుంటాయని నమ్ముతున్నాను.

పోతే టౌన్సులో పల్లెల్లో కూడ యిండ్ల కొరత జాస్తిగా వుంది, పల్లెల్లో 50 వేల యిండ్లు పట్టణాలలో 50 వేల యిండ్లు కడతామంటున్నారు. కట్టవలసిందే. మన రాష్ట్రానికి సంబంధించి కోటి యిండ్లు కడితేగాని లాభంలేదు. లక్ష చొప్పున కడితే సంవత్సరాలు పడుతుంది. ఈలోగా పాపులేషను పెరుగుతుంది. ఎప్పుడు అవుతుంది ? ఇందాక నేను చెప్పినట్లు మా వైజాగ్ కలక్టరు చేసినట్లుగా చిన్న చిన్న కాటేజెస్ ప్రతివారికి సంవత్సరానికి పది లక్షల చొప్పున కడితేగాని లాభంలేదు. ఒక జిల్లాలో ప్రభుత్వ సహాయం లేకుండా 12 వేల యిండ్లు కట్టారు. ప్రభుత్వం చేపడితే వచ్చే 5 సంవత్సరాలలో ప్రతివారికి ఆరోగ్యంగా వున్నటువంటి గుడిసెను ప్రసాదించడం కష్టంగా వుండదు. ఆ కార్యక్రమము చేపట్టాలని మనవిచేస్తున్నాను,

ఇక రెండున్నర ఎకరాల పల్లానికి అయిదు ఎకరాల మెట్టకు శిస్తు మాఫీ చేశామన్నారు.

దానిమీద ఎంతోమంది ఎన్నో విధాల చెప్పారు. క్రిందటిసారి ముఖ్యమంత్రిగారు చెబుతూ మాఫీ చేసింది కరక్టే, కాని తర్వాత, ముత్తాతల పేర్లు వుంటే వారికి లాభం రావడం లేదు, కలక్టర్లకు అధికారము యిచ్చామన్నారు, విలేజ్ ఆఫీసర్స్‌కు రికార్డు తెలుస్తుంది ఒకవేళ అటువంటివారి వద్ద నుండి వసూలు చేస్తే తిరిగి యిచ్చివేస్తామని చెప్పారు. దానికి అభినందిస్తున్నాను.

ఇక సమగ్రమైన ఆర్థిక కార్యక్రమాలు చేపట్టామన్నారు ఆ ఆర్థిక కార్యక్రమాలు సమితంగా విపరముగా చెప్పలేదు తెలుపాలి విద్యుత్ విషయం మొత్తము దేశములో గాని సౌత్ యిండియాలో గాని మన రాష్ట్రము వెనుకబడి వుంది. ఉన్న విద్యుత్‌ను పూర్తిగా వాడుకోనక యితర రాష్ట్రాలకు యిస్తున్నాం. మనము ఏ స్థితిలో వున్నాము. హర్యానా, తమిళనాడులో ప్రతి పల్లెకు విద్యుత్ వచ్చింది ఇంటింటా ఎన్నో పరిశ్రమలు వెలిశాయి మనకంటే పది రెట్లు ఎలక్ట్రిసిటి వారికి వున్నా అది చాలడం లేదు మనము ఎందుచేత వుపయోగించుకోవడం లేదు? ఒక వ్యవసాయం వల్లనే స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ అధికము అవుతుంది అనుకుంటే సరిపోదు పారిశ్రామికీకరణ జరుగనిదే మన స్టాండర్డు ఆఫ్ లివింగ్ అభివృద్ధి చెందదు. అందుచేత పరిశ్రమలమీద కేంద్రీకరించాలి. మా జిల్లాకు సంబంధించినంతవరకు బాక్సయిట్ నిలవలు వున్నాయి ఒరిస్సాకన్నా ఎక్కువ వున్నవి అల్యూమినియం ప్లాంటును మొత్తం ఒరిస్సాకు తీసుకుపోవాలనే ప్రయత్నం జరిగింది మన ప్రయత్నం వల్ల యిక్కడ ఒకటి అక్కడ ఒకటి పెడుతామని బిజూ పట్నాయక్ గారు నాతో చెప్పారు ఈ మధ్యన ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం వచ్చినప్పుడు ప్రకటన చేశారు, అది ఆందోళన కలిగించింది. దేశానికంతటకు సంబంధించిన పరిశ్రమ, నేను ఎలక్ట్రిసిటి చీప్‌గా ఎందుకు ఇవ్వాలి అని అడిగారు. మహారాష్ట్ర చూడండి తమిళనాడు చూడండి, పంజాబు చూడండి, ఒరిస్సా చూడండి. పరిశ్రమలను ఎట్రాక్టు చేయడానికి ల్యాండు వూరకనే యిస్తున్నారు, ఎలక్ట్రిసిటి, నీరు చీప్ రేట్సుతో యిస్తున్నారు. ఇది చిన్న పరిశ్రమ కాదు అల్యూమినియం యిండస్ట్రీకి 3500 కోట్ల దాకా యిన్వెస్టుమెంటు సెంట్రల్ గవర్నమెంటు వారు యిస్తున్నారు ఎలక్ట్రిసిటి వారిదే, మనకు థర్మల్ స్టేషన్సు కావాలంటే సెంట్రల్ గవర్నమెంటే డబ్బు యిస్తున్నది. అందుచేత వెనుకాడరాదు ఈ విషయమై ముఖ్యమంత్రిగారు రీ కన్సిడరు చేయాలని యిటువంటి యిండస్ట్రీని పోగొట్టుకోకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

మా విశాఖపట్నం జిల్లా అమిత వేగంగా విస్తరిస్తున్నది. 80 లక్షల ఆదాయం వున్నదానిని కార్పొరేషను చేశారు. ఈనాడు ఏడు కోట్ల ఆదాయం వుంది. కార్పొరేషను చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు ఉత్తరాన, దక్షిణాన చూడండి. కొచ్చిన్‌లాంటి చిన్న వూర్లలో కార్పొరేషన్సు వున్నవి మా వద్ద కాల్‌టెక్స్, కోరమండల్ పోర్టు ట్రస్టు వున్నవి వారితో సమస్థాయిలో చర్చలు జరుపాలంటే స్టేటస్ సరిపోవడం లేదు అందువలన దానిని వెంటనే కార్పొరేషను చేయవలసిన అవసరము వుంది. పట్టణము యొక్క

సరిహద్దులను విస్తరింప చేయాలి ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము తప్పని సరిగా యీ సెషనులో బిల్లును తీసుకువస్తారని అనుకుంటున్నాము

సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద ప్లానింగ్ అండ్ డెవలప్ మెంటు బోర్డులను పెట్టారు—బేక్ వర్డు ఏరియాస్ ను డెవలపు చేయడానికి చాలా సహాకరిస్తాయి అని. మా దురదృష్టమేమో భాగ్యవంతులైన వెస్టు గోదావరి, గుంటూరు, కృష్ణాలతో మమ్ములను కలిపారు 2 తాలూకాలు మరో జిల్లావి ఆరు తాలూకాలు బేక్ వర్డు ఎరియాస్ గా ప్లానింగు కమిషను డిసిషను ప్రకారం నిర్ణయించారు బేక్ వర్డు ఏరియా కానటువంటి గుంటూరుజిల్లా వారిని చైర్మన్ చేశారు ఎట్లా సాంఘిక న్యాయం జరుగుతున్నదో ఒక యిన్ స్టాన్స్ చెబుతాను. క్రిందటిసారి ఒక కోటి రూపాయలు వయ్యర్ ఎడ్యుకేషను కొరకు ఎలాట్ చేస్తే 95 లక్షలు గుంటూరు వద్ద వున్న యూనివర్శిటికి యిచ్చారు. అది బేక్ వర్డు ఏరియా కాదు. ఈ ఫండ్సు దుర్వినియోగం చేసి వుండకూడదు శ్రీకాకుళంలో పి జి. సెంటరు కొరకు-స్టార్వింగ్ ఫర్ ఫండ్సు-అలాగే ఆంధ్ర యూనివర్శిటిలో ఫండ్సు లేవు. అందుకని ఈస్టు గోదావరి, వైజాగ్, శ్రీకాకుళం లో కలిపి నార్తు ఆంధ్ర ప్లానింగు అండ్ డెవలపు మెంటు బోర్డును కానిస్టిట్యూట్ చేయాలి.

ఇక ఎన్ జి.ఓ. లు చాలా రోజుల నుండి బాధ పడుతున్నారు. ప్రతి స్టేటు లోను సెంట్రల్ గవర్నమెంటు లోను కూడ రిటైరుమెంటు ఏజ్ 58 ఏండ్లు వుంటే మన వద్ద మాత్రం 55 ఏండ్లకు ఎందుకు రిటైరు చెయ్యాలి? ఎందుకు వెనుకబడుతున్నాము ఎంతోమందికి అవకాశాలు పోతున్నాయి. జగజ్జీవన్ రాం గారు సెలవిచ్చారు. ఇక్కడ ఎందుకు 55 ఏండ్లు వున్నాయన్నారు అందుచేత గవర్నమెంటు వెంటనే 58 సం. రిటైర్ మెంటు ఏజ్ గా ఫిక్స్ చేయాలి వీరి అనుభవాలను ఉపయోగించుకొని మన రాష్ట్రమును డెవలప్ చేయాలి. ఓల్డు ఏజ్ పెన్షన్స్ స్కీము వుంది. 70 సం. వున్న వారికి ఓల్డు పెన్షను ఇస్తే ఎలాగా? అప్పటి వరకు ఎవరు బ్రతుకుతారు? 55,57 సవంత్సరములు అయిన, తరువాత మనిషి ఉద్యోగమునకు పనికిరాడని రిటైర్ చేస్తున్నాము, అందుచేత ఆ 55 సంవత్సరములు ఉన్న వారికి ఓల్డు ఏజ్ పెన్షను ఎందుకు ఇవ్వరు? ఆ విధముగా ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మనకు శ్రీశైలం ప్రాజెక్టు వస్తున్నదీ. అక్కడ పురావస్తు విశేషం ఎంతో ఉంది. అమెరికాకు చరిత్ర లేకపోయినా యూరప్ నుంచో, ఈజిప్టునుంచో ఎంతో ఖర్చుపెట్టి పురావస్తువులని తీసుకొని వెళ్ళి జాగ్రత్త పెడుతున్నారు. మన దేశంలో ఉన్న పురావస్తువులను మనం ముంచి వేయడం మంచిది కాదు. ఎంత ఖర్చు అయినా సరే వాటిని మెట్ట ప్రాంతాలకు తీసుకొని వెళ్ళి జాగ్రత్త చేయాలని మనవి చేస్తున్నాను.

వైద్య సహాయం విషయంలో నాకు ఎంత శాటిస్‌ఫాక్షను లేదు. బ్రిటన్‌లో లాగ ప్రతి మనిషి హెల్తు ఇన్‌స్యూరెన్సు ఉండాలి అలాగ ప్రతి ఫ్యామిలీ కవర్ కావాలి. దానివల్ల ఉద్యోగం లేని డాక్టర్సుకు ఉద్యోగాలు వస్తాయి. ప్రతివాడికి జబ్బు చేస్తుందని భయం లేకుండా ఉంటుంది. మనకు వివిధ రకాలైన వైద్య విధానాలు ఉన్నాయి. ఇవన్నీ జబ్బును బాగు చేయ డానికే కదా కాబట్టి వీటన్నింటిని ఒక రిసెర్చి స్టేషను పెట్టి ఏ మందు ఏ రోగానికి బాగుంటుందో రిసెర్చి చేస్తే వైద్య విధానంలో ఉత్కృష్ట స్థానానికి రావచ్చు. మనం ఆ విధంగా చేయడం లేదు. కాబట్టి ఇప్పటికైనా ఆ పని చేస్తారని నమ్ముతున్నాను.

గిరిజనులకు పర్మనెంటుగా ఏమీ చేయడం లేదు. నేను విశాఖపట్టణంలో సోషల్ వెల్ఫేరు మినిస్టరుగారితోను. కలెక్టరుగారితోను డిస్కస్ చేస్తాను ఇప్పుడు కాఫీ తోటలు వేస్తున్నారు. దానివల్ల వారికి కూలి వస్తుంది ఆ తోటల వారు బాగా అభివృద్ధి చేస్తారు. ఇటువంటి కార్యక్రమం చేస్తే వారికి బాగా లాభం కలుగుతుంది ఇటువంటి కార్యక్రమం మనం పెద్దఎత్తున తీసుకుంటే పర్మనెంటుగా గిరిజనులకు ఏమైనా చేయడానికి అవకాశం ఉంటుంది గిరిజనులు చాలా తెలివైన వారు, బలమైన వారు వారికి సరైన పోషకాహారం లేక ఆ విధంగా ఉన్నారు. గిరిజన పిల్లలను ఇక్కడికితీసుకొనివచ్చి ఎడ్వాన్స్‌డు స్కూల్సులో పెడితే చాలామంది ఫస్టు వచ్చారు. మన పిల్లలకు లేజీనెస్ ఎక్కువైపోయింది. వారు కష్టపడి చదువుతున్నారు, పైకి వెళ్లాలి అనుకుంటున్నారు కాబట్టి వారికి పర్మనెంటుగా ఏమైనా చేయాలి.

లా అండ్ ఆర్డరు విషయంలో శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు, తదితరులు చెప్పారు. లా అండ్ ఆర్డరు అంటే ప్రతి మనిషికి ఒక పోలీసును పెడతారా? జనరల్‌గా శాంతిభద్రతలు ఉన్నాయా లేదా బిహారులో సెంట్రల్ గవర్నమెంటు ఆస్తులను తగులబెడుతున్నారు. శ్రీమతి ఇందిరా గాంధిని అరెస్టు చేసినప్పుడు మేము ఎవరి మీదా ఒక్క రాయిని కూడా విసరలేదు. ఇక్కడ శాంతిభద్రతలు లేవా? బిహారులో బడుగు ప్రజలను కాపాడలేక తుపాకులు ఇస్తాము అంటున్నారు. అంతర్యుద్ధాలు లేపుతున్నారు. అక్కడ శాంతిభద్రలు ఉన్నాయా? ఇక్కడ శాంతిభద్రతలు లేకపోవడం ఏమిటి, ఇక్కడ ఏమి జరిగిందని అడుగుతున్నాను. ఈ మధ్య ఎమ్.ఎల్.ఎ క్వార్టర్సులో ఒక సంఘటన జరిగింది. అది చాలా విచారకరం. ఇప్పటికైనా అక్కడ ఒక పోలీసు అవుట్ పోస్టును పెట్టండి. ఢిల్లీలోని ఎమ్.పి క్వార్టర్సులో ఎమ్.పిలు అందరూ ఉంటారు. అక్కడ ఎప్పుడూ పోలీసులు కనిపిస్తూ ఉంటారు చిన్న సంఘటన ఏమి జరిగినా అక్కడ 10 మంది పోలీసులు ఉంటారు. ఇక్కడ ఎమ్.ఎల్.ఎ కార్టర్సులో వీరు చేసిన సెక్యూరిటీ ఏమిటంటే పోయేదారికి తాళం వేసారు. చుట్టుతిరిగి పోతే రిక్షాలకు డబ్బు ఎక్కువ అవుతుంది. దానివల్ల మాకు ఇబ్బంది కలుగజేసారు కాని లాభం ఏమీ కలుగలేదు. ఆ మధ్య 4 రోజులు పోలీసులను పెట్టారు కాబట్టి అక్కడ ఒక పోలీసు అవుట్ పోస్టును పెట్టమని మనవిచేస్తున్నాను.

ఇన్ని మంచి పనులు చేసిన తరువాత గవర్నరుగారి ప్రసంగం ఎంతో గంభీరంగా ఉండవలసింది, ఉత్సాహంగా ఉండవలసింది. అది సంఘ కార్యదర్శి చేసిన రిపోర్టులాగ ఉంది కాని గంభీరంగా మన ఎచీవ్ మెంటును చెబుతూ ఉండేదిలాగ కనిపించడం లేదు. ఈ సారి అయినా జాగ్రత్త పడతారని ఆశిస్తున్నాను ముఖ్యమంత్రి పబ్లిక్ ప్లాట్ ఫారాలమీద చేసిన వాగ్దానాలను ఆర్డర్లుగా స్వీకరించాలని అన్న విషయంమీద చాలా గభస జరిగింది. నేను పబ్లిక్ ప్లాట్ ఫారాలమీద చేసిన వాగ్దానాలన్నీ కూడా ఆఫీసర్లు నోటు చేసుకొని వెంటనే వాటిపైన శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను చాలా సంతోషించాను తరువాత కలెక్టరును అడిగితే చీఫ్ మినిస్టరు స్పీచ్ ఇచ్చాడు కాని ఆర్డరు ఏదని అంటాడు. కాని ముఖ్యమంత్రిగారు అక్కడ మాట్లాడుతూ బస్ లను నేషనలైజు చేస్తామని, అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ చేస్తామని స్టేట్ మెంటు ఇవ్వడంతోనే కలెక్టరుగారు చర్య తీసుకున్నారు తొందరగా జరగడానికి ఇది ఒక సాధనం. ఇది డిక్టేటర్ షిప్ కాదు. నాకు ఒక చిన్న కథ గుర్తుకు వస్తున్నది. ఒక గ్రామంలో ఒక పులి పడిందట. ఈ విషయం గురించి గ్రామాధికారులు రెవిన్యూ ఇనస్పెక్టరుకు పంపిస్తే రెవిన్యూ ఇనస్పెక్టరు తహశీల్దారుకు, కలెక్టరుకు రిపోర్టు పంపిస్తే అక్కడినుంచి సెక్రటేరియట్ కు ఫైలు వెళ్ళిందట అక్కడనుంచి వారు ఇది ఆడ పులా, మగ పులా, ఎప్పుడూ వచ్చింది, ఎంత ఎత్తు ఉంటుంది అని వ్రాసి ఆ కాగితమును క్రిందకు పంపి చారట. ఇది తిరిగేటప్పటికి ఆ గ్రామం ఖాళీ అయిపోయింది. ఆ విధంగా ఆలస్యం అయితే ఏ పనీ సాధించలేము. ఆ విధంగా కార్యక్రమాలు ఆలస్యం అయితే ఈ దేశాన్ని ఒప్పటికి ఉద్ధరిస్తాము అని మనవిచేస్తున్నాను. మా ప్రభుత్వం చేసింది చక్కగా వుందని మనవిచేశాను దానితో సంతృప్తి పడ్డామని అనుకోవడం పొరపాటు చీఫ్ మినిస్టరుగారు డైనమిక్ గా ఉన్నారు. చాలామంది మినిస్టర్లు చాలా నీరసంగా పని చేస్తున్నారు. మన దేశానికి ఎంతో సేవ చేయవలసి ఉంది. మన బిడ్డకు ఒక పూట అన్నం స్కూలుకు పంపించకపోతే ఎంతో బాధ పడతాము. ఈ నాటికి నూటికి 60 మందికి తిండి లేకపోతే మనలో ఆ గాబరా కనబడుతున్నదా? కాబట్టి మంత్రులు ఇంకా ఉత్సాహంగా పని చేయాలి. ఇంకా ఎన్నో రెట్లు పని చేస్తే కాని వచ్చే 5,10 సంవత్సరాలలో కనీసావసరాలు తీర్చలేము. తీర్చ పోతే మనం ఉండి లాభం లేదు. ఇది అపోజిషనులో వారే కాకుండా ఈ పార్టీలో ఉన్న మేము కూడా దుయ్యబడతాము మొదట్లో ముఖ్యమంత్రిగారు విషం ం సునవిచేశారు that will help the Government for further constructive activities అని ముఖ్యమంత్రిగారు మాకు మనవిచేసారు. చాలామంది మంత్రులు మంచివారే మంచితనమే కాకుండా డైనమిజం కూడా కావాలి. అమెరికాలో ముందు డైనమిజం ఉన్న మంచి మనిషిని చూస్తారు. తరువాత డైనమిక్ మనిషి చెడ్డవాడు అయినా వాడిని చూసి చేస్తారు తప్ప మంచివాడిని చూసి చేయరు. కాబట్టి మంత్రులంతా ఇంకా ఎక్కువ కష్టపడి పనిచేసి ఈ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తారని మన పార్టీకి పేరు తెస్తారని ఆశిస్తు సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. శివరామకృష్ణారావు (బద్వేలు) :—అధ్యక్షా, ఈ నాడు ఈ గవర్నరుగారు ఇచ్చిన సందేశం పైన పెద్దలు అందరూ మాట్లాడిన తరువాత నేను ఈ ఆఖరి సమయంలో మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడింది. శ్రీ ఆళ్వారుదాసుగారు ప్రతి పాయింటు చెప్పుస్తూ ఈ ప్రభుత్వం చాలా బాగా పనిచేసినప్పటికి ప్రతిపక్షాల వారు కావాలని ఏదో విమర్శిస్తున్నారని చెప్పినారు. అట్లాకాదు. ప్రతిపక్షాలలో ఉన్నాము కాబట్టి విమర్శించడంకాదు. నిజంగా ఇది విమర్శకు గురికాదగిన ప్రసంగం అని నేను మనవి చేస్తున్నాను. దీనిమీద మొట్టమొదటగా మాట్లాడిన గౌరవనీయ సభ్యులు శ్రీ శ్యామలరావుగారు ప్రభుత్వం ఎన్ని చేసినా ఏదో కుంటి సాకు చెప్పి దానిని విమర్శించాలని షష్టిపూర్తి మహోత్సవాన్ని ఆధారముగా చేసుకున్నారు అని అన్నారు. చాల విచారకరమైన విషయం. మేము అందరము కూడా షష్టిపూర్తి ఉత్సవాలకు హాజరు అయినాము. ముఖ్యమంత్రిగారిని మేము అందరము కూడా అభినందించాము. కాని ఒక పరిమితిలో చేసుకోమని నేను మా డిప్యూటీ లీడరు జైపాలరెడ్డిగారు తదితరులు అందరూ కూడా ఒక ప్రెస్ స్టేట్ మెంట్ ఇచ్చాము. ఆ తరువాత కూడా కనువిప్పు లేకుండా గ్రామాలలో తాలూకా తాలూకాలలో జిల్లా జిల్లాలలో జరగడం శోచనీయమని మేము చెబుతున్నాముగాని దీనిని ఆధారము చేసుకొని ఈ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించాలి అనే ఉద్దేశము మాకు లేదని మనవి చేస్తున్నాను. పోతే శ్యామలరావుగారు ముఖ్యంగా మా ప్రభుత్వము ఈ సంవత్సరంలో జిల్లాలలో ఇండస్ట్రియల్ సెంటర్స్ పెట్టింది, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము తీసుకుంది తరువాత రూరల్ మెడికలు ప్రోగ్రాము తీసుకుంది అని చెప్పడం చాల విచారకరం. చాల వింతగా ఉంది. ఈ ప్రోగ్రాములు అన్నీ సెంట్రలు గవర్నమెంట్ నుంచి వస్తే ఈ ప్రభుత్వానికి అవి అన్నీ అంటకట్టుకొని మా ప్రభుత్వం చేసింది అని చెప్పడం విచారకరమైన విషయం. దీంట్లో ఒకటి అయినా గాని రాష్ట్ర ప్రభుత్వం తన తరఫునుంచి ప్రవేశపెట్టించాలని అడుగుతున్నాను. అవి అన్నీ సెంట్రల్ గవర్నమెంట్ పాలసీలు. ఇవి అన్నీ తీసుకొని శ్యామలరావుగారు మా ప్రభుత్వం చేసింది అని అనడం చాల ఆశ్చర్యంగా ఉంది.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—గవర్నరు ఎడ్రెసు పైన మాట్లాడండి. శ్యామలరావు ఎడ్రెసుపైన కాదు.

శ్రీ పి. శివరామకృష్ణారావు :—నేను గవర్నరు ఎడ్రెసు పైననే మాట్లాడుతున్నాను. శ్యామలరావుగారు కూడా గవర్నరు ఎడ్రెసుపైనే మాట్లాడారు. ఇకపోతే వైజాగు స్టీలు ప్లాంటు వచ్చింది అని చాల సంతోషిస్తున్నాము. నిజంగా అది చాల సంతోషకరమైన విషయమే. నేను కాదు అని చెప్పడం లేదు. అదృష్టవశాత్తు నేను మాట్లాడే సమయానికి మంత్రులు అందరూ ఇక్కడ ఉన్నారు. నేను సభాముఖంగా వారికి చెప్పవలసిన విషయాలు దండిగా ఉన్నాయి. ఈ రోజు రెవెన్యూ మంత్రిగారు రెవెన్యూ విషయంలో తర్జన భర్జన జరిగినప్పుడు ఉదయం ఈ లాండు రెవెన్యూ కలెక్షన్స్ గురించి 30-4-1979 వరకు వాయిదా వేయలేదు టైము ఎక్స్టెండు చేసినాము అని చెప్పారు. పోయిన సంవత్సరం

అంతకు ముందు సంవత్సరం, అంతకుముందు సంవత్సరం కూడా ఇది దాదాపు, 6, 7. 8 నెలలవరకు, ఎప్పుడు డబ్బు రైతు దగ్గర ఉంటే అప్పుడు కట్టేటుగా ఉండేది. కాని ఈ ప్రభుత్వం వచ్చినతరువాత 30-4-1979 వ తేదీ వరకే దీనిని కుదించి మరి ఆ లోగా కట్టకపోతే జప్తులు చెయమని లేకపోతే వాళ్ళని నష్టానికి కష్టానికి గురిచేయమనా ప్రభుత్వ ఉద్దేశము ? సంవత్సరం పొడుగునా ఉన్నప్పుడు కడితే వచ్చిన నష్టము ఏమిటి ? రైతులు బాధ పడితే మీకు ఇష్టమేనా ? 2 1/2 ఎకరాల మాగాణికు 5 ఎకరాల మెట్టకు భూమి శిస్తు తీసివేస్తున్నామని చెప్పారు మా నియోజకవర్గాలలో మేము మా తాసీల్ దార్లతో గ్రామాధికార్లతో మాట్లాడినప్పుడు వారు చెప్పిన సమాధానం చూస్తే చాల నగుబాటుగా సిగ్గుచేటుగా ఉంది. సింగిల్ క్రాపు వెట్ లాండుకి రివెన్యూ ఎబాలిషన్ దాదాపు 6 రూపాయల వరకు వస్తుంది. డబుల్ క్రాపు వెట్ లాండు ఏదైనా ఉంటే, మా జిల్లాలలో ఉండేది చాల తక్కువ, దాంట్లో మాత్రం 18 రూపాయల వరకు మినహాయింపు వస్తుంది మొత్తం 5 ఎకరాల డ్రైలాండు దీంట్లో ఉంటే మినిమమ్ ఎకరానికి 4 రూపాయల చొప్పున 5 ఎకరాలకు 20 రూపాయలకంటే ఎక్కువ వీటికి మినహాయింపు రాలేదు. అంటే 4 ఎకరాల రైతులకు వచ్చే మినహాయింపు 16 రూపాయలు అన్నమాట, చిన్నకారు రైతులకు. కాని డబుల్ క్రాప్ వెట్ లాండు ఎవరికైనా పెద్ద భూస్వామికి ఉంటే 6 రూపాయల చొప్పున 18 రూపాయలు ఎకరానికి వస్తుంది ఇది గుర్తుంచుకోవాలి పోతే లాండు రిఫారమ్స్ చాల స్పీడిగా పెట్టినాము ఎడిషనల్ ట్రిబ్యునల్స్ పెట్టినాము అని ఈ రిపోర్టులో వ్రాశారు. కాని ఈనాటివరకు నా కాన్స్టిట్యుయన్సీలో నాకు తెలిసినంతవరకు ఒక్క సెంటు భూమి కూడా పోయిన సంవత్సరంనుంచి ఈ రోజు వరకు సర్ప్లస్ అని డిక్లేరు చేయలేదు ఏ సన్నకారు రైతుకి గాని, ఏ హరిజనుడికి గాని గిరిజనుడికి గాని పంచి ఇచ్చిన పాపాన పోలేదు మరి ఇదేనా లాండ్ రిఫారమ్స్ స్పీడీ రికవరీ అంటే ఈ విధంగా చేస్తే ఇంకా ఎన్ని డికేడ్సు పడుతుంది అని నేను అడుగుతున్నాను

The proudest achievement of this Government is said to be River Water dispute

సరే బాగుంది. కాని కొన్ని దశాబ్దాలనుంచి, కొన్ని శతాబ్దాలనుంచి పోరాడు తున్నటువంటి విషయం రాయలసీమకు కృష్ణానదీ జలాలు యిస్తారా ? దానిని గురించి ఒక్కమాట అయినా సూచించలేదు దానిని గురించి అన్ని సమావేశాలు జరిగాయి, ఎంత ఉద్యమం జరుగుతోంది అనే విషయం ప్రభుత్వం గుర్తించి ఉంటే కనీసం దానినిగురించి ఒక్క మాట దీనితో మాట్లాడి వుండేవారు అందుచేత ఈ ప్రభుత్వం రాయలసీమకు న్యాయం చేస్తుందని మేము అనుకోవడం లేదు. కృష్ణా వాటరుగాని, తుంగభద్ర వాటరుగాని రాయలసీమకు యివ్వకపోతేమాత్రం చాల విచారకరంగా వుంటుంది.

శ్రీ జి రాజారాం .— ఇదివరకే ఒప్పుకున్నాము గదా

శ్రీ వి. శివరామప్రసాదరావు :—ఎక్కడ ఒప్పుకున్నారు, దీనిలో ఇచ్చివుంటె చాల సంతోషించి ఉండేవారము. దీనిలో ఎక్కడా మీరు మెన్షన్ చేయలేదు.

ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకూడా నత్తనడక నడుస్తున్నది. నేను పోయిన సంవత్సరం ఇదే స్పీచ్‌లో విద్యాశాఖనుగురించి మాట్లాడినప్పుడు 1:25 నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించడం ఎంతైనా అవసరమున్నదని చెప్పాను. ఈనాటికి దానిమీద ఏక్షన్ తీసుకున్నట్లు లేదు. సంవత్సరం రోజులు అయినాకూడా ఏమీ చర్య తీసుకోలేదు. ఒక్క రిపోర్టు తెప్పించినట్లుకూడా ఏమీ అర్థం కావడం లేదు. దీనివల్ల ఉపాధ్యాయులలో ఉండే అన్‌ఎంప్లాయిమెంట్ పోయి విద్యార్థులకు కొంత ఉపయోగము ఉంటుంది అని అంటే దీనినిగురించి పట్టించుకొన్న వ్యక్తి కనబడడం లేదు. తరువాత రాయలసీమకు కృష్ణదేవరాయ యూనివర్శిటీ కావాలని గత 5 సంవత్సరాలుగా ఇక్కడ ఉద్యమం ఉంటె, అనంతపురంలో ఫుల్ ఫ్లెడ్జిడ్ పోస్టు గ్రాడ్యుయేటు సెంటరు ఉంటే దానిని కేవలం నామమాత్రంగా యూనివర్శిటీ అనండి అని చెబితే దానిని గురించి పట్టించుకునే నాథుడు లేదు. మా గవర్నమెంటు అంతా చేసింది ఇంక చేయడానికి ఏమీ లేదు, 5 ఏళ్ళలో చేసేది ఒక సంవత్సరము లోనే చేశాము అంటుంటే విని సంతోషించమంటారా? రాయలసీమ డిస్ట్రిక్ట్సు డ్రాటు ప్రోను ఏరియా క్రింద ఉంటే వాటికి మేము స్పెషల్‌గా ఈ ప్రోగ్రామ్సు తీసుకున్నాము అని ఎక్కడయినా మెన్షన్ చేశారా? అంతా చేశాము అనేకంటె కొంత చూపించి కొంత చేస్తున్నాము, కొంత చేయబోతున్నాము అని చెప్పితే అర్థము ఉందిగాని చేయవలసింది ఏమీ లేదు అంతా చేసేశాము అనడంలో అర్థం లేదు.

ఈనాడు రైతు పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉంది. రైతునుగురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. ప్రతివారు రైతునిగురించి మాట్లాడుతాముగాని ఆచరణలో మాత్రం శూన్యంగా కనబడుతూ ఉంది. ఏ ధాన్యానికికూడా సరయిన గిట్టుబాటు ధర లేదు, ఒక్క పసుపుకి తప్ప. ప్రభుత్వం తీసుకున్నా న్యాయమైన గిట్టుబాటు ధర లేదు. ఉందని ఎవరినయినా రొమ్ముమీద చేయి వేసుకొని చెప్పమనండి. ఒక పర్చేజి సెంటరుకూడా ఓపెన్ చేయలేదు. అక్కడ రైతులు లేరా? ధాన్యము పండించడము లేదా? అక్కడి రైతులకు డబ్బు అవసరం లేదు అనుకున్నారా? వాళ్లు లాండు రెవెన్యూ కట్టనక్కరలేదని ప్రభుత్వ ఉద్దేశమా? కడప జిల్లాలో మాత్రము నేను కలెక్టరుగారికి రిప్రజెంటేషను యిచ్చినాను. ప్రెస్ స్టేట్‌మెంటు యిచ్చినాను. ముఖ్యమంత్రిగారికి జాబు వ్రాసినాను. కడప జిల్లాలో ఇప్పటివరకు ఏ విధమైన పర్చేజి సెంటరు పెట్టలేదు. ప్రభుత్వానికి యిది ధర్మమేనా? దానికి కారణాలు ఏమీ మాకు చెప్పకుండా ఈ శాసనసభలో మిమ్మల్ని కూర్చోమని ఈ ఎడ్రస్ చాలా బాగుంది అని చెప్పమనడం ఏమి బాగుంది?

సోమశిల ప్రాజెక్టు మా ఏరియాలోనికి వస్తుంది. అది యిప్పుడు పని జరుగుతోంది. దానిక్రింద భూములు మునిగిపోతున్నాయి. రిహాబిలిటేటు చేయవలసిన అవసరం ఉంది. ఎం.ఆర్. పాయిగారు దయతో ప్రభుత్వంలో ఉన్న యంత్రాంగం అందరిని పిలిపించుకొని డిస్కస్ చేసి రెడీగా ఇబ్బందులు లేకుండా ఫైనలైజు చేసి పంపిస్తే, ప్రభుత్వమువారు డబ్బు అక్కడకు పంపితే ఆ డబ్బు ఆ రైతులకు ఇచ్చే దానికి ఆ యిచ్చేదానికి ఆ ఇంజినీరింగు డిపార్టుమెంటువారు అనేక యిబ్బందులు పెడుతుంటే దానిగురించి మేము ప్రభుత్వానికి తెలిపితే ఈనాటి కుడా

ఒక్కరికి డబ్బు యివ్వలేదు. డబ్బు ఎందుకు ఇవ్వలేదు అంటే ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ సమాధానం చెప్పరు. దానికి కారణం ప్రభుత్వానికి తెలుసు. మాకు తెలుసు ప్రజలకు తెలుసు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయాందోళనతో ఉంది ? ఈ ప్రభుత్వం ఈ విధంగా ఎన్నాళ్ళు నడుస్తుంది? ఎంతో కాలం జరగదు. బద్వేలు తాలూకాలో రాత్రి 9 గంటలకు దొంగలు పడి స్త్రీలు, పిల్లలు అనే విచక్షణ లేకుండా 25 మందిని గాయపరచి దొంగతనం చేసి తీసుకుపోతే 15 రోజులు అయితే ఇంతవరకు ఒక్క వ్యక్తిని కూడా పట్టుకోలేదు. ఆ దొంగతనం చేసింది పులివెందుల బ్యాచి అని అందరికి తెలుసు. ఎస్.పి కి తెలుసు, డి.ఎస్.పి.కి తెలుసు అందరికి తెలుసు. రాష్ట్రంలో లా అండ్ అర్డరు పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉందని మనవిచేసూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—The House now stands adjourned till 8-30 A.M. tomorrow.

(The House then adjourned to meet again at 8 30 A.M. on wednesday the 14th February 1979.)